సంపుటము–XVII
సమావేశము–IX
నంబరు. 2

వెల : రూ. 8-00
30 మార్చి, 2017
గురువారము
(శక సంవత్సరము,
1939
చైత్ర– 3)

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక
## OFFICIAL REPORT

### విషయ సూచిక


| క్రమ సంఖ్య | విషయం | | పేజీ నం. |
|---|---|---|---|
| 1. | సభ ప్రారంభం (ఉ. గం. 9.00 లకు) | ..... | 01-01 |
| 2. | సభా కార్యక్రమం | ..... | 01-10 |
| 3. | వాగ్రూప ప్రశ్నలు – సమాధానాలు | ..... | 10-14 |
| 4. | సభ సమక్షంలో ఉంచబడిన పత్రాలు | ..... | 14-15 |
| 5. | సభా కార్యక్రమం | ..... | 15-17 |
| 6. | 344 నోటీసుకు సంబంధించి గౌ. ఉన్నత విద్యాశాఖామంత్రి శ్రీ గంటా శ్రీనివాసరావుగారు మరియు గౌరవ ముఖ్యమంత్రిగారి సమాధానం (10వ తరగతి పరీక్షా పత్రం లీకేజీకు సంబంధించి) | .... | 18-57 |
| 7. | జాతీయ మహిళా పార్లమెంట్ సదస్సు సందర్భంగా గౌ. సభాపతిగారి ప్రెస్‌మీట్‌ను సాక్షి చానల్‌లో తప్పుగా ప్రసారం చేయటం గురించి; సభ్యులు శ్రీమతి వి. అనిత ఇచ్చిన సభా హక్కుల ఉల్లంఘన నోటీసును ప్రివిలేజ్ కమిటీకి రిఫర్ చేయడం | .... | 57-57 |
| 8. | సభ వాయిదా (మధ్యాహ్నం గం. 2.46 ని.లకు) | ..... | 57-57 |


J. No. 36/17

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | డా. కోడెల శివప్రసాదరావు |
| ఉప సభాపతి | ః | శ్రీ మండలి బుద్ధప్రసాద్ |
| కార్యదర్శి(ఇంచార్జ్) | ః | శ్రీ కె.సత్యనారాయణ రావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎం. విజయరాజు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ పి.వి.సుబ్బారెడ్డి<br>శ్రీ కె.రాజకుమార్<br>శ్రీమతి ఆర్.వనితారాణి<br>శ్రీ పి.నరసింహ<br>శ్రీ బి.కమలాకర్<br>శ్రీమతి డా.వై.కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె.వెంకటేశ్వరరావు<br>శ్రీ డి.జగన్మోహన్‌రావు<br>శ్రీ బి.ప్రభాకర్‌రావు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ శ్రీనివాస్ అల్లాడి |

---

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## గురువారం, మార్చి 30, 2017.

(సభ ఉ.9.00 గంటలకు సభ సమావేశమైనది.

గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

**MR.SPEAKER:** Question Hour. Question No.3232, Minister for Human Resources Development.

(సభ మొదలవుతూనే వైఎస్సార్‌సీపీ సభ్యులు వెల్‌లోకి వచ్చారు)

("విద్యార్థుల జీవితాలతో చెలగాటం" అని రాసి ఉన్న ప్లకార్డులను చేబూని పోడియం వద్దకు వచ్చారు)

ఏదైనా ప్రశ్నోత్తరాల తర్వాత మాట్లాడుదురని చెప్పాను. మీరు ఆ రూల్‌కు ఒప్పుకున్నారు. ఒప్పుకున్న దానికి మీరు కట్టుబడి ఉండాలి. ప్రశ్నోత్తరాల తర్వాత అని చెప్పాను. మీరు మీ స్థానాలకు వెళ్లండి.

(అంతరాయం)

దయచేసి కూర్చోండి. ప్రశ్నోత్తరాలు పూర్తయిన తరవాత మీరేదైనా ప్రశ్నించవచ్చు.

(ఇది పూర్తయిన తరవాత ప్రశ్నోత్తరాలు తీసుకోవచ్చు అని ప్రతిపక్ష సభ్యులు శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి పోడియం వద్ద నిలబడి గౌరవ సభాపతితో వాగ్వాదం చేయసాగారు)

దయచేసి కూర్చోండి.

("నారా, నారాయణ, గంటా ........ లీకుల ప్రభుత్వం", "ప్రశ్నాపత్రాల లీకేజీ మంత్రులను వెంటనే అరెస్ట్ చేయాలి", "ప్రశ్నాపత్రాల లీకేజీపై చర్చించాలి" అని రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ, గంటా, నారాయణలను బర్తరఫ్ చేయాలి, గంటా ఇక్కడ, నారాయణ ఎక్కడ అంటూ నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

(ఈ సభలో మమ్మల్నితిట్టించే కార్యక్రమం, స్టేట్‌మెంట్‌లు ఇప్పించే కార్యక్రమం మాత్రమే చేస్తున్నారు అని వైకాపా సభ్యులు శ్రీ పి.నారాయణ స్వామి అన్నారు)

ఎవరు పంపించారు? మీరే వెళ్లిపోయారు. సభలో మీరు ఎపుడూ ఉండాలనే కోరుతున్నాను.

(అంతరాయం)

You should be in the House. మీరు సభలో ఉండాలి.

("మేం కూడా మనుషులమే సార్" అని వైకాపా సభ్యులు శ్రీ పి.నారాయణ స్వామి అన్నారు)

(అంతరాయం)

(ఈ సభలో మమ్మల్ని తిట్టించే కార్యక్రమం, స్టేట్‌మెంట్‌లు ఇప్పించే కార్యక్రమాలు మాత్రమే చేస్తున్నారు, వేరే కార్యక్రమాలు ఏమీ జరగడంలేదు అని వైకాపా సభ్యులు శ్రీ పి.నారాయణ స్వామి అన్నారు)

దయచేసి మీరు కూర్చోండి. Please go back.

("ప్రశ్నపత్రాల లీకేజీలపై సిబిఐ ఎంక్వైరీ వేయాలి", "పదవ తరగతి ప్రశ్నపత్రాల లీకేజీలపై చర్చించాలి" అంటూ ప్లకార్డులు చేబూని నినాదాలు చేయసాగారు)

(" ప్రశ్నాపత్రాల లీకేజీలపై మంత్రులను వెంటనే అరెస్ట్ చేయాలి", "విద్యార్థుల జీవితాలతో చెలగాటం, పాడాలి ఈ ప్రభుత్వానికి చరమగీతం" అని రాసి ఉన్న ప్లకార్డులను చేబూని నినాదాలు చేయసాగారు)

(ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం, లీకేజీల ప్రభుత్వం, ప్యాకేజీల ప్రభుత్వం అంటూ నినాదాలు చేయసాగారు)

(అంతరాయం)

కాల్వ శ్రీనివాసులు గారూ.

**శ్రీ కాల్వ శ్రీనివాసులు (రాయదుర్గం)ః** అధ్యక్షా, మీద్వారా ప్రతిపక్ష నాయకుడికి, ప్రతిపక్ష సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. సభ ఇంక రెండు రోజులు మాత్రమే ఉంది కాబట్టి సభ సజావుగా జరుపుకొందాం. వారు ఏమి అడిగినా చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కాబట్టి దయచేసి ప్రజాసమస్యలు సభలో చర్చించేందుకు గౌరవ ప్రతిపక్ష నాయకులు, ప్రతిపక్ష సభ్యులు సహకరించమని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే 15 రోజుల సమావేశంలో ఇప్పటికి 13 రోజులు ముగిశాయి. ఇక మిగిలింది రెండు రోజులే. వారు పదవ తరగతి ప్రశ్నపత్రం లీకైందని అంటున్నారు. అది కేవలం మాల్‌ప్రాక్టీస్‌పై జరిగిన ఆరోపణలు మాత్రమే. దాని మీద కూడా చర్చకు మేం సిద్ధమయ్యాం. మొన్న కూడా మీరు ఈ అంశంపై 30వ తేదీన ప్రభుత్వం ప్రకటన చేస్తుందని చెప్పారు. కానీ వారు వినడంలేదు. రోజు మొత్తం ఇదే కార్యక్రమం మీద రచ్చ చేశారు. చివరకు ఎందుకు బయటికి వెళుతున్నారో కూడా చెప్పకుండా ఉన్న ఫళంగా అందరూ ఖాళీచేసి వెళ్లిపోయారు. నిజంగా మీరు చేసిన డిమాండ్‌కు కట్టుబడి ఉంటే గౌరవ సభాపతిగారు చెప్పిన విధంగా ఈరోజు ప్రభుత్వం ఆ విషయంపై ప్రకటన చేసేది. కానీ మీరు వినలేదు. సభాపతిగారు పదే పదే మీకు విజ్ఞప్తి చేసినా కూడా వినకుండా సభలో రచ్చ చేశారు. ముఖ్యమంత్రిగారు దానిపైన వివరణ ఇచ్చారు. ఆ అంశంలో ఏమి జరిగిందో సభలో పూర్తిగా వివరించారు కానీ మీరు వినడానికి సభలో లేరు కాబట్టి దయచేసి అర్థం చేసుకోండి. సభా కార్యకలాపాలు సజావుగా జరిగితే అనేక ప్రజాసమస్యలు చర్చకు వచ్చేందుకు అవకాశం ఉంటుంది. దయచేసి దానిమీద మీకేమైనా అనుమాలున్నచో జీరో అవర్‌లో అయినా మాట్లాడండి, లేదా ఇంకో రూపంలో అయినా అవకాశం తీసుకొని మాట్లాడండి. లేదా అప్రాప్రియేషన్ బిల్లులో అయినా దీనిమీద చర్చించే, ప్రశ్నించే అవకాశముండేది. కానీ వాటిని మీరు ఉపయోగించుకోలేదు. అనేక ప్రజాసమస్యలు అనగా కరవు తదితర అనేక అంశాల మీద మీకు మాట్లాడే అవకాశం వచ్చేంది. దానిని కూడా సద్వినియోగం చేసుకోలేదు. మీ కాలాన్ని మీరు వినియోగించుకోవడంలేదు. సభా సమయం సద్వినియోగం చేసుకొనేందుకు సహకరించడంలేదు. ఇలా ఉంది మీ వ్యవహార శైలి. మీరు ప్రతి రోజూ వెల్‌లోకి రావడాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారు కాబట్టి దయచేసి మీ పరువు పోగొట్టుకోవద్దు. ప్రతిపక్ష పాత్రను కనీస ధర్మంగా పోషించడానికి ప్రయత్నం చేయమని మీద్వారా

ప్రతిపక్ష పార్టీ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు ఆరోజు వినలేదు కాబట్టి ఆరోజు ఈ అంశం మీద ప్రభుత్వం తరపు నుంచి సమగ్రమైన సమాచారం సభకు అందించారు. ప్రజలకు కూడా ఆ సమాచారం అందింది. కాబట్టి మరొకసారి మీద్వారా ప్రతిపక్ష సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. సభా కార్యకలాపాలు సక్రమంగా నిర్వహించడానికి సహకరించమని మీద్వారా గౌరవ ప్రతిపక్ష సభ్యులను మరోసారి కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(నినాదాల కొనసాగింపు)

**శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు (మైలవరం):** అధ్యక్షా, గౌరవసభ్యులంతా కూడా ప్రశ్నోత్తరాల మీద ప్రభుత్వం నుంచి సమాధానం రాబట్టాలని చాలా స్పష్టంగా అడగడానికి సిద్ధంగా ఉన్నారు. మొన్న సభ జరుగుతున్నప్పుడు కూడా ఇదే సమస్య లేవనెత్తినపుడు ప్రభుత్వం చాలా స్పష్టంగా సమాధానం చెప్పడం జరిగింది. గౌరవ ప్రతిపక్ష సభ్యులు ఉదయం నుంచి మీ పోడియం వద్ద ఉన్నారు. గవర్నర్‌గారి తేనీటి విందులో పాల్గొనడానికి ఫ్లైట్‌ను అందుకొనేందుకు వీలుగా నేరుగా సభ నుంచి గౌరవ ప్రతిపక్ష నాయకులు, ప్రతిపక్ష పార్టీ సభ్యులు వెళ్లారు. వారు అలా వెళ్లకుండా సభలోనే ఉన్నట్లయితే ముఖ్యమంత్రిగారు ప్రభుత్వం నుంచి చెప్పిన సమాధానానికి, వివరణకు పూర్తి పరిష్కారం ఆరోజే దొరికేది. ఆరోజు పోడియం వద్దనే నిలబడి నినాదాలు చేస్తూ ఫ్లైట్ సమయం చూసుకొని పోడియం నుంచి వెళ్లి నేరుగా గన్నవరం విమానాశ్రయానికి వెళ్లారు. గౌరవ ప్రతిపక్షనాయకుడు ఫ్లైట్ టైంకు వస్తున్నారు, ఫ్లైట్ టైంకు వెళుతున్నారు. రెవెన్యూ, కరవు, ఇరిగేషన్, సంక్షేమం మీద మాట్లాడవలసి ఉన్నా మాట్లాడలేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల సంక్షేమం గురించి ప్రభుత్వానికి వారేమి ప్రశ్నలు అడిగినా మేం సమాధానాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం, సలహాలు, సూచనలు స్వీకరిస్తాం. పద్ధతి ప్రకారం మీరు అడిగే ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పడానికి మేం సిద్ధంగా ఉన్నాం. ఈ రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడు ఫ్లైట్ టైంకు వస్తున్నారు, ఫ్లైట్ టైంకు వెళుతున్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్క ప్రశ్నకు సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉంది. దయచేసి మీరు రాష్ట్రంలోని కరవుపై ప్రశ్నలు అడగండి, మేం సమాధానర చెబుతాం. రేపు పూర్తి సమయం ప్రభుత్వం కేటాయించింది. ప్రతి గౌరవసభ్యుడు తమ నియోజకవర్గంలోని సమస్యలను సభలో లేవనెత్తవచ్చు.

9.10 am

(పోడియం వద్ద, వెల్‌లో ఉన్న ప్రతిపక్ష సభ్యులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ, నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

("నారావారి బినామి నారాయణ" అని ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయసాగారు)

**మిస్టర్ స్పీకర్:** దయచేసి కూర్చోండి. ఇట్లా అయితే ఎట్లా? వేణుగోపాల్ రెడ్డి గారూ....

**శ్రీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి (గుంటూరు పశ్చిమం):** అధ్యక్షా, చాలా ముఖ్యమైన ప్రశ్నలు న్నాయి. రోడ్లు, రహదార్లు గానీ, ప్రైవేటు కళాశాలల యొక్క యాజమాన్యంలో పనిచేస్తున్న కళాశాలల యొక్క భవిష్యత్తు గురించి ఉన్న ముఖ్యమైన ప్రశ్నలను ఈరోజు సభ ముందుకు రానీయకుండా అడ్డుపడుతున్న ప్రతిపక్షసభ్యులందరూ ఈ ప్రశ్నలన్నింటికీ వ్యతిరేకమా అని అడుగుతున్నాను. ప్రశ్నోత్తరాల సమయం జరిగిన తరువాత ఏమి చెప్పాలనుకున్నా సభ దృష్టికి తీసుకురావచ్చు. ఎందుకంటే గుంటూరు పట్టణంలో చాలా ఉపయోగకరమైన ఓవర్ బ్రిడ్జి గానీ, అనేక సమస్యలు సభ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను. గుంటూరు పట్టణం అమరావతిలో భాగంగా ఉంది కాబట్టి తప్పనిసరిగా ప్రశ్నోత్తరాల సమయాన్ని అనుమతించాలని నేను ప్రతిపక్ష సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

" ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం – లీకేజీ రాజ్యం, ప్యాకేజీ రాజ్యం"

అంటూ వెల్‌లో ఉన్న ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయసాగారు)

**శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి (వెల్ నుంచి):** సార్, ఇంత మందితో ఎందుకు మాట్లాడిస్తున్నారు?

**మిస్టర్ స్పీకర్:** మీకు అప్పీల్ చేయడానికే. వేరే సబ్జెక్టు ఎవరూ మాట్లాడటం లేదు. No subject . మీకు అందరూ అప్పీల్ చేస్తున్నారు. దయచేసి కూర్చోండి. ఎవరూ సబ్జెక్టు మాట్లాడటం లేదు.

(ప్రశ్నాపత్రాల లీకేజీపై సిబిఐతో దర్యాప్తు చేయించాలంటూ ప్రతిపక్ష సభ్యులచే నినాదాలు)

**శ్రీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి:** అధ్యక్షా, ఇంకా 10 రోజులు అసెంబ్లీ పొడిగిస్తే బాగుంటుందనే భావనతో ప్రతీ సభ్యుడూ ఉన్నారు. ప్రస్తుతం జరిగే రెండు రోజుల్లో కూడా ప్రతిపక్ష సభ్యులు ఈరకంగా అడ్డుపడటమనేది, ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడమనేది ప్రతిపక్ష సభ్యులకే వర్తిస్తుంది. అందుకని నేను పార్లమెంటు సభల్లో ఉన్న ఆచారాన్ని ఈ సభలో కొనసాగించాలని కోరుతూ, ఎట్టి పరిస్థితుల్లో విలువైన, పవిత్రమైన క్వశ్చన్ అవర్‌కు అడ్డుపడటమనేది ప్రతిపక్ష సభ్యులకు తగదు. జగన్మోహన్‌రెడ్డిగారు తప్పనిసరిగా వాళ్ల సభ్యులకు చెప్పి ఈ క్వశ్చన్ అవర్‌ను నడిపించే విధంగా, ముఖ్యమైన అంశాల మీద చర్చించే విధంగా ముందుకెళ్లాలి తప్ప ఈ రకంగా అడ్డుకోవడం తగదు. ఎందుకంటే కొత్త బిల్డింగు కట్టుకున్నాం తప్పితే, రాష్ట్రంలో ఉన్న 5 కోట్ల మంది ప్రజానీకం ఇక్కడ చాలా విలువైన బిల్లులు, ప్రజలకు ఉపయోగపడే బిల్లులు రావాలని కోరుకుంటున్నారు. సభలో ఈ రకంగా చేయడమనేది చాలా దౌర్భాగ్యమని నేను ప్రతిపక్ష సభ్యులను కోరుతున్నాను.

**శ్రీ గొల్లపల్లి సూర్యారావు (రాజోలు):** అధ్యక్షా, మనమందరం ఎన్నుకోబడిన శాసనసభ్యులం. గౌరవ ప్రతిపక్ష సభ్యుల ప్రవర్తనను చూసినప్పుడు చాలా ఆక్షేపణీయంగా ఉంది. వాళ్లు కూడా మా వయస్సు వాళ్లే. మాకు లాగా రెండు, మూడు పర్యాయాలు శాసనసభ్యులుగా పనిచేసిన వాళ్లు. వాళ్ల ప్రవర్తన గానీ, వాళ్ల హావభావాలు గానీ, వాళ్లు ఉచ్ఛరించే డైలాగులు గానీ గౌరవ సభ్యులకు తగదు. ఎందుకంటే రాష్ట్ర ప్రజలందరూ చూస్తున్నారు. ఉదయం 9.00 గంటల నుంచే ఇదేమిటి అధ్యక్షా? ఇది చాలా దురదృష్టం. ఎందుకంటే ఒక శాసనసభ్యుడు 2 లక్షల మంది జనాభాకు ఒక్కడే ప్రతినిధిగా ఉంటాడు.

(గంటా ఇక్కడ, నారాయణ ఎక్కడ, ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం లీకేజీ రాజ్యం – ప్యాకేజీ రాజ్యం
అని ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

ఆ ఒక్కడి ప్రత్యేకతలను గానీ, తన జీవన విధానం గానీ, తను మాట్లాడే తీరు గానీ రెండు లక్షల మందిని ప్రభావితం చేసేలా ఉంటుంది. ఎంత దుర్మార్గం. వాళ్ల నాయకుడు ఈ 14 రోజుల్లో ఒక్క రోజు కూడా సభను సజావుగా జరగనీయలేదు. ఆయన పార్ట్‌టైమ్ ప్రతిపక్ష నాయకులు. ఆయన విజయవాడలో గానీ, గుంటూరులో గానీ, అమరావతిలో గానీ ఎక్కడా ఒక అద్దె ఇల్లు కూడా తీసుకుని ఇక్కడ నివాసం ఉండటానికి ప్రయత్నం చేయడం లేదు. వాళ్ల సభ్యులకు క్రమశిక్షణ గానీ, బాధ్యతలు గానీ, శాసనసభలో ఉన్న వాళ్లు ఈ విధంగా ఉండాలి అన్న ఆలోచన గానీ వారికేమీ చెప్పడం లేదు. ఎంత దుర్మార్గం. వాళ్లు నిరసన చేయాలనుకున్నప్పుడు అనేక పద్ధతులున్నాయి, అనేక మార్గాలున్నాయి. అనేక రకాలైన భాషలున్నాయి. వాళ్లు మాట్లాడుతున్న భాష గానీ, వాళ్లు చూపిస్తున్న హావభావాలు గానీ చూసి సభ్య సమాజం చాలా సిగ్గుపడుతున్నది. నేను వాళ్లందర్నీ మీద్వారా ప్రత్యేకంగా ప్రార్థిస్తున్నాను. మనం ఎన్నుకోబడిన శాసనసభ్యులం. మనకు కొన్ని విధులు, విధానాలు, బాధ్యతలున్నాయి. మనం మాట్లాడే

మాట గానీ, మన నడవడిక గానీ ప్రజలు గమనిస్తున్నారు. దయచేసి వెల్ దగ్గరకి వచ్చి ఇదే పద్ధతిలో, ఇదే ప్రకారంగా చేయడం భావ్యం కాదు. గౌరవప్రదమైన శాసనసభ్యులు ఈ సభలో కూడా గౌరవప్రదంగా ఉండటానికి గానీ, భావాలు ప్రకటించడానికి గానీ ఒక పద్ధతి ఉంది. నేను మరొకసారి మీద్వారా వారిని ప్రార్థిస్తున్నాను. ప్రతిపక్ష నాయకుడిని కూడా నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. దయచేసి మీ నిరసనలు గానీ, మీకు ప్రత్యేకమైన భావాలు గానీ ఉన్నట్లైతే ప్రత్యేకమైన పద్ధతిలో చూపించాలని నేను మీద్వారా వారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. ఇది మంచి పద్ధతి కాదు. ఈరోజు, రేపు రెండు రోజులు మాత్రమే ఉన్న సభలో  కార్యక్రమాలను ఈ విధంగా నిర్వహించడం చాలా దురదృష్టకరం. ఎంతో బాధతో నేను మనవి  చేస్తున్నాను. నాకు ఎవరిమీదా ద్వేషం లేదు. ఎవరికీ తెలియక కాదు. తెలిసి ఉండీ తప్పులు చేస్తున్నాం. ఒకవేళ తెలియక చిన్న చిన్న పొరపాట్లు చేస్తే ఒకసారి, లేదా రెండుసార్లు జరుగుతుంది. ఈ 14 రోజుల నుం। ఇదే రకమైన చర్యలు చేయడమనేది మంచి పద్ధతి కాదు.

(ఈ సందర్భంలో శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, శ్రీ కోరుముట్ల శ్రీనివాసులుతో బాటు కొంత మంది వైకాపా సభ్యులు పోడియం మెట్లు ఎక్కి స్పీకర్ స్థానం పక్కన ప్లకార్డులు పట్టుకుని నిలబడ్డారు)

మరొకసారి నేను ప్రతిపక్ష నాయకుడిని రిక్వెస్ట్ చేస్తున్నాను. దయచేసి ఇది ప్రజాస్వామ్యానికే చాలా సిగ్గుచేటు. ఇది పద్ధతి కాదు...

(అంతరాయం)

**MR.SPEAKER:** Now the House is adjourned for ten minutes.

(The House, then adjourned at 9.17 am)

**10.10 am**

**(విరామనంతరం సభ ఉదయం 10.19 నిమిషాలకు తిరిగి ప్రారంభమైనది, గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

(సభ ప్రారంభమైన వెంటనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు తమ స్థానాలను విడచి ' సార్.. మీ మాటకు విలువివ్వండి సార్ – స్పీకర్ ఛైర్ గౌరవాన్ని కాపాడండి సార్' అంటూ పోడియం దగ్గరకు కొంత మంది, వెల్‌లోకి మరికొంత మంది చేరుకున్నారు)

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి (మైకు లేకుండా) మాట్లాడుతూ, సార్, స్పీకర్ ఛైర్ గౌరవాన్ని కాపాడండి సార్.. తమరే చెప్పారు సార్ 30వ తేదీన స్టేట్‌మెంట్ అని, మీరు చెప్పినట్లు ఈరోజు చర్చ జరగాలి సార్ అని అన్నారు.)

(ప్రతిపక్ష సభ్యురాలు శ్రీమతి గౌరు చరితా రెడ్డి (మైక్ లేకుండా) మాట్లాడుతూ, 30వ తారీఖున అవకాశం ఇస్తామని మీరు చెప్పారు సార్,  అవకాశం ఇవ్వండి సార్ అని అన్నారు).

**మిస్టర్ స్పీకర్:** నా విజ్ఞప్తి ఏమంటే అయిదు నిమిషాలు, పది నిమిషాలు అనేది సమస్య కాదు. ఎజెండాలో ఉన్న మొట్టమొదటి ఐటెమ్ మీద మాట్లాడకుండా, క్వశ్చన్ అవర్ జరగకుండా..

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి మైకు లేకుండా మాట్లాడుతూ, మళ్లా క్వశ్చన్ అవర్ అంటారేంటి సార్ అని అన్నారు)

ఎస్.. మీరు ఒప్పుకున్నట్లే క్వశ్చన్ అవర్ జరగాలి కదా! ఎజెండాలో ఫస్ట్ ఐటెమ్ క్వశ్చన్ అవర్ అని మీరు ఒప్పుకున్నారు, అది జరగకుండా మీరు వేరే ఏదో మాట్లాడతామంటే ఎట్లా కుదురుతుంది? మీరు చెప్పిన మాట మీద మీరు నిలబడరు. దాని మీద ఏమి మాట్లాడినా ఉపయోగం ఏముంది? నేను మొదటి నుం। చెబుతున్నాను. ప్రతి రోజూ అసెంబ్లీ సమావేశాల్లో, బీఏసీలో ఏదైతే నిర్ణయం జరిగిందో దాని ప్రకారం వెళ్లాలి గానీ, మా ఇష్ట ప్రకారం నడపమని చెప్పడం కుదరదండి. దయచేసి మీరు కూడా వినాలి.

**శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి :**(మైక్ లేకుండా) బీఏసీలో ఎక్కడ ఒప్పుకున్నాం సార్.

**మిస్టర్ స్పీకర్ :** లేదు మీరు ఒప్పుకున్నారండి.

**శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి :**(మైక్ లేకుండా) లేదు సార్, మేము చాలా క్లియర్‌గా రూల్స్ ప్రకారం పోదామని చెప్పాము సార్.

**మిస్టర్ స్పీకర్:** శ్రీకాంత్‌రెడ్డిగారు దయచేసి వినండి. ఒక సమావేశానికి సంబంధించిన అజెండాలో ఫస్ట్ ఐటెమ్‌గా ఉన్న క్వశ్చన్ అవర్ మీద చర్చ జరగకుండా వేరే అంశానికి వెళదామంటే ఎట్లా కుదురుతుంది?

**10.20 am**

దయచేసి కూర్చోండి. Please.... Unanimousగా మీరే ఒప్పుకున్నారండి.... Unanimous గా, ఏకగ్రీవంగా ఈ అజెండా, ఇట్లా ఫాలో అవుదామని మీరు ఒప్పుకున్న తరువాత మరల ఇంకో సమావేశంలో ఈ విధంగా హౌస్ నడుపుకోవాలంటే, మీతో పాటు వాళ్లు కూడా ఒప్పుకోవాలి. క్రమంగా జరుగుతున్న అజెండాకు మార్పులు చేయాలంటే, మీతో పాటు అందరూ, వాళ్లు కూడా ఒప్పుకోవాలి.

**శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి (రాయచోటి)**: (మైక్ లేకుండా) బి.ఏ.సి.లో ఎక్కడ ఒప్పుకున్నాం సార్. స్పీకర్ సార్, మీ మాటకు కూడా విలువ ఇవ్వడం లేదు ప్రభుత్వం. సార్, స్పీకర్ చైర్ గౌరవం కావాడాలి. తమరే చెప్పారు సార్, 30 వ తేదీన స్టేట్‌మెంట్ అని చెప్పారు.

సార్, ఒక నిమిషం టైమ్ మా నాయకుడికి ఇవ్వండి.

(ఆ సమయంలో ప్రతిపక్షపార్టీ సభ్యులు సర్వశ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి, పెద్దిరెడ్డిగారి రామచంద్రా రెడ్డి పి. అనిల్ కుమార్, సి.హెచ్. రామచంద్రా రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, పిడిక రాజన్న దొర, జె.వెంకట్ రెడ్డి, కంబాల జోగులు, ఆళ్ల రామకృష్ణారెడ్డి, డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఆళ్ల రామకృష్ణారెడ్డి, మహమ్మద్ ముస్తఫా షేక్, బి.ముత్యాల నాయుడు, కె.రక్షణనిధి, మేకా వెంకట ప్రతాప్ అప్పారావు, పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి, కె.శ్రీధర్ రెడ్డి, కాకాణి గోవర్ధన్ రెడ్డి, కె. సంజీవయ్య, వై.ఐజయ్య, వై. సాయి ప్రసాద్ రెడ్డి, వై. బాలనాగిరెడ్డి, జి.జయరామ్, డా.దేశాయ్ తిప్పారెడ్డి, ఎస్. రఘురామిరెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, కోన రఘుపతి, ఆర్.ప్రతాప్ కుమార్ రెడ్డి, కె.శ్రీనివాసులు,), అంజాద్ బాష ఎస్.బి., వై.విశ్వేశ్వరరెడ్డి, బుగ్గన రాజేంద్రనాథ్, యం.సునీల్ కుమార్, ఆదిమూలపు సురేష్, దాడిశెట్టి రాజా శ్రీమతి గౌరు చరితా రెడ్డి, శ్రీమతి వి.రాజేశ్వరి, శ్రీమతి వి.కళావతి, శ్రీమతి గిడ్డి ఈశ్వరి, శ్రీమతి పాముల పుష్పా శ్రీవాణి, మరియు తదితరులు వారి స్థానాల్లో నుంచి "నారా, నారాయణ, గంటా.......... లీకుల ప్రభుత్వం" "ప్రశ్న పత్రాల లీకేజీ మంత్రులను వెంటనే అరెస్ట్ చేయాలి" "లీకేజీ మంత్రులు ప్యాకేజీ ముఖ్యమంత్రి" "ప్రశ్న పత్రాల లీకేజీపై సి.బి.ఐ. విచారణ జరపాలి" "విద్యార్థుల జీవితాలతో చలగాటం ....... ఈ ప్రభుత్వానికి చరమ గీతం పాడాలి" అని వ్రాసిన ప్లకార్డ్స్ చేబూని పోడియం

వద్దకు చేరి, తదుపరి గౌరవ సభాపతి గారి స్థానం వద్దకు చేరి నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

(ప్రశ్నపత్రాల లీకేజీపై సభలో చర్చ జరగాలి అంటూ నినాదాలు చేస్తూ గౌరవ సభాపతి గారి స్థానాన్ని చుట్టుముట్టి ప్రతిపక్షపార్టీ సభ్యులు సభకు అంతరాయం కల్గించసాగారు)

**మిస్టర్ స్పీకర్**: శ్రీకాంత్ రెడ్డి గారూ, దయచేసి వెళ్లి కూర్చోండి. అజెండాలో జరిగిన నిర్ణయం ప్రకారమే సభ జరుపుకోవాలి కదా!

**శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి** (మైక్ లేకుండా, గౌరవ సభాపతి స్థానం వద్ద నిల్చొని): సార్, బి.ఏ.సి.లో ఎక్కడ ఒప్పుకున్నాం? రూల్స్ ప్రకారం పోదామని చెప్పాం.

(ప్రశ్నపత్రాల లీకేజీపై సభలో చర్చ జరగాలి అంటూ నినాదాలు చేస్తూ గౌరవ సభాపతి గారి స్థానాన్ని చుట్టుముట్టి ప్రతిపక్షపార్టీ సభ్యులు సభకు అంతరాయం కల్గించసాగారు)

**శ్రీ పెద్దిరెడ్డిగారి రామచంద్రారెడ్డి (పుంగనూరు)**: సార్, బి.ఏ.సి.లో ఆ డిస్‌కషన్ రాలేదు.

మిస్టర్ స్పీకర్: వచ్చింది. వస్తే, మీరు ఇట్లా కాదు, మొట్టమొదట అడ్జార్న్‌మెంట్స్ అంటే రూలింగ్ పార్టీ ఒప్పుకోలేదు.

**శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి**: సార్...........

**మిస్టర్ స్పీకర్**: చెబుతున్నాను వినండి. మీరు...... ఏకగ్రీవంగా జరిగిన నిర్ణయానికి భిన్నంగా ఇంకో నిర్ణయం జరగాలంటే ఏకగ్రీవంగానే జరగాలి. అంతేగానీ, మైనారిటీ మేం చెబుతామంటే, కుదరదు. మెజారిటీ నిర్ణయమే అమలు అవుతుంది. Unless everybody agrees, we cannot decide. లేదు......... ఏకగ్రీవంగానే నిర్ణయం జరగాలి. క్వశ్చన్ అవర్ అయినాక మాట్లాడుదురు గానీ, దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. ముందు క్వశ్చన్ అవర్ జరగాలి కదా! No.........

(పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులు శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, సార్, ఇది అన్యాయం అని అన్నారు.)

**మిస్టర్ స్పీకర్**: No..... అంటే, మీరు చెప్పినది జరగకుంటే, ఇలానే చేస్తారన్నమాట. కరెక్టు కాదండి. Please...... ఇది కరెక్టు కాదు.

(పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులు శ్రీ పెద్దిరెడ్డిగారి రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ, సార్, మా నాయకుడికి మైక్ ఇవ్వండి. విద్యార్థుల జీవితాలకు సంబంధించిన ఇష్యూ. సభలో చర్చ జరగాలి అని అన్నారు.)

(ప్రశ్నపత్రాల లీకేజీపై సభలో చర్చ జరగాలి, ఇదేమి రాజ్యం, దోపిడి రాజ్యం, దొంగల రాజ్యం అని, ఇదేమి రాజ్యం నీతుల రాజ్యం, ప్యాకేజీల రాజ్యం అంటూ నినాదాలు చేస్తూ గౌరవ సభాపతి గారి స్థానాన్ని చుట్టుముట్టి ప్రతిపక్షపార్టీ సభ్యులు సభకు అంతరాయం కల్గించసాగారు)

**మిస్టర్ స్పీకర్**: దేనికైనా ఒక పద్ధతి ఉంటుందండి.

**మిస్టర్ స్పీకర్**: Yes, విష్ణుకుమార్ రాజు గారు........

**శ్రీ పి.విష్ణుకుమార్‌రాజు (విశాఖపట్టణం నార్త్)**: అధ్యక్షా, మనం అంతకుముందు బి.ఏ.సి.లో క్లియర్‌గా మాట్లాడుకున్నాం.

(ప్రశ్నపత్రాల లీకేజీపై సభలో చర్చ జరగాలి అంటూ నినాదాలను కొనసాగిస్తూ గౌరవ సభాపతి గారి స్థానాన్ని చుట్టుముట్టి ప్రతిపక్షపార్టీ సభ్యులు సభకు అంతరాయం కల్గించసాగారు)

క్వశ్చన్ అవర్ అయిన తరువాతే మిగతా అంశాలపై సభలో చర్చ జరిగే విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. నిరసనలు, ఇంకా ఏవైనా సరే, క్వశ్చన్ అవర్ తరువాతే చేయాలి. అవన్నీ ప్రక్కన పెట్టి ప్రతిపక్షసభ్యులు ఈ విధంగా సభను అడ్డుకోవడమనేది ఏ విధంగా కూడా బాగోలేదు. ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంపై మనం రెండు రోజుల క్రితం 30వ తారీఖున చర్చ జరిగే విధంగా మాట్లాడవచ్చని తమరు చెప్పడం జరిగింది. 30వ తారీఖున చర్చ ఉంటుందని మీరు చెప్పినా కూడా వాళ్లెవరూ నిరసనను ఆపలేదు. తమరు చెప్పారు కానీ, వీళ్లు తమ నిరసనను ఆపకుండా ఈ విధంగా సభ సమయాన్ని వృథా చేయడం జరుగుతోంది. సుమారు రెండు గంటల పాటు తమ నిరసనను తెలియజేస్తూ సభా సమయాన్ని వృధా చేయడమనేది జరిగింది. ఇప్పుడు కూడా మీ ద్వారా గౌరవ ప్రతిపక్ష నాయకుడిని కోరుతున్నాను. క్వశ్చన్ అవర్ అయిపోగానే ఆ అంశాన్ని చర్చకు తీసుకునే అవకాశాన్ని పరిశీలించండి.

అధ్యక్షా, వీళ్లకు కావల్సింది అంశానికి సంబంధించిన చర్చ. అందు నిమిత్తం చర్చను 30 వ తారీఖున చేపడదామని కూడా మీరు చెప్పారు. కానీ, చెప్పినప్పటికీ కూడా మొన్న వీళ్లు అందుకు ఒప్పుకోలేదు.

(ప్రశ్నపత్రాల లీకేజీపై సభలో చర్చ జరగాలి అంటూ నినాదాలను కొనసాగిస్తూ గౌరవ సభాపతి గారి స్థానాన్ని చుట్టుముట్టి ప్రతిపక్షపార్టీ సభ్యులు సభకు అంతరాయం కల్గించసాగారు)

ప్రతిపక్షపార్టీ సభ్యులు ఒప్పుకోలేదు. పోనీ,ఇప్పడైనా సరే, క్వశ్చన్ అవర్ జరిగిన తరువాతనైనా అంశానికి సంబంధించి మాట్లాడటానికి అవకాశం ఉంటుందేమో ఒకసారి ఆలోచించండి అధ్యక్షా. క్వశ్చన్ అవర్ అయిపోయిన తరువాత, అంశానికి సంబంధించి మాట్లాడటానికి జగన్మోహన్‌రెడ్డి గారు ఒప్పుకుంటారో, లేదో, వారినే తమరు ఒకసారి అడగండి.

(విద్యార్థులతో చలగాటం, సభలో చర్చ జరగాలి అంటూ గౌరవ సభాపతి స్థానం వద్ద నుంచి ప్రతిపక్షపార్టీ సభ్యులు నినాదాలు కొనసాగింపు)

అధ్యక్షా, జగన్మోహన్‌రెడ్డిగారి ఉద్దేశమేమిటో నాకైతే అర్థం కావడం లేదు, అంతుపట్టడం లేదు కూడా. దయచేసి వారికి ఒకసారి మైక్ ఇవ్వండి.

(విద్యార్థులతో చలగాటం, సభలో చర్చ జరగాలి అంటూ గౌరవ సభాపతి స్థానం వద్ద నుంచి ప్రతిపక్షపార్టీ సభ్యులు నినాదాలు కొనసాగింపు)

**మిస్టర్ స్పీకర్**: కళావెంకట్రావు గారు..........

(ఆ సందర్భంలో ప్రతిపక్షపార్టీ సభ్యులు శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గౌరవ సభాపతి స్థానానికి ఒకవైపున నిల్చొని ప్రతిపక్షనాయకుడికి మాట్లాడే ఆవకాశం ఇవ్వాలంటూ నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

(ప్రతిపక్షపార్టీ సభ్యుల చేత నినాదలు కొనసాగింపు సభకు అంతరాయం)

**శ్రీ కిమిడి కళావెంకట రావు (ఎచ్చెర్ల)**: అధ్యక్షా, ఈరోజు అసెంబ్లీలో జరుగుతున్నటువంటి సీన్స్ అన్నింటినీ చూస్తే, ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా కనిపిస్తోంది.

(ప్రతిపక్షపార్టీ సభ్యుల చేత నినాదాలు కొనసాగింపు సభకు అంతరాయం)

(అదే సమయంలో ట్రెజరీ బెంచ్ వైపు సభ్యులు సర్వశ్రీ కె.రామకృష్ణ, ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ, వి.రామకృష్ణ బాబు, జి.సూర్యనారాయణ, వి.జోగేశ్వరరావు తదితరులు వారి స్థానాల నుంచి ముందు బెంచెస్ దగ్గరకు చేరి "క్వశ్చన్ అవర్ జరగాలి" అంటూ ప్రతినినాదాలు చేయసాగారు)

ఇవి doctrine of Democracy. ఇవి ప్రజాస్వామ్యానికే అంతుపట్టనటువంటి వింత. ప్రతిపక్షనాయకుడు ఈరోజున మన హౌస్‌లో ఉండటం, ఇది చాలా దురదృష్టకరమైనటువంటి విషయం. ఎందుకంటే, మేం గతంలో చూశాం. బాగారెడ్డి గారిని చూశాం. అదేవిధంగా కుడిపూడి ప్రభాకర్‌రావు గారిని చూశాం.

(ప్రతిపక్షపార్టీ సభ్యుల చేత నినాదలు కొనసాగింపు సభకు అంతరాయం)

(అదే సమయంలో ట్రెజరీ బెంచ్ వైపు సభ్యులు సర్వశ్రీ కె.రామకృష్ణ, ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ, వి.రామకృష్ణ బాబు, జి.సూర్యనారాయణ, వి.జోగేశ్వరరావు, బి.చిరంజీవులు, బి.అశోక్, శ్రీమతి వి.అనిత, శ్రీమతి కోళ్ల లలితా కుమారి, శ్రీమతి తంగిరాల సౌమ్య తదితరులు వారి స్థానాల నుంచి ముందు బెంచెస్ దగ్గరకు చేరి "క్వశ్చన్ అవర్ జరగాలి" అంటూ ప్రతినినాదాలు కొనసాగింపు)

మిగతా అపొజిషన్ నాయకులను చాలా మందిని చూశాం. విపక్ష పార్టీ నాయకులను కూడా చాలా మందిని చూశాం. ఇలాంటి వింత అయినటువంటి వ్యక్తి జగన్మోహన్‌రెడ్డిగారు. జగన్మోహన్‌రెడ్డిగారి లాంటి వింత వ్యక్తులను ఇంతకు ముందు ఎప్పుడూ మనం చూడలేదు. స్పీకర్ పోడియం వద్దకు ప్రతిపక్ష సభ్యులు చేరి చివరకు స్పీకర్ గారి మీదకు కూడా పడి ఇలాంటి కార్యక్రమాలు చూడటమనేది ఫస్ట్ టైమ్. ప్రజలందరూ దీన్ని గమనిస్తున్నారు. చిన్నప్పటి నుంచి ఆయన చేస్తున్నటువంటి వింత చేష్టల గురించి మనకందరికీ తెలిసినవే. అదే విధంగా ఇంట్లో జరిగినటువంటి సంఘటనలను చూసుకున్నా, ఈరోజున బయటకు వచ్చినప్పుడు గానీ, అంటే ప్రజాస్వామ్యంలోకి వచ్చినప్పుడు కొన్ని పద్ధతులు పాటించాలి. రాజకీయ పార్టీని ఏర్పాటుచేసుకున్నప్పుడు కొన్ని నియమ నిబంధలుండాలి. ఇది ప్రజల కోసం తప్ప, జగన్మోహన్‌రెడ్డిగారు దోచుకున్న డబ్బు కోసమో, లేకుంటే ఆయన మీద ఉండే కేసుల కోసమో ఒక పార్టీని నడిపే పద్ధతి కనిపిస్తోందే తప్ప ఆయన ప్రజాస్వామ్యం కోసం, ప్రజల కోసం, రాష్ట్రాభివృద్ధి కోసం, రాష్ట్ర ప్రజల సంక్షేమ కోసం ఏ విధంగా కూడా ఆలోచించనటువంటి వ్యక్తికాదు అనేటటువంటిది, సభలో జరుగుతున్నటువంటి ఈ వింతలు, విడ్డూరాలు, ఆయన చేసినటువంటి ఘోరాలు, నేరాల్ని, ఈరోజున అసెంబ్లీని కూడా అదే విధంగా మల్చడానికి ప్రయత్నం ఏదైతే చేస్తున్నాడో ఇది మంచి పద్ధతి కాదని చెప్పి నేను మీ ద్వారా ప్రజలందరికీ మనవి చేస్తూ ఇలాంటి వింత వ్యక్తులకు ప్రజలే జవాబు చెప్పాలి. రాబోయే రోజుల్లో, ఇలాంటి వారిని అసెంబ్లీలోనికి రాకుండా చూడాల్సినటువంటి బాధ్యత, ఇలాంటి రాజకీయ పార్టీలకు కనీసం ఒక సీటు కూడా రాకుండా చేయాల్సిన బాధ్యత ఉందని చెప్పి నేను మీ ద్వారా మనవి చేస్తున్నాను.

(ప్రతిపక్షపార్టీ సభ్యుల చేత నినాదలు కొనసాగింపు - సభకు అంతరాయం)

(ప్రతిపక్షపార్టీ సభ్యుల చేత ప్రశ్న పత్రాల లీకేజీపై సభలో చర్చ జరగాలి అంటూ గౌరవ సభాపతి గారి స్థానాన్ని చుట్టుముట్టి నినాదాలు కొనసాగింపు సభకు - అంతరాయం)

MR. SPEAKER: Please.....go back to your seats. దయచేసి వినండి. మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి.

(ప్రతిపక్షపార్టీ సభ్యుల చేత నినాదలు కొనసాగింపు సభకు అంతరాయం)

**The House is adjourned for 10 minutes.**

**(The House then adjourned at 10.29 A.M.)**

**12.30 pm**

**(The House re-assembled at 12.39 p.m. with the Hon'ble Speaker in the Chair)**

**MR.SPEAKER:** Question Nos. 3028, 3105 & 3111 have been withdrawn at the request of the Members.

Remaining questions slated in the Agenda are deemed to have been answered. Papers included in the agenda are deemed to have been laid on the Table. Adjournment Motion is disallowed.

**LAQ No: 3232(S)**

**Given notice by:**
Sri Kotamreddy Sridhar Reddy, MLA, (1)

**Will the Minister for Human Resources Development be pleased to state:**

**QUESTION**

a. Whether it is a fact that the State High Court has recently dissolved Management Committee of VR College in Nellore District;

b. If so, whether the Government has taken up by any steps fro safeguard the interests of students and employees apart from preserving the properties of the said college ; and

c. If so, the details thereof?

MINISTER FOR HUMAN RESOURCES DEVELOPMENT (SRI GANTA SRINIVASA RAO): ~~HIGHER EDUCATION DEPARTMENT~~

**ANSWER**

a. The Government in the department of Collegiate Education is not in receipt of any High Court order as on date with reference to dissolution of Management Committee of V.R.College in Nellore District.

b. Does not arise.

c. Does not arise.

**STARRED QUESTION No.3123**

**Notice given by**
**Sri Chevireddy Bhaskar Reddy, M.L.A.**

Will the Deputy Chief Minister (Revenue) be pleased to state: (2)

**Question**

**a.** the details of NOCs issued to lands in Chandragiri Assembly Constituency Chittoor District for the last three years;

**b.** the Gram Panchayat Wise details of NOCs issued in Chandragiri Assembly Constituency in Chittoor District for the last three years; and

**c.** the purpose for which the above NOCs issued and the names of persons and extent to which NOCs issued in Chandragiri Assembly Constituency?

DEPUTY CHIEF MINISTER, REVENUE (SRI K.E. KRISHNA MURTHY): ~~**REVENUE (ASSN.V) DEPARTMENT**~~

**Answer**

**a)** No NOCs were issued , Sir.

**b)** Does not arise.

**c)** Does not arise.

**LAQ.No.3193 (Starred)**

**Given Notice by**
Sri Bobbili Chiranjeevulu, MLA.,

Will the Minister for Health and Medical Education be pleased to state:- (3)

**QUESTION**

a) whether it is a fact that proposals have been forwarded to the Government for upgradation of Government Area Hospital in parvathipuram town; Vizianagaram district;

b) if so, the action taken by the Government in this regard; and

c) whether it is also a fact that proposals have been forwarded to the Government to run PHC situated in Doki Village, Parvathipuram Mandal round the clock; and

d) if so, the action taken by the government in this regard?

MINISTER FOR **HEALTH,** AND MEDICAL EDUCATION: ~~**MEDICAL AND FAMILY WELFARE**~~ (SRI KAMINENI SRINIVAS): ~~**(D1) DEPARTMENT**~~

**ANSWER**

a) Yes, Sir.

b) It is under examination.

c) No, Sir.

d) Does not arise.

L.A.Q.No.3219 (Starred) By Dr. Akula Satya Narayana, MLA

Will the Minister for Women Development & Child Welfare be pleased to state:

(4)

**QUESTION**

a) whether it has been brought to the notice of the Government that the Balasadanam in Rajamahendravaram City is in dilapidated condition; and

b) if so, whether there is any proposal with the Government to reconstruct the said Balasadanam?

MINISTER ~~DEPTT~~. FOR WOMEN, CHILDREN, DIFFERENTLY ABLED & SENIOR CITIZENS (SMT. PEETHALA SUJATHA)

**ANSWER**

a) Yes, sir.

b) Yes sir, proposals for reconstruction from Integrated Child Protection Scheme funds were submitted to Government of India. Release of funds is awaited from Government of India.

**LAQ.No.3233 (S)**

**Given Notice by**
Sri Vasupalli Ganesh Kumar MLA.,
Dr.Appala Naidu Kondapalli, MLA.,

(5)

Will the Minister for Health and Medical Education be pleased to state:-

**QUESTION**

(a) Whether the Government noticed that the people are facing problems with postmortem procedure in case of accident deaths in the State;

(b) whether there is any proposal with the Government to make changes in postmortem procedure; and

(c) if so, the action to be taken by the Government in this matter?

MINISTER FOR **HEALTH, ~~MEDICAL AND FAMILY WELFARE (A2) DEPARTMENT~~** AND MEDICAL EDUCATION (SRI KAMINENI SRINIVAS):

**ANSWER**

a) No, Sir.

b) No, Sir.

c) Does not arise.

(6)

LAQ No.2982 (Starred)

Given notice of by:
Sri Dr. Desai Thippa Reddy M.S, MLA
Sri Mohammed Musthafa Shaik, MLA
Sri Amzath Basha Shaik Bepari, MLA
Sri Y. Sai Prasad Reddy, MLA
Sri. Dr. Gopireddy Srinivasa Reddy, M.L.A
Sri.M. Sunil Kumar M.L.A
Sri. Anil Kumar Poluboina,M.L.A

Will the Minister for Health and Medical Education be pleased to state:

a) The total funds sanctioned to the State Government by the Central Government under NRHM (National Rural Heath Mission) in the Financial year 2016-2017

b) The details of the needs for which the amount spent till now out of the said sanctioned funds; and

c) The funds sanctioned under NRHM by the Central Government in the financial years 2014-15 and 2015-16: the amount spent in those financial years: the details thereof?

MINISTER FOR HEALTH AND MEDICAL EDUCATION (SRI KAMINENI SRINIVAS):

~~HEALTH~~ MEDICAL AND FAMILY WELFARE ~~(G1)~~ DEPARTMENT

ANSWER

a) Rs.613.07 crores

b) Statement placed before the House

c) 2014-15 Rs.327.91 crores
2015-16 Rs.643.96 crores
Expenditure statement placed before the House

Details of the needs/component statement of expenditure of the years

2014-15, 2015-16 & 2016-17

**Statement showing Year Wise Receipts and Expenditure for F.Y 2014-15 to 2016-17**

| Component | 2014-15 | | 2015-16 | | 2016-17 | |
|---|---|---|---|---|---|---|
| | Receipts | Expenditure | Receipts | Expenditure | Receipts | Expenditure |
| Reproductive Child Health | 310.56 | 159.56 | 342.61 | 269.24 | 332.96 | 332.96 |
| Health System Strengthening | 279.92 | 322.38 | 420.37 | 368.98 | 409.71 | 317.94 |
| Strengthening of Routine Immunization | - | 3.56 | 2.43 | 24.41 | 18.73 | 32.36 |
| Pulse Polio Immunization | 9.41 | 11.41 | 4.67 | 11.11 | 24.24 | 12.52 |
| Communicable Diseases | - | 28.54 | 69.43 | 28.89 | 54.18 | 26.57 |
| Non Communicable Diseases | - | 12.9 | 31.72 | 12.55 | 35.05 | 16.47 |
| National Urban Health Mission | 111.57 | 15.03 | 114.99 | 24.19 | 138.67 | 57.89 |
| Infrastructure Maintenance | 114.11 | 281 | 316.42 | 300.92 | 324.61 | 350 |
| | **825.57** | **834.38** | **1302.64** | **1040.29** | **1338.15** | **1146.71** |

**STARRED QUESTION No.3221**

**Notice given by Sri Raghurami Reddy Settipalli, M.L.A.**

7

Will the Deputy Chief Minister (Revenue) be pleased to state:

**Question**

a) whether it has been brought to the notice of the Government that the concerned Tahsildars in Brahmamgari Mattam Mandal, Kajipet Mandal and Mydukuru Mandal in Mydukuru constituency in YSR Kadapa District have resorted to illegalities and corruption and given pattas to various persons without any concern with the assignment committees;

b) if so, the action to be taken by the Government against Tahsildars resorted to illegalities and corruption; and

c) whether the Government will conduct Vigilance/ Enforcement Department enquiry into the entire issue and do away with the bogus pattas given by the Tahsildars ?

(SRI K.E. KRISHNA MURTHY) :

DEPUTY CHIEF MINISTER (**REVENUE ~~(VIGILANCE.III) DEPARTMENT~~**

**Answer**

a) A few pattas have been issued from September 2014 to April 2015 in Mydukuru Mandal which were approved by the Assignment Committee in December 2013 and January 2014.

**(b)&(c)** The issue, whether pattas approved by Assignment Committees constituted before the formation of Government in June 2014 can be issued subsequently, is under examination. Further, action will be taken after examining the whole issue.

**PAPERS LAID:**

"A copy in each of the following Rules as required under Section 42 (4) of the Andhra Pradesh Tourism, Culture and Heritage Board Ordinance, 2016 (Andhra Pradesh Ordinance No.6 of 2016):

i) The Andhra Pradesh Tourism, Culture and Heritage Board Committees and Councils (Functions and Powers) Rules, 2016, issued in G.O.Ms.No.25, Youth Advancement Tourism & Culture (T) Department, dated 6th December, 2016.

ii) The Andhra Pradesh Tourism Authority (Constitution Functions and Powers) Rules, 2016, issued in G.O.Ms.No.26, Youth Advancement Tourism & Culture (T) Department, dated 6th December, 2016.

iii) The Andhra Pradesh State Creativity and Culture Commission (Constitution Functions and Powers) Rules, 2016, issued in G.O.Ms.No.27, Youth Advancement Tourism & Culture (T) Department, dated 6th December, 2016

And

iv) The Andhra Pradesh Tourism, Culture and Heritage Board (Work Plan and Budget) Rules, 2016, issued in G.O.Ms.No.28, Youth Advancement Tourism & Culture (T) Department, dated 6th December, 2016.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకులు తమ స్థానంలో ఉండగా, ప్రతిపక్ష సభ్యులు శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ, సార్.. తమ ఆర్డర్ సార్.. మేము చెప్పిన కొటేషన్ సార్... అంటూ నిలుచున్నారు. ప్రతిపక్ష సభ్యులందరూ తమతమ స్థానాలనుండి లేచి ప్లకార్డులు చేతపట్టుకొని పోడియం ముందుకు వచ్చారు. )

(ఈ సందర్భంలో ప్రభుత్వ ఛీఫ్ విప్ శ్రీ కాలువ శ్రీనివాసులు తమ స్థానం నుండి లేచారు. )

**MR.SPEAKER:** Yes... Listen one minute..

**12.40 p.m.**

(అప్పటికే పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులు "లీకేజీ మంత్రులు-ప్యాకేజీ ముఖ్యమంత్రి" "ప్రశ్నా పత్రాల లీకులపై సిబిఐ ఎంక్వైరీ వేయాలని" అని రాసి ఉన్న ప్లకార్డులను చేబూని, గంట కొట్టారు గంటా ఎక్కడ అని, ప్రశ్నాపత్రాల లీకేజీపై చర్చ పెట్టాలని, గంటా ఎక్కడ? నారాయణ ఎక్కడ అని, రావాలి రావాలి మంత్రి సభలోకి రావాలని, రావాలి మంత్రి సభకు వెంటనే అని, మంత్రిని వెంటనే సభలోకి రప్పించాలని, ప్రభుత్వం వైఖరి మరియు చంద్రబాబు వైఖరి నశించాలని నినాదాలు చేస్తూ, ప్రతిపక్ష నాయకుడు మాట్లాడేందుకు 5 నిమిషాలు సమయం ఇవ్వండని, సార్ సార్ అని గౌరవ సభాపతితో అన్నారు.)

**శ్రీ కాల్వ శ్రీనివాసులు (రాయదుర్గం):** సర్, గౌరవ ప్రతిపక్ష సభ్యులు కోరిన విధంగా, మన హెచ్.ఆర్.డి. మంత్రిగారు సభలోకి వస్తారు. మీకు ఏమేమి అనుమానాలున్నాయో వాటన్నిటినీ కూడా నివృత్తి చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. దయచేసి సభా కార్యకలాపాలను సజావుగా సాగడానికి గౌరవ ప్రతిపక్ష నాయకులు, సభ్యులు సహకరించమని మేము కోరుతున్నాము. మంత్రిగారు వస్తున్నారు.

(పోడియంవద్దనున్న ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

**MR SPEAKER:** Government has come forward to answer. తర్వాత మీరు అడుగుదురు గాని. వారిని సమాధానం చెప్పనీయండి. It's not the issue. Minister is prepared to answer the question. మినిష్టరుగారు మాట్లాడతారన్నారు..

**శ్రీ కాల్వ శ్రీనివాసులు:** దయచేసి, మీరు ఏది అడిగితే అది. మంత్రిగారు కౌన్సిల్‌లో ఉన్నట్లు ఉన్నారు, వస్తున్నారు. మీకు ఏ అనుమానాలున్నా నివృత్తి చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది కాబట్టి దయచేసి సహకరించమని విజ్ఞప్తి చేస్తున్నాను.

(పోడియంవద్దనున్న ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

**MR SPEAKER:** No no, the thing is.. Kindly listen. మినిష్టరుగారు మాట్లాడిన తర్వాత మీరు satisfy అయితే సరే, లేకపోతే మీరు అడుగుదురు గాని, మీరు చెబుదురు గాని.

(పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులు చర్చ పెట్టండి సర్ అని గౌరవ సభాపతితో అన్నారు.)

అన్నీ మీ ఇష్టమే అయితే ఎట్లా? ఒక ఇష్యూ మీరు రెయిజ్ చేశారు. దానిమీద మినిష్టరుగారు చెబుతానన్నారు. చెప్పిన తర్వాత మీరు క్లారిఫికేషన్స్ అడగండి. మీరు మాట్లాడుదరుగాని. దయచేసి కూర్చోండి...

(ఈ సందర్భంలో శాసన వ్యవహారాల శాఖామంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు.)

Yes మినిష్టరుగారు.

(పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులు సార్ సార్ అని గౌరవ సభాపతితో అన్నారు.)

(ఈ సందర్భంలో గౌరవ శాసన వ్యవహారాల శాఖా మంత్రిగారు మాట్లాడేందుకు తన స్థానంలో నిలబడి ఉన్నారు.)

**శ్రీ యనమల రామకృష్ణుడు:** అధ్యక్షా,

**మిస్టర్ స్పీకర్:** మీరు వస్తూనే గవర్నమెంట్‌ని ముందు మాట్లాడమని చెప్పారు. So, the Government is prepared to answer.

(రావాలీ రావాలీ మంత్రి సభకు వెంటనే అని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలుగజేశారు)

దయచేసి కూర్చోండి.., Go back to your seats.. yes మినిష్టరుగారు.

**శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక మరియు శాసన వ్యవహారాల శాఖామంత్రి):** అధ్యక్షా, ప్రభుత్వం సమాధానం చెబుతాదంటే కూడా వాళ్లు గొడవ చేస్తారు, చెప్పదంటే కూడా గొడవ చేస్తారు. ఇదెక్కడి న్యాయం అధ్యక్షా? గవర్నమెంట్ చెబుతుంది. Government is coming forward to explain as to what has happened. ఏదైతే జరిగిందో అది చెప్పాలని ఉంది. అది చెప్పిన తర్వాత మీరు క్లారిఫికేషన్స్ అడగండి. క్లారిఫికేషన్ కూడా చెబుతాము. క్లారిఫికేషన్స్ చెప్పిన తర్వాత అప్పుడు డిమాండ్స్ వస్తాయి, అంతేగానీ ఇదేం పద్ధతి అధ్యక్షా? ప్రభుత్వం ముందుకొచ్చి చెబుతానంటే కూడా గొడవ చేస్తారు. చెప్పనంటే కూడా గొడవ చేస్తారు. అంటే గొడవ చేయడమేనా ప్రతిపక్షం ఉద్దేశం. ప్రభుత్వం ఏమి చెబుతాదో వినండి. విన్న తర్వాత మీరు అడగండి. అడిగిన తర్వాత ప్రభుత్వం మళ్లీ చెబుతుంది. చెప్పిన తర్వాత సబ్జెక్టు పూర్తవుతుంది. అంతేగాని ఒకే సబ్జెక్టు పట్టుకొని..

Already గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు, చాలా వరకు క్లారిఫై చేశారు. ప్రభుత్వం ఏవిధమైన తప్పూ చేయలేదని చెప్పారు. అదేవిధంగా సంబంధింత మంత్రిగారు వస్తున్నారు, ఆయన వచ్చిన తర్వాత చెప్తారు, వచ్చే వరకు ఓపిక పట్టండి.

(పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులు మంత్రిని వెంటనే పిలిపించాలని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలుగజేయసాగారు.)

**మిస్టర్ స్పీకర్:** పిలిపించాల్సిన అవసరం లేదు, వస్తారు, దయచేసి కూర్చోండి.., He is coming.

(ఈ సందర్భంలో పోడియం వద్దనున్న సభ్యుల్లో శ్రీ చెవిరెడ్డి భాస్కరరెడ్డిగారితో పాటు కొంతమంది ప్రతిపక్ష సభ్యులు గంట కొట్టారు గంటా ఎక్కడని, మంత్రి వెంటనే సభలోకి రావాలని, మంత్రిని వెంటనే సభలోకి రప్పించాలని, లీకేజీలపై చర్చ జరగాలని నినాదాలు చేయసాగారు.)

(ఈ సందర్భంలో అధికార పక్ష సభ్యులు మాట్లాడుతూ ప్రతిపక్ష సభ్యుల వైఖరి నశించాలని అన్నారు)

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం వైఖరి నశించాలని అన్నారు)

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ బండారు సత్యనారాయణ మూర్తి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు.)

**మిస్టర్ స్పీకర్:** సత్యనారాయణ మూర్తిగారు.

**శ్రీ బండారు సత్యనారాయణ మూర్తి (పెందుర్తి):** అధ్యక్షా, సభా సంప్రదాయాలను... మేము ఒకటే కోరుతున్నాము. అక్కడ కౌన్సిల్ జరుగుతుంది. శాసనసభ, శాసనమండలి ఒకేసారి జరిగినప్పుడు శాసనమండలిలో మంత్రులున్నప్పుడు, శాసనసభకు ఎంత గౌరవం ఉందో, శాసనమండలి కూడా అంతే గౌరవం ఉంది. రెండు సభలూ సమానం. ఒక మంత్రి శాసనమండలిలో ఉన్నప్పుడు, ఆయన వస్తారని చెప్పి ఫ్ విప్ క్లారిటీ ఇచ్చినప్పుడు...

(పోడియం వద్దనున్న ప్రతిపక్ష సభ్యులు సభకు తీవ్ర అంతరాయం కలుగజేశారు)

**MR. SPEAKER: The House stands adjourned for 10 minutes.**

**(The House then adjourned at 12.45 p.m.)**

**12.50PM**

**(The House re-assembled at 12.54 p.m. with the Hon'ble Speaker in the Chair)**

(సభ ప్రారంభం కాగానే ప్రధాన ప్రతిపక్ష సభ్యులు శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి మరియు ఇతర సభ్యులు వారి వారి స్థానాలనుండి వెల్ వైపునకు వస్తూ, సార్ 5 నిమిషాలు మాట్లాడతాం. అపోజిషన్ లీడర్‌కు అవకాశమివ్వండి అని కోరారు)

**మిస్టర్ స్పీకర్ :** నో, మీరు అడిగినట్లుగా.., గవర్నమెంటును మీరు సమాధానం చెప్పమన్నారు. మినిస్టర్ గారు చెప్పిన తరువాత మీరు అడగండి.

**శ్రీ గడికోట శ్రీకాంత్‌రెడ్డి :** (మైకు లేకుండా) సార్, 344కింద నోటీసు ఇచ్చింది మేము సార్, మాకు ముందు మాట్లాడే అవకాశమివ్వండి సార్.

**MR.SPEAKER:** It is not taken for discussion under Rule 344. ప్రభుత్వాన్ని సమాధానం చెప్పమని మీరు అడిగారు కదా, ప్రభుత్వం చెప్తుంది. తరువాత మీరు అడుగుదురు గానీ.

(శ్రీ కాల్వ శ్రీనివాసులు, ప్రభుత్వ చీఫ్ విప్ వారి స్థానంలో లేచి నిలబడి మాట్లాడేందుకు గౌరవ సభాపతిని అనుమతిని కోరసాగారు)

**శ్రీ గడికోట శ్రీకాంత్‌రెడ్డి :** (మైకు లేకుండా) మళ్ళీ చీఫ్ విప్ గారు మాట్లాడడానికి లేచారు.

**మిస్టర్ స్పీకర్ :** దీని గురించే..

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి :** (మైకు లేకుండా) సార్, వారు మాట్లాడిన తరువాత మాకు కూడా సుదీర్ఘంగా అవకాశమివ్వాలి సార్.

**MR.SPEAKER :** Yes, please be seated.

(ప్రతిపక్ష సభ్యులందరూ వారి వారి స్థానాల్లో కూర్చున్నారు)

**శ్రీ గంటా శ్రీనివాసరావు (భీమిలి):** అధ్యక్షా, ఏదైతే, గత కొద్ది రోజులుగా ఒక ఇష్యూ మీద అసెంబ్లీ మొత్తం స్టాల్ చేస్తున్నారో, దానికి సంబంధించి సంబంధిత మంత్రిగా దీనిమీద నేను స్పందించాల్సిన అవసరముంది. ఈరోజు దాదాపు 6,28,000 మంది ఈ ఎగ్జామ్ వ్రాస్తున్నారు. 2931 సెంటర్లలో examinations జరుగుతున్నాయి. అంతమంది స్టూడెంట్స్, అలాగే వాళ్ళ యొక్క తల్లిదండ్రులు, వాళ్ళందరికీ కూడా సంబంధించిన అంశం ఇది. Students యొక్క మనోభావాలు, అలాగే students యొక్క parents మనోభావాలు దెబ్బతినకుండా, ఈ examinations ని smooth గా conduct చేసుకోవాల్సిన అవసరముంది. మామూలుగా, ఏదైతే, ఒక చిన్న incident కి సబంధించి WhatsApp లో ఒక message రావడం, ఆ message వచ్చిన తరువాత, దానిమీద ఏవిధంగా respond అయ్యిందీ, మొత్తం కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు chronological గా, ఎన్ని గంటలకు message వచ్చిందీ, ఏవిధంగా దానిమీద మా అధికారులు react అయ్యారు, ఏమేమి actions తీసుకున్నారో

అన్నీ కూడా చాలా detailed గా చెప్పడం జరిగింది. మీరందరూ కూడా ఒక విషయం గమనించాలి. ఈ examinations అనేది చాలా పెద్ద process. Setting of examinations, question paper, printing, transportation, centres distribution ఇవన్నీ కూడా vast exercise.

అధ్యక్షా, general గా leakage అనేది, మనందరం కూడా చూస్తూ ఉన్నాం, గత కొద్ది ఏళ్ళుగా exams అవుతూ ఉన్నాయి. ఎప్పుడైనా examination paper set చేసేటప్పుడు గానీ, printing లోగానీ, లేకపోతే transport చేసేప్పుడు గానీ, లేదూ, examinations కు distribute చేసి, పిల్లలు examination కు attend కాకముందు పేపర్ లీక్ అయితే, definite గా అది serious issue. దానిమీద అందరం కూడా concerned చేయాల్సిందే. ఒకవేళ అటువంటి incident జరిగుంటే, వాళ్ళెవ్వరూ డిమాండ్ చేయాల్సిన అవసరం లేదు. నేనే స్వయంగా రాజీనామా చేసి ఉండేవాడిని. (అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అయితే, ఇక్కడ జరిగిన ఒక incident, అది చిన్నదా, పెద్దదా అని కాకుండా, మా సీఎం గారు ఒక Mr.Perfect గా ఉండాలంటారు. Incident చిన్నది కావచ్చు, దానిమీద మీరు detailed గా enquiry చేయించండి. దానిలో ఎవరు involve అయ్యారు? దానిమీద ఎవరెవరికి బాధ్యత ఉంది? దానిలో involve అయినవారు ఏ స్థాయి వ్యక్తులైనా సరే వాళ్ళ మీద చర్య తీసుకోండని, ఆరోజు incident జరిగిన వెంటనే మాకు ఆదేశాలివ్వడం జరిగింది. అయితే, ఇక్కడ ముఖ్యంగా జగన్మోహన్‌రెడ్డిగారి గురించి చెప్పాలి. మామూలుగా ఆయన చెప్తూ ఉన్నారు, నా దగ్గర నివేదిక, నివేదిక, నివేదిక అని. ఇక్కడ ఒక విషయం అందరికీ కూడా అర్థం కావలసిందేమంటే, ఏదైతే, చిన్న incident వచ్చిందో, వచ్చిన తరువాత, ఆరోజు సాయంత్రం ఈirector of Government Exams, everyday examination అయిపోయిన తరువాత, ఈ డైరెక్టర్ ఒక రిపోర్టు తయారుచేసి మొత్తం అందరికీ పంపిస్తారు. దాంట్లోనే ఈ Director of Examinations స్వయంగా, any adverse situation in Districts, reported through... అని రాసిన దగ్గర ఛిజ్ఞ్నుటు గా చెప్పడం జరిగింది. One incident of paper appeared through WhatsApp is scrolled in one of the T.V. channels. The D.E.O., Nellore has informed that question paper was sent through WhatsApp from the centre number so and so, Narayana High School, Nellore. During the tele- conference, he has initiated disciplinary action against the Chief Superintendent, Department Officer and the investigator and enquiry is being caused into the matter and FIR is being filed. The detailed Report is awaited. అధ్యక్షా, ఇప్పుడు ఏదైతే రిపోర్టుందో, ఈ రిపోర్టు మా Director of Examinations ఇచ్చింది. ఇందులో గవర్నమెంటుకు గానీ, నాకు గానీ వేరే ఉద్దేశం ఉండుంటే, ఆ channel లో గానీ, లేదా WhatsApp లో గానీ ఏ స్కూల్‌లో అయ్యిందో వాళ్లు చెప్పలేదు. ఒక examination paper leak అయ్యిందని WhatsApp లో వాళ్ళు message పంపిస్తే, దానిని మా వాళ్ళు trace out చేసిన పద్ధతి కూడా చూడాలి అధ్యక్షా.

1.00 pm

ఇది WhatsApp లో వచ్చిన పేపర్ (పేపర్‌ను సభకు చూపిస్తూ) ఇందులో ఒక సైడ్‌లో "లావణ్య" అనే పేరు కన్పించింది. Invigilator గా "లావణ్య" అనే అమ్మాయి ఉన్న సెంటర్ అని అర్థమయిపోయింది. వెంటనే మావాళ్లు అలర్ట్ అయిపోయి ఈ "లావణ్య" అనే అమ్మాయి Invigilator గా ఎక్కడైనా ఉందా? ఉంటే ఏ సెంటర్‌లో ఉంది అని మొత్తం అడగడం మొదలుపెట్టాకా particular school వచ్చింది. ఆ స్కూల్ సెంటర్‌లో చిన్నగా సైడ్‌కు కొంతమంది విద్యార్థుల పేర్లు వచ్చాయి. ఆ పేర్లు "రమ్య" మొ.లగు పేర్లు వస్తే, ఆ పేర్లు గల విద్యార్థులు ఎక్కడున్నారని చూస్తే ఫలాన నారాయణ స్కూళ్లో, ఫలాన రూంలో అని trace out చేశారు. ఆ రూంలో ఎవరు ఇన్విజిలేటర్ ఉన్నారు, ఏమి అని పోలీసుల కంటే ఎంతో ఎఫెక్టివ్‌గా వెరిఫై చేసి, వెంటనే water boy ను అదుపులో తీసుకొని, అలాగే Invigilator ను suspend చేయడం జరిగింది. మొత్తం అందరిపై యాక్షన్ తీసుకున్నాం. వాళ్లు (ప్రతిపక్షంను ఉద్దేశించి) ఏమంటున్నారు 25వ తేదీన ఎగ్జామినేషన్ జరిగింది. అదేరోజు మా డీజి రిపోర్ట్ చేశారు. వెంటనే FIR చేశాం. District Collector కు చెప్పాం, Invigilator ను suspend చేశాం. ఎవరెవరు ఇందులో ఉన్నారో అందరిపై యాక్షన్ తీసుకోవడం జరిగింది. యాక్షన్ తీసుకోవడం మేము చేశాం, ప్రభుత్వం చేసింది. డిపార్ట్‌మెంట్ చేసింది. 25వ తేదీన పరీక్ష అయితే 26వ తేదీన పేపర్లో ఎలా వచ్చింది. 26వ తేదీన, 27వ తేదీన ఏమీ మాట్లాడలేదు. 28న వచ్చి వాళ్లు (ప్రతిపక్షంను ఉద్దేశించి) సభను స్టాల్ చేశారు.

ఈ సందర్భంలో ఇంకొకటి చెప్పాలి అధ్యక్షా. నిన్న ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఇది ఏదో బయట మాట్లాడింది కాదు సభలో చెప్పింది. కొన్ని కోట్లమంది ప్రజలు చూస్తున్నారు. లైవ్ ఉంది, రికార్డు కూడా ఉంది. వక్రీకరణ ఎలా ఉందంటే 'అవును.. లీకైంది' ('సాక్షి' న్యూస్‌పేపర్ కాపీ క్లిప్పింగ్ సభకు చూపిస్తూ) సీఎం గారు అవును లీకైందని ఒప్పుకున్నట్లుగా స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఎలా వక్రీకరిస్తున్నారంటే.. ఇది ఇంకొక స్టేట్‌మెంట్ '7,500 ప్రభుత్వ స్కూల్స్ మూసివేత' (న్యూస్‌పేపర్ కాపీని క్లిప్పింగ్ సభకు చూపిస్తూ) ఇందులో వాళ్లే చెప్పారు. ఇప్పటికే 1446 పాఠశాలలను రద్దు చేసింది. మరో ఏడాదికి 1500 పాఠశాలలను రద్దు చేస్తారు. ఈ రెండూ కలిపితే 7,500 అటా! ఇవి ఎలా ఉన్నాయంటే..

ఈ ఇన్సిడెంట్ జరిగిన వెంటనే WhatsApp లో మెసేజ్ వచ్చింది. మా వాళ్లు అలర్ట్ అయ్యారు., నేను మా సెక్రటరీ ద్వారా మా కమీషనర్ గారికి ఒక మెసేజ్ పెట్టాను. ఇది (కాపీని క్లిప్పింగ్ సభకు చూపిస్తూ) cell phone లో screen short copy 5.29 ని.లకు మెసేజ్‌ను మా కమీషనర్‌కు పంపించాం. ఆ screen short copy ని కూడా పంపిస్తామన్నాం, ఏ మెసేజ్ పంపిచాం, వాట్సప్‌లో ఎలా వచ్చింది, ఏమి వచ్చింది, దీనిపై strict గా enquiry చేయండి. దీనిలో ఎవరు involve అయినా యాక్షన్ తీసుకోండని నేను మెసేజ్ పంపిస్తే దానికి ఆమె 'Yes Sir' అని పంపిన మెసేజ్ ఇది screen short అధ్యక్షా.

ప్రభుత్వం ఎంత క్లియర్‌గా ఉందంటే నారాయణ స్కూల్ కావచ్చు, ఇంకో స్కూల్ కావచ్చు. ఇది వాళ్లు ఎస్టాబ్లిష్ చేయలేదు. ఫలాన స్కూళ్లో ఇన్సిడెంట్ అయ్యిందని మేము డిక్లేర్ చేశాం. కంప్లైంట్ మేము ఇచ్చాం. ఎఫ్ఐఆర్ మేము చేశాం. అలాగే District Collector కు చెప్పాం. ఇందులో ఇన్వాల్వ్ అయిన వారందరినీ సస్పెండ్ చేశాం. అంతేకాకుండా మిగతా దానిలో conspiracy code ఏమైనా ఉందా, నిజంగా కూడా ఆ Water Boy ఎందుకు చేయాల్సి వచ్చింది. దానిని ఎవరైనా probe చేశారా? ఆ Invigilator involvement ఏమైనా ఉందా? ఇవన్నీ కూడా ఎంక్వైరీ చేస్తున్నాం. అలాగే ఇది 'సాక్షి' పేపర్ రిపోర్టర్‌కు ఎలా వచ్చింది? అవన్నీ కూడా వెరిఫికేషన్‌లో, ఎంక్వైరీలో తెలుస్తాయి. తెలిస్తే వారిపై కచ్చితంగా యాక్షన్ తీసుకుంటాం.

ఇది first of its kind లాగా ఇంతవరకు ఎగ్జామినేషన్స్‌లో ఎప్పుడూ జరగనట్టుగా, ఇదే మొదటిసారి జరిగింది, దీనిపై సీబిఐ ఎంక్వైరీ జరపాలని అంటున్నారు. జగన్మోహన్‌రెడ్డిగారికి సీబిఐతో బాగా సాన్నిహిత్యం ఉంది. చిన్న దానికి, పెద్ద దానికి సీబిఐ.. సీబిఐ.. అంటున్నారు. 2005 Academic Year లో ముఖ్యమంత్రి గారు ఎవరో అందరికీ తెలుసు. ఆ సంవత్సరంలో405 కేసులు లీకేజీలు అని వారు (ప్రతిపక్షంను ఉద్దేశించి) చెబుతున్నారో, లీకేజీలు కూడా కాదు ఏ mal-practice or unfair...... ఈ క్రింది విధంగా ఉన్నాయి. 2006లో 254, 2007లో 245, 2008లో 207 వరుసగా.. 2016లో 74, ఈ సంవత్సరం ఇప్పటి వరకు 41 కేసులు అయ్యాయి. ఈరోజుతో ఎగ్జామ్స్ అయిపోతున్నాయి. అంటే ఇంత narrow down చూసుకుంటూ వస్తే, ఎక్కడా కూడా ఇన్సిడెంట్ జరగకుండా, ఇంత ఎఫెక్టివ్‌గా ప్రభుత్వం చేస్తూ ఉంటే...

(ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

దీనికి కూడా ముఖ్యమంత్రి గారు సంతృప్తి చెందడం లేదు. ఆ ఉన్న కేసు కూడా ఎందుకు కావాలి. Definite గా perfection రావాలి. జరగకుండా చూడాలి అని అంటున్నారు.

ఇంతేకాదు, ఇంకొకటి, ఇది (పేపర్‌ను సభకు చూపిస్తూ) 9 సంవత్సరాల క్రితం ఆంధ్రప్రదేశ్ జర్నలిజంలో ఒక నూతన అధ్యయనం అని చెప్పి 'సాక్షి' చానల్, టీవి, పేపర్ ప్రారంభోత్సవంలో జయప్రకాశ్ నారాయణ గారు ముఖ్య అతిథిగా వచ్చారు. అక్కడ ఆయన ఒక మాట చెప్పారు. 2,500 సంవత్సరాల క్రితం ఒక చైనీస్ సుప్రసిద్ధ తత్త్వవేత్త Confucius ఒక గొప్ప మాట చెప్పారట. అందులో చెప్పింది ఏమంటే superior man understands what is right, అక్కడే ఇంకో మాట చెప్పారు inferior man understands what will sell. ఇప్పుడు ఆయన (ప్రతిపక్షనాయకుడిని ఉద్దేశించి) superior man or inferior man అర్థం కావడం లేదు. ఒక మంచిది కాకుండా ఏదైతే బాగా అమ్ముద్దో దానిని inferior man ను understand చేసుకొని చెప్పారు. వాళ్ల పేపర్ inauguration లో చెప్పిన మాటలు. మీకు ఏమైనా ఉంటే, దానికి సంబంధించి చెప్పకుండా, ఏవో మాట్లాడుతుంటే, ఏమి చెప్పాలో నాకు అర్థం కావడం లేదు.

మొన్న ఒక ఇన్సిడెంట్ జరిగింది. ఒక Transport Officer మీద, మా ఎంపీ... ఏదో some గొడవ జరిగితే, ఇంతవరకు భారతదేశ చరిత్రలో, ఎక్కడైనా ఒక ఇన్సిడెంట్ జరిగిన తరవాత.., మళ్ళీ concerned, దానిపై ఆరోపణలు వచ్చిన ఎంపీలను, ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను నేరుగా ఆఫీసుకి పంపించి క్షమాపణ చెప్పిన సంఘటనలు ఉన్నాయా?

(వైఎస్సార్ పార్టీ సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

అటువంటి చరిత్ర మాదగ్గర ఉంటే, వీళ్లు మాట్లాడే దానిలో, గొడవ చేసే దానిలో అర్థం ఏముంది అధ్యక్షా.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

జగన్మోహన్ రెడ్డి గారికి, వైఎస్సార్ పార్టీ వాళ్లకు ఒకటే బాధ.

('లీకుల గురించి మాట్లాడమంటే ఖహానీలు చెబుతున్నారు' అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి అన్నారు)

మొన్న జరిగిన Local Body Elections లో కడపలో వారి సొంత బాబాయ్ గారు ఓడిపోయారు.

(ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఒక frustration లో ఈరోజు ఉన్నారు. దానిని కప్పిపుచ్చుకోవాలి.

('మంత్రి గారు సంబంధం లేని విషయాలు మాట్లాడుతున్నారు' అని ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

దాన్ని కప్పిపుచ్చుకోవాలంటే ఏవేవో విషయాలు సభకు తీసుకురావాలి.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

**మిస్టర్ స్పీకర్ః** దయచేసి వినండి.

***శ్రీ గంటా శ్రీనివాసరావుః*** ఈమధ్య నాకు వాట్సప్ గ్రూప్‌లో ఒక చిన్న మెసేజ్ వచ్చింది. తల్లి మాట వినకపోతే రాహుల్ గాంధీలాగా తయారవుతారట. అలాగే తండ్రి మాట వినకపోతే అఖిలేష్ యాదవ్ లాగ అవుతారట. అలాగే భర్త మాట వినకపోతే ఏదో పేరును చెప్పారు.. నేను చెప్పదలచుకోలేదు. అలాగే ఎవరి మాటా వినకపోతే జగన్మోహన్‌రెడ్డిలాగా తయారవుతారని మెసేజ్ వచ్చింది.

(ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

నేను మళ్లీ మళ్లీ ఒకటే చెబుతున్నాను.

(ఈ సందర్భంలో అధికార, విపక్షాల నడుమ వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి)

ఇందులో గానీ, ఏ చిన్న ఇన్సిడెంట్లో గానీ మా వాళ్ల బాధ్యత, ఇన్వాల్వ్‌మెంట్ ఉంటే ఎటువంటి యాక్షన్‌కైనా మేము సిద్ధంగా ఉన్నాం. జరిగిన ఇన్సిడెంట్ చిన్నది.

('అన్నీ అబద్ధాలు చెబుతున్నారు' అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు అన్నారు)

చిన్నదైనా, పెద్దదైనా భవిష్యత్తులో జరగడానికి వీలులేదు. కచ్చితంగా చర్యలు తీసుకుంటాం. ఇందులో ఎవరెవరు ఇన్వాల్వ్ అయి ఉన్నారో మొత్తం వివరాలు తీసుకుంటున్నాం.

('మూడు రోజుల తరువాత ఇప్పుడు ప్రిపేర్ అయి వచ్చారు' అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు అన్నారు)

ఇవన్నీ కూడా ప్రభుత్వం బయట పెట్టింది తప్ప, వాళ్లు (ప్రతిపక్షంను ఉద్దేశించి) పెట్టింది కాదు. వాళ్లు 'మా నివేదిక.., మా నివేదిక..,' అని అంటున్నారు. వాళ్లు ఇచ్చిన నివేదిక కాదు, ఇది మేము ఇచ్చిన నివేదిక. నారాయణ స్కూల్ పేరు బయట మేము చెప్పాం, ఆ స్కూల్‌లో జరిగిందని మేము చెప్పాం. ఇందులో ఏమీ భయపడాల్సింది లేదు. ప్రభుత్వం చాలా క్లియర్‌గా ఉంది, మేము దేనికైనా సిద్ధంగా ఉన్నాం.

**MR.SPEAKER :** Jagan Mohan Reddy garu.

(ఈ సందర్భంలో అధికార, విపక్షాల నడుమ వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి)

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల):** అధ్యక్షా, నిన్న ముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంట్ అయితేనేమి, ఈరోజు మంత్రి గారి స్టేట్‌మెంట్ అయితేనేమి, వీళ్ల మాటలు ఏవిధంగా చూసినా కూడా.. 9.30 ని.లకు పరీక్ష ప్రారంభమైతే దానికన్నా ఐదు నిమిషాల ముందే 9.25 ని.లకే నారాయణ స్కూల్‌కు సంబంధించిన ఉద్యోగి ఆ పేపర్‌ను ఫోటోలు తీసి వాట్సప్‌లో, Examination Centre లో పనిచేస్తున్న ఏ ఉద్యోగి అయినా, ఏ ఇన్విజిలేటర్ అయినా, పరీక్ష రాసేవారైనా, ఇంకొకరైనా cell phones are not allowed. అయినా కూడా 9.30 ని.లకు పరీక్ష ప్రారంభమవుతుంటే 9.25 ని.లకు అంటే ఐదు నిమిషాలు ముందే అదే నారాయణ కాలేజీకి సంబంధించిన ఉద్యోగి సెల్‌ఫోన్‌లో ఫోటోలు తీశారు.

(ఈ సందర్భంగా 'సాక్షి పేపర్‌కు పంపు' అని అధికారపక్ష సభ్యులు అన్నారు)

వం.1.10

సెల్‌ఫోన్‌లో తీసిన ఫొటోలను నారాయణ కాలేజీకి సంబంధించిన స్టాఫ్ ఇతరులకు పంపించి, వాళ్లు ఆన్సర్లు తయారు చేసి, దావాలంగా ఈ వాట్సప్ మెసేజ్‌లు వాళ్లు ఎక్కడెక్కడైతే ఉన్నారో, వాళ్లు అంతా కూడా ఆయా సెంటర్లలో

పరీక్షలు ఎక్కడెక్కడైతే రాస్తున్నారో, రాష్ట్ర వ్యాప్తంగా వాళ్లందరికీ కూడా చేరవేసి వాళ్లు పరీక్షలు రాయిస్తూ ఉంటే దానివల్ల నారాయణ కాలేజీలకి ర్యాంకులు వచ్చే పరిస్థితి ఉంటే ఇది మీకు అన్యాయంగా కన్పించడం లేదా? ఇది మీకు మోసంగా కన్పించడం లేదా అని నేను అడుగుతున్నాను. అధ్యక్షా, ఇక్కడ ఇంకొకటి కూడా చెప్పదలుచుకున్నాను. విషయాలు ఏదైతే బయటికి వచ్చాయని వీళ్లు చెబుతున్నారో, జరిగిన సంగతి గురించి మొన్నటి దాకా అసలు వీళ్లు ఒప్పుకోను కూడా ఒప్పుకోలేదు. ఇది మేము అసెంబ్లీలో ప్రస్తావించిన తరువాతనే, ఇది పెద్దది చేసిన తరువాతనే, ఈ రిపోర్టును మేము ఏరకంగా ఎప్పుడైతే చూపించడం మొదలు పెట్టామో, అప్పుడు ఈ Director of Government Exams (మైకు కట్ చేయబడింది)

(ఈ సందర్భంలో గౌరవ మంత్రివర్యులు శ్రీ గంటా శ్రీనివాసరావుగారు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరారు)

(ప్రతిపక్షనాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ నన్ను క్వశ్చన్ కంప్లీట్ చెయ్యనియ్యండి అని గౌరవ సభాపతిని కోరారు)

**మిస్టర్ స్పీకర్:** ప్లీజ్ wait చెయ్యండి. యెస్ మినిష్టరు గారు.

**శ్రీ గంటా శ్రీనివాసరావు:** అసెంబ్లీ సాక్షిగా అవాస్తవాలు మాట్లాడుతుంటే ఎలా? ఇది 25వ తేదీ రిపోర్టు.

(మా నాయకుడిని మాట్లాడనివ్వండి అని ప్రతిపక్షసభ్యుల నుండి అనడం వినిపించింది)

**మిస్టర్ స్పీకర్:** మాట్లాడతారు ఉండండి. ఒక్కనిమిషం. మాట్లాడతారు.

**శ్రీ గంటా శ్రీనివాసరావు:** 25వ తేదీ రిపోర్టులో క్లియర్‌గా Director of Government Examinationలో మొత్తం విషయాలతో మెన్షన్ చెయ్యడం జరిగింది. అదేరోజు జిల్లా కలెక్టర్‌కి, D.E. O. గార్కి మొత్తం ఆపరేట్ చేసి actions కూడా చెప్పడం జరిగింది. SP కి చెప్పి మొత్తం కంప్లైట్ F.I.R చేస్తే, 27వ తేదీన వాళ్లు FIR కాపీ ఇచ్చారు. ఆయన 25వ తేదీన raise చేస్తే, 25వ తేదీ రిపోర్టులో ఎలా రాస్తారు? మా D.G.Examination 27వ తేదీన FIR కాపీ ఎలా రిజిష్టర్ చేస్తారు. 26వ తేదీన కలెక్టరు తో DEO ఎలా చెబుతాడు. ఇవన్నీ వాళ్లు చెప్పలేదు. చెప్పనవసరం లేదు. మాకు బాధ్యత ఉంది. జరిగింది చిన్నదా, పెద్దదా కాదు. ఏ incident పట్ల కూడా ముఖ్యమంత్రిగారు దానిని allow చెయ్యడం లేదు. వెంటనే యాక్షన్ తీసుకోమన్నారు, దానిమీద వెంటనే చర్యలు తీసుకున్నాం. ఆల్‌రెడీ invigilator ని సస్పెండ్ చేశాము. Chief Superintendent ని రిలీవ్ చేశాము. మొత్తం ఏమేమి తీసుకుంది? ఏ ఇన్సిడెంట్ ఎలా అయ్యింది మొత్తం సి.ఎం.గారు chronological గా time and again చెప్పడం జరిగింది. ఇంత

చెప్పినా కూడా మళ్లీ ఎటువంటి దుష్ప్రచారం spread చేస్తున్నారంటే, సార్ ఏమిటి నిన్న జరిగిన ఎగ్జామినేషన్ రద్దు అవుతుందట కదా, 30వ తారీఖున ఎగ్జామినేషన్ జరగదట కదా అని, నిన్న కొంతమంది పేరెంట్స్ నాకు ఫోన్ చేశారు. అంటే ఇన్ని లక్షల మంది పిల్లలు అధ్యక్షా. స్టూడెంట్స్, వాళ్ల తల్లిదండ్రులు, వాళ్ల మనోభావాలు దెబ్బతినేవిధంగా issue ని డైవర్ట్ చెయ్యడం కాకపోతే 2006లో అప్పటి గవర్నమెంట్ ఎవరిదో తెలుసు.

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

కడపలో డిఎస్సీ ఎగ్జామినేషన్ – స్పెషల్ గ్రేడ్ టీచర్, దీంట్లో మొత్తం DEO లు, Deputy DEO లు involve అయ్యి పేపర్ లీక్ చేస్తే, ఆరోజు మాట్లాడలేదు అధ్యక్షా, వీళ్లు ఈరోజు చిన్న incident పట్ల గవర్నమెంట్ ఇంత సీరియస్‌గా రెస్పాండ్ అవుతూ ఉంటే దానిని రాజకీయం కోసం పెద్దది చేస్తున్నారు.

**మిస్టర్ స్పీకర్ః** జగన్మోహన్‌రెడ్డిగారు

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిః** అధ్యక్షా, ఈ daily status report ఏదైతే ఉందో, Director of Government of Exams ఏదైతే రాశారో, దాంట్లో very clear గా రాసిన మాటలు.

(ఎప్పుడు రాశారు, ఏ డేట్ రాశారు అని విద్యాశాఖామంత్రి శ్రీ గంటా శ్రీనివాసరావు అన్నారు)

వినండి సార్. వినండి. ఆయన very clear గా రాసిన రిపోర్టు. ఈ రిపోర్టు The District Educational Officer, Nellore has informed that the question paper was sent through Whats App, from the Centre No. 4328, Narayana High School, Nellore, during the teleconference. He has initiated disciplinary action against the Chief Superintendent, Department Officer, and Invigilator, and enquiry is being caused into the matter and FIR is being filed. నేను ఒకటే అడుగుతున్నాను. డిసిప్లేనరీ యాక్షన్ తీసుకున్నాం అని అన్నారు. FIR is being filed అన్నారు. వాట్సప్‌లో దావాలంగా ఇది అంతా కూడా, రాష్ట్ర వ్యాప్తంగా కూడా వ్యాపించింది అని అన్నప్పుడు మరి ఎందుకు పరీక్ష క్యాన్సిల్ చెయ్యలేదు. ఎందుకు మీరు.....

(అధికారపక్షసభ్యులచే అంతరాయం)

నేను ఒకటే అడుగుతున్నాను. నారాయణ కాలేజీకి సంబంధించిన యాజమాన్యం అక్కడ పనిచేస్తున్న వ్యక్తి ఎవరైతే ఉన్నారో, ఆ మెసేజ్ పంపించిన వ్యక్తి నారాయణ కాలేజ్ యాజమాన్యానికి సంబంధించిన వ్యక్తి. పరీక్ష మొదలు కాకముందు ఏకంగా వాట్సప్‌లో తీసి, వాళ్లకి సంబంధించిన వాళ్లందరికీ కూడా పంపించి, వాళ్ల దగ్గర నుంచి ఆన్సర్‌లు

తయారు చేసి, దానిని దావాలంగా distribute చేసి, వాళ్ల వాళ్ల స్టూడెంట్స్‌కి మాత్రమే పంపించుకునే కార్యక్రమం జరుగుతూ ఉంటే, ఇంత blated గా జరుగుతూ ఉంటే, నారాయణ స్కూల్స్ యాజమాన్యాన్ని ఎందుకు మీరు black list చెయ్యలేదు? ఎందుకు మీరు cancel చెయ్యలేదు అని నేను గట్టిగా అడుగుతున్నాను. (మైకు కట్ చేయబడింది)

(ప్రతిపక్షసభ్యులు షేమ్ షేమ్, సమాధానం చెప్పాలి అంటూ బల్లలు చరిచారు)

**MR.SPEAKER:** Yes, Please wait.

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

**శ్రీ గంటా శ్రీనివాసరావు:** అధ్యక్షా, జగన్మోహన్‌రెడ్డిగారు ఒకే ఒక్క ప్రశ్నకు సమాధానం చెప్పమనండి. ఏదైతే ఈ రిపోర్టు ఉందో, D.G.Examination ఇచ్చే Report, సాక్షి, లేకపోతే ఇంకొకటి, లేకపోతే జగన్మోహన్‌రెడ్డిగారు డిమాండ్ చెయ్యడం, అసెంబ్లీలో 25వ తేదీన స్టాల్ చేశారు. 25వ తేదీ సాయంత్రం ఇచ్చిన రిపోర్టులో మేము hide చెయ్యాలీ, protect చెయ్యాలీ, seal చెయ్యాలీ అని అనుకుంటే ఎందుకు ఇది mention చేస్తాం. మెన్షన్ చెయ్యడమే కాదు, సాయంత్రం ఇది మీడియాకి కూడా distribute చేశాం. (సభకు రిపోర్టుని చూపిస్తూ) వాళ్ల వ్యవహారం ఎలా ఉందంటే ఈ examination రద్దు కావాలి, మొత్తం ఒక approval రావాలి, గవర్నమెంట్‌కి చెడ్డపేరు రావాలి, దానికోసం ఏ extend కి అయినా మేము వెళ్తాం అన్నారు. సాక్షి రిపోర్టర్‌కి వచ్చింది. Let them tell సాక్షి రిపోర్టర్‌కి ఎవరు పంపించారు రిపోర్టు? సాక్షి రిపోర్టర్‌ని co-operate చెయ్యమనండి. మొత్తం investigate చేద్దాం. దాంట్లో ఎవరెవరు ఉన్నారో మొత్తం బయటికి తీద్దాం. నారాయణ ఉన్నా, శ్రీనివాసరావు ఉన్నా మొత్తం అందరి మీద యాక్షన్ తీసుకుందాం. మీరు co-operate చెయ్యకుండా మీరు blackmail చేస్తూ, రాజకీయం చేస్తూ ఎగ్జామ్ రద్దు చేయమంటారా? ఏవిధంగా అడుగుతారు రద్దు చెయ్యమని. ఏమి జరిగింది? ఎన్నిసార్లు ఎగ్జామ్ రద్దు చేశారు. 2004లో ఎన్నో ఇన్సిడెంట్‌లు అయ్యాయి. ఎగ్జామినేషన్‌లు రద్దు చేశారా? ఎక్కడన్నా malpractice లేకపోతే లీకేజీ దాని మీద మాట్లాడితే ఎలాగా?

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి:** అధ్యక్షా, నిజంగా ఆశ్చర్యంగా ఉంది. అసలు ఈ DEO అనే ఆయన 26న కంప్లైంట్ చేస్తే, FIR file చేసింది 28న. ఇదేDEO అనే ఆయన ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయాలు ఇంకొకటి ఏమిటంటే ఈ Director of Government Exams రిపోర్టు ఏదైతే ఇస్తున్నారో, నేను ఒకటే అడుగుతున్నాను. అధ్యక్షా, ఇది ఒక్క నెల్లూరులో ఒక్కచోటనే జరిగింది కాదు. అధ్యక్షా, ఇది నెల్లూరులో ఒక్కచోటే కాదు జరిగింది. ..(మైకు కట్ చేయబడింది)

(ప్రతిపక్షసభ్యులు నుండి మైకు సార్ అని అనడం వినిపించింది)

**మిస్టర్ స్పీకర్:** ఇస్తానండి. మాట్లాడుతున్నారు కదా. మాట్లాడనివ్వండి.

**శ్రీ గంటా శ్రీనివాసరావు:** వాస్తవాలు మాట్లాడుతుంటే.. ఇప్పుడు ఈ పేపర్లు ఎవరూ తారుమారు చెయ్యలేరు కదా. 27వ తేదీన concerned station officer, received అని సంతకం పెట్టింది. ఇంత అవాస్తవాలు మాట్లాడితే ఎలా సార్. 25న అని అంటున్నారు. 27న already received అని సతకం పెట్టారు కానీ 25న అని అంటారు.

(అధికార, ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి:** అధ్యక్షా, పద్ధతి ప్రకారం ఇది జరుగుతా ఉంది. నారాయణ కాలేజీలకి సంబంధించిన యాజమాన్యం సాక్షాత్తు మన మంత్రిగారిది. ఆయన గారి వియ్యంకుడు మన ఎడ్యుకేషన్ మినిష్టరు గారు.

(అధికారపక్షసభ్యులచే అంతరాయం)

అవునా, కాదా. ఉ.గం.9.30ని.లకు పరీక్ష స్టార్ట్ అవుతూ ఉంటే ఉ.గం.9.25ని.లకే వాట్సప్‌లో పంపించింది ఎవరు? ఆ ఫోన్ నెం. నారాయణ కాలేజ్ ఎంప్లాయ్‌ది కాదా? ఆ నారాయణ కాలేజ్ ఎంప్లాయ్ ఎవరైతే ఉన్నారో, ఆయన ఫోన్ నెం.ద్వారా ఆయన ఎవరెవరికి పంపించాడు అని నేను అడుగుతున్నాను. దాని మీద సి.బి.ఐ ఎంక్వైరీ వేస్తే అర్థమవుతుంది, తెలుస్తుంది. ఆయన ఎవరెవరికి పంపించాడు, ఎవడెవడికి తాను పంపిస్తే, ఆ నారాయణ కాలేజ్ స్టాఫ్ మిగిలిన వాళ్లంతా కూడా దానిని ఏరకంగా దానికి ఆన్సర్ రూపకంలో మార్చారు, ఆన్సర్ల రూపకంలో మార్చి నారాయణ కాలేజ్ స్టూడెంట్స్‌కి మాత్రమే ఏరకంగా అందజేసారో అనేది తెలుస్తుంది. సి.బి.ఐ ఎంక్వైరీ వెయ్యాల్సింది. ఒకపక్క evidence తో సహా దొరికిపోయిన పరిస్థితుల్లో, అసలు ఈ రకంగా Director of Exams అనే వ్యక్తి ఈ రకంగా లేఖ రాశాడు. ఈ రకంగా జరిగింది అని మేమంతట మేము ఎంక్వైరీ చేసి, మేమంతట మేమే అసెంబ్లీకి తీసుకువచ్చి, మేమంతట మేమే చూపిస్తే, తప్ప కనీసం గవర్నమెంట్ acknowledge కూడా చెయ్యలేదు. ఇంతవరకూ పేపర్ లీక్ అయ్యింది అన్న విషయం కనీసం acknowledge కూడా చెయ్యలేదు. వీళ్లు acknowledge ఎప్పుడు చేశారు అధ్యక్షా, ఈ ఇష్యూ పెద్దది అయిన తరువాత మేము అసెంబ్లీలో ఎప్పుడైతే ఇది అంతా చూపించడం మొదలుపెట్టామో ఆరోజు ఇవన్నీ కూడా పేపర్లో accept చెయ్యక తప్పలేదు.

ఇంకొకటి అధ్యక్షా, వీళ్లు చెప్తున్నది ఈ రకంగా పోలీసు కేసులు ఇవన్నీ ఎట్లా జరిగాయి? చంద్రబాబునాయుడుగారు మాట్లాడుతూ తనంతట తానే అన్న మాటలేమిటి. ఉ.గం.9.25ని.లకు పేపర్ బయటికి పోతే...., సాక్షి గురించి వీళ్లంతా మాట్లాడతారు. వీళ్లు చెప్పే మాటలు వింటూ ఉంటే ఆశ్చర్యమనిపిస్తుంది.

కారణమేమిటంటే సాక్షికి చంద్రబాబునాయుడిగారి మాటల్లోనుంచే ఉ.గం.9.25ని.లకు పేపర్ పోతే ఉ.గం.10.35ని.లకు సాక్షి రిపోర్టరు DEO కు ఇదే పేపర్ పంపించి వాట్సప్‌లో ఈమాదిరిగా పేపర్ బయటికి వస్తూ ఉంది. దయచేసి యాక్షన్ తీసుకోమని చెప్పి ఒక మంచి సిటిజెన్‌గా, ఒక మంచి వ్యక్తిగా సాక్షి రిపోర్టర్ అధికారులకు inform చేసింది.

**1.20pm**

సాక్షి అను రిపోర్టరు అధికారులకు whistle Blower గా తను inform చేసినందుకు, తనకు ఇంకా commendation చేస్తూ, తనకు ఇంకా మంచి అవార్డు ఇవాల్సిందిపోయి, whistle Blower గా చేసినందుకు అదే సాక్షి విలేఖరి తప్పు చేసినట్టుగా, అది బయటపెట్టిన వాణ్ణి తీసుకుపోయి, ఆయన మీద అభాండాలు వేయడం.

(ఆ సందర్భంలో అధికార పక్ష సభ్యుల నుంచి శ్రీ కూన రవికుమార్ మైకు ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

9గంటల 25 నిమిషాలకు పేపర్ పోయింది సార్.. (మైకు కట్ చేయబడింది)

**మిస్టర్ స్పీకర్ :** ప్లీజ్ .., రవికుమార్ గారూ.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులచే అభ్యంతరాలు వ్యక్తం చేయబడ్డాయి)

**శ్రీ కూన రవికుమార్:** అధ్యక్షా, జగన్మోహన్‌రెడ్డిగారి... (మైకు కట్ చేయబడింది)

(ప్రతిపక్ష పార్టీ సభ్యులు శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి 'కంప్లీట్ చేయనియ్యండి సార్' అని అన్నారు)

**శ్రీ గంటాశ్రీనివాసరావు:** అధ్యక్షా, ఆయన 28న హౌస్‌లో గొడవ చేసిన తరువాత బయట పెట్టామని అంటున్నారు. ఇది ఎంత అవాస్తవమో చూడండి. ఎందుకంటే, Director of Government Examinations... సాయంత్రం ప్రెస్‌కి కూడా మేము రిలీజ్ చేశాం. Everyday evening examination అయిన తరువాత ప్రెస్‌కి రిలీజ్ చేస్తున్నాం. Same 25న ఎప్పుడైతే exam అయ్యిందో, same press కి రిలీజ్ చేశాం. ఆయన investigation ఏమిటి? ఆయన బయట పెట్టింది ఏమిటి దీంట్లో? మేము గవర్నమెంటు..., Director of Government Examinations మొత్తం రిపోర్టు రాసి బయట చెప్పాం. దానికి ఆయన investigation చేసి బయట పెట్టింది ఏమిటి? సి.ఎం. గారు మాట్లాడినది హౌస్‌లో రికార్డు అయింది కదా. సి.ఎం.గారు పేపర్ లీక్ అయిందని ఒప్పుకున్నారా అధ్యక్షా? రామునితోక పివరుండు లాగా.., ఆ విధంగా పేపర్ లీకేజ్ అయిందని హెడ్డింగ్ పెట్టి మొత్తం miss guide చేస్తారు అధ్యక్షా..

**శ్రీ వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి :** అధ్యక్షా, మరి ముఖ్యమంత్రిగారు ఒప్పుకున్నారని చెబుతూ ఉన్నప్పుడు మరి ఎందుకు యాక్షన్ తీసుకోవడం లేదు. మీరు చిన్న చిన్న ప్రాణాల మీద యాక్షన్ తీసుకోవడం ఏంటి సార్? అటెండర్ల మీదనో, చిన్న చిన్న invigilators మీదనో, వీళ్ల మీద ఎందుకు యాక్షన్ తీసుకోవడం మీరు? తప్పు

జరిగింది, లీక్ అయిందని మీరు ఒప్పుకుంటున్నప్పుడు, మంత్రులను ఎందుకు కొనసాగిస్తున్నారు? ఆ నారాయణ కాలేజి అన్నది ఎవరిది? మీ మంత్రిది కాదా? అదే రకంగా మీ ఎడ్యుకేషన్ మినిస్టర్ ఆయన వియ్యంకుడు కాదా? మీ interest ఏదీ లేకపోతే వాళ్లను మంత్రి పదవుల్లో ఎందుకు కొనసాగిస్తున్నారు? మీ interactions ఉన్నాయి కాబట్టే, వాళ్లను మంత్రిపదవుల్లో కొనసాగిస్తున్నారు. మీ interest లేకపోతే ఎందుకు కొనసాగిస్తున్నారని సూటిగా అడుగుతున్నాను. ఇంకొకటి అధ్యక్షా, ఇది ఒక్క నారాయణ స్కూల్‌లో మాత్రమే జరిగింది కాదు. నారాయణ సిబ్బంది అన్నది ఏ స్థాయిలో పనిచేస్తున్నారంటే దానికి ఇంకొక నిదర్శనం. తొలిరోజు 17వ తేదీన పేపర్ –1 తెలుగు ప్రశ్నాపత్రం, అనంతపురం జిల్లా మడకశిరలోని ZP High School నుంచి వాట్సాప్ ద్వారా బయటకు వచ్చింది. ఈ ప్రశ్నాపత్రం బయటకు రావడానికి కారకుడిగా హిందూపురం పట్టణంలోని నారాయణ పాఠశాలకు చెందిన ముత్యాలును పోలీసులు అదుపులోకి తీసుకొని, తరువాత వదిలిపెట్టేశారు.

(ఆ సందర్భంలో ప్రతిపక్ష పార్టీ సభ్యుల నుంచి షేం, షేం అన్నారు)

అధ్యక్షా, అదే ముత్యాలకు సంబంధించి హిందూపురం పోలీస్‌స్టేషన్‌కు తనను అదుపులోనికి తీసుకొని (రెండు క్లిప్పింగ్‌లు సభకు చూపిస్తు) ఒక ఫోటో సభకు చూపిస్తూ, ఇది హిందూపురం పోలీసు స్టేషన్, ఇది ముత్యాల గారిని పోలీసులు అదుపులోకి తీసుకున్న తరువాత వదిలివేసిన పరిస్థితి.

(ఆ సందర్భంలో ప్రతిపక్ష పార్టీ సభ్యుల నుంచి షేం, షేం అన్నారు)

ఈయన కూడా నారాయణకాలేజీకి సంబంధించిన ఎంప్లాయ్. అంటే ఏ లెవల్‌లో వీళ్లవి జరుగుతున్నాయో, స్కాములు అని చెప్పడానికి ఇంతకంటే వేరే నిదర్శనాలు లేవు. అధ్యక్షా, ఒక పద్ధతి ప్రకారం ర్యాంకులు సంపాదించుకునే వాళ్లు కష్టపడి, చదివి, ర్యాంకులు రావాలని ఆరాటపడతారు.

(ఆ సమయంలో అధికార పక్ష సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)

కానీ, ఇక్కడ మాత్రం, నారాయణ కాలేజీలో చదివితే, నారాయణ కాలేజీలకు ఫీజులు కడితే, నారాయణ కాలేజీలకు లక్షల లక్షలు ఫీజులు కడితే మాత్రమే ర్యాంకులు వస్తాయి. మిగిలిన వాళ్లు ఎంత కష్టపడినా ర్యాంకులు రావు అని చెప్పి డైరెక్టుగా ప్రభుత్వమే దగ్గర ఉండి సపోర్ట్ చేస్తూ ఉంటే, లీక్ అయిందని ఒప్పుకుంటున్నారు.

(ఆ సందర్భంలో ప్రతిపక్ష పార్టీ సభ్యుల నుంచి షేం, షేం అన్నారు)

లీక్ అయిందని ఒప్పుకుంటున్నప్పుడు యాక్షన్ ఎవరిమీద తీసుకుంటున్నారు? అధ్యక్షా. వీళ్లు యాక్షన్ తీసుకునేది ఎవరిమీద అధ్యక్షా, అటెండర్ బాయ్‌ల మీద, invigilators మీద తీసుకుంటున్నారు. యాక్షన్ తీసుకోవల్సింది ఎవరి మీద? మంత్రులను పంపించి..., బర్తరఫ్ చేయాలి. ఆ మంత్రిని బర్తరఫ్ చేయాలి. ఎడ్యుకేషన్ మినిస్టర్, ఆయన వియ్యంకుడిగా ఉండి సపోర్ట్ చేసినందుకు ఈయనా పోవాలి. రెండు వేల ఆరు నుంచి రెండు వేల.... (మైకు కట్ చేయబడింది)

(ఆ సందర్భంలో ప్రతిపక్ష పార్టీ సభ్యుల నుంచి షేం, షేం అన్నారు)

(ఆ సందర్భంలో అధికార పక్ష సభ్యులలో శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి వారి స్థానం నుంచి లేచి గౌరవ సభాపతిని మైకు ఇవ్వమని కోరారు)

(ఆ సందర్భంలో శ్రీ గంటా శ్రీనివాసరావుగారు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

**మిస్టర్ స్పీకర్:** ఎస్... శ్రీనివాసరావుగారూ.

**శ్రీ గంటా శ్రీనివాసరావు:** అధ్యక్షా, గవర్నమెంటు ఒప్పుకోలేదు. దానిని పదే పదే పదే ఎందుకు లీక్ అంటాడాయన. ఆయనకు లీక్ కావాలని కోరిక. ఇక్కడ ఎక్కడా పేపర్లు లీక్ కాలేదు. పేపర్ లీకేజ్ లేదు. అంత క్లియర్‌గా, దాన్ని స్పష్టంగా చెప్పినా కూడా అనవసరంగా లీకులని, ఆయన కోరుకుంటున్నాడు.

(ఆ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి వారి స్థానంలో నిలబడి "నారాయణ విద్యాసంస్థలను ban చెయ్యాలి" అని అన్నారు)

**శ్రీ వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి:** అధ్యక్షా, ఇంతకుముందు గతంలో ఇలాంటి సంఘటనలు జరిగితే అప్పట్లో ముద్దుకృష్ణమనాయుడు గారు రిజైన్ చేసిన ఘటన కూడా చూశాం. వేరే రాష్ట్రాల్లో ఇదేమాదిరిగా జరిగితే.. ముఖ్యమంత్రులు రాజీనామా చేసిన పరిస్థితులు చూశాం. ఇవాళ ఇక్కడేమి జరుగుతుంది. సెల్‌ఫోన్లలో వాట్సాప్‌ల ద్వారా ఏకంగా examination కన్నా ముందు ఫోటోలు తీసి వాళ్ల వాళ్ల స్టాఫ్‌లకు పంపించి వాట్సాప్ ద్వారా దానిని rotate చేసి వాళ్ల స్టాఫ్ వాటి ఆన్సర్లు తయారుచేసి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వాళ్ల పిల్లలకు మాత్రమే వాళ్లకు అందేటట్లుగా చేస్తూ ఉంటే, ఇంత పెద్ద స్కాం జరుగుతుంటే, సిబిఐ ద్వారా ఎంక్వైరి చేయాల్సిన కేసు పూర్తిగా ఉంటే, సిబిఐ చేత ఎంక్వైరీ చేయించకపోవడం, పైగా దానిని defend చేసుకుంటూ, ఇదేదో చాలా చిన్న incident , చాలా చిన్న కేసు అని కొట్టేస్తూ ఉన్న పరిస్థితి చూస్తూ ఉంటే నాకు ఆశ్చర్యంగా ఉంది.

**మిస్టర్ స్పీకర్:** ఓకే..

**శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి:** అధ్యక్షా, ఏరకంగా ఇది justified.. (మైకు కట్ చేయబడింది)

(ఆ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు మైకు సార్ అని అన్నారు)

(ఆ సందర్భంలో శ్రీ గంటా శ్రీనివాసరావుగారు వారి స్థానంలో నిలబడి మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

**మిస్టర్ స్పీకర్:** ఎస్..

**శ్రీ గంటా శ్రీనివాసరావు:** అధ్యక్షా ఎందుకంటే, ఇవి అన్నీ కూడా ఒక రికార్డు ప్రకారం ఉన్న మొత్తం సమాచారం ఇది. 2004 నుంచి 2015 వరకు ఎన్నిసార్లు.., ఏవిధంగా.., అడగండి. తరువాత లీకేజ్ కాదు అని చెప్పిన తరువాత కూడా ప్రతీసారి కూడా లీకేజ్, లీకేజ్ అని ఆ పిల్లల మనోభావాలు దెబ్బతీయవద్దు. ఎందుకంటే, వాళ్లు కష్టపడి examinations రాశారు. రాసిన తరువాత దానిని ఏదో విధంగా frustration క్రియేట్ చేస్తున్నారు.

(ఆ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి వారి స్థానంలో నిలబడి "మంత్రిగారు మీరు రాజీనామా చేస్తారా"? "మీరు నైతిక బాధ్యత తీసుకుంటారా" అని అన్నారు)

ఇప్పుడు ఏదైతే పిల్లలు లోపలికి వెళ్లిపోయారో, ఇప్పుడు ఆయన చెబుతున్నాడో, సాక్షి విలేఖరికి వచ్చిందని చెబుతున్నారు. ఆయనకు ఎన్ని గంటలకు వచ్చిందో చెప్పమనండి. వచ్చిన తరువాత దానిని స్టూడెంట్స్‌కు ఎలా చేరవేస్తారు.

**శ్రీ వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి:** అధ్యక్షా, ఈ మొత్తం వ్యవహారంలో సాక్షాత్తుగా అడ్డగోలుగా దొరికిపోయినప్పటికీ ఏమిటేమిటో చెప్పి తప్పించుకునే కార్యక్రమాలు చేస్తున్నారు. ఇదేవిషయంలో చంద్రబాబునాయుడుగారి నోట్లో నుంచి కూడా చాలా కష్టపడి మంత్రులను కాపాడే ప్రయత్నంలో భాగంగా చంద్రబాబునాయుడుగారి నోట్లో నుంచి దొర్లిన తప్పులు చెబుతాను. నిన్న చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ... చంద్రబాబునాయుడుగారి నోట్లో నుంచి ఆయన సెల్‌ఫోన్ నెంబర్ ఒకటి చెప్పాడు 9885646986 అది ఎంత ఆశ్చర్యంగా ఉందంటే, ఆ వాటర్ బాయ్ ఎవరైతే ఉన్నారో అతని సెల్‌ఫోన్ చెప్పడు. సాక్షి విలేఖరి పది ముప్పైఐదుకు చెప్పిన ఆ సెల్‌ఫోన్ నెంబర్ మాత్రం చెప్తాడు.

(ఆ సందర్భంలో ప్రతిపక్ష పార్టీ సభ్యుల నుంచి షేం, షేం అన్నారు)

ఇంకొకటి, ఇది చంద్రబాబునాయుడుగారు మాట్లాడిన ఽ్యఙఽ్ౖఙ నిన్న చంద్రబాబునాయుడుగారు మాట్లాడిన స్పీచ్ కాపీని మీ దగ్గర నుంచి తీసుకొని చదువుతున్నాను. These are all the extracts from Chandrababu Naidu gari day before Yesterday's speech. Sorry sir. ఇక్కడ చంద్రబాబునాయుడుగారు ఒక లైన్‌లో invigilator నారాయణ హైస్కూల్, ధనలక్ష్మిపురం, అని తెలిసిందని చెప్పి అంటాడు. మళ్లీ చంద్రబాబునాయుడుగారు పది లైన్ల తరువాత ఆ స్కూల్ నారాయణదే కాదని అంటాడు. ఆశ్చర్యం అధ్యక్షా.. (సభలో ప్రతిపక్ష సభ్యులు నవ్వులు) ఆయన అన్న మాటలు నేను చెబుతున్నాను. వేరే మాటలు అనడం లేదు. కానీ, ఆ స్కూల్‌లో నారాయణకి చెందిన ఫ్యాన్‌లు, గీనులు ఉండొచ్చట.

**మిస్టర్ స్పీకర్:** ఓకే.

**శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డిః** అధ్యక్షా, చంద్రబాబునాయుడు గారు అన్న మాటలు... (మైకు కట్ చేయబడింది)

**శ్రీ గంటా శ్రీనివాసరావుః** అధ్యక్షా, ఆ స్కూల్ నారాయణ స్కూల్ కాదని చెప్పలేదు. జంబ్లింగ్ సిస్టమ్‌లో అందులో నారాయణ పిల్లలు లేరని చెప్పారు తప్ప. చెప్పింది మా డిపార్ట్‌మెంట్ అధ్యక్షా. ఎందుకు ఇలా అవాస్తవాలు మాట్లాడతారు.

**మిస్టర్ స్పీకర్ ః** లీడర్ అఫ్ ది హౌస్.

**శ్రీ నారా చంద్రబాబునాయుడు (కుప్పం)ః** అధ్యక్షా, మొట్టమొదటిసారిగా...నెం.1, ఎవరినీ కాపాడవలసిన అవసరం నాకు లేదు. (అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు) నెం.2, దొంగ లెక్కలు రాసి అడ్డంగా పట్టుబడిన సందర్భం కూడా నా జీవితంలో ఎప్పుడూ కూడా లేదు. ఎవరు తప్పు చేసినా ఖండించడమే కాకుండా ఇలాంటి దొంగలను పట్టించే బాధ్యత కూడా నేను తీసుకున్నాను. అంతేకానీ, ఇష్ట ప్రకారం మాట్లాడటం మంచిది కాదు. అధ్యక్షా, ఈ ఇష్యూలో ఏమి జరిగింది? నిన్న నేను ఒక రిపోర్టు చెబుతూ, ఇదే హౌస్‌లో వీళ్లకు చిత్తశుద్ధి ఉంటే నిన్న ఉండాలి. ఎందుకు లేరు మీరు? Hours together గొడవ చేసి..., అసలు నేను ఇక్కడకు వచ్చి కూర్చొని ఈ ఇష్యూలో కూడా స్పష్టత ఇవ్వాలి. రాష్ట్రంలో ఉండే స్టూడెంట్స్ ఎవరికీ కూడా అనుమానం రాకూడదనే ఉద్దేశంతో నిన్న నేను ఇక్కడకు వచ్చి మొత్తం చెప్పాలని కూర్చొంటే, మీకు flight time అయిపోయిందని ఎవరికీ చెప్పకుండా పారిపోయారు మీరు. (అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

**వం.1.30**

వారు నా గురించి మాట్లాడుతున్నారు. ఏదైనా మాట్లాడేటప్పుడు వాస్తవాలు దృష్టిలో పెట్టుకొని మాట్లాడాలి. వారు గుర్తు పెట్టుకోవలసినది ఒకటుంది. ఈ వ్యవహారంపై నేను మొన్న సభలోనే వాస్తవాలన్నీ సభ దృష్టికి, సభ ద్వారా ప్రజల దృష్టికి తీసుకొచ్చాను. ఇపుడు మొత్తం రిపోర్టు వచ్చింది. నెల్లూరు జిల్లా విద్యాశాఖాధికారి పాఠశాల విద్యా కమీషనర్‌కు రిపోర్టు పంపించారు. ఆ సంఘటన 25వ తేదీన జరిగితే 26వ తేదీన జిల్లా విద్యాశాఖాధికారి పాఠశాల విద్యా కమీషనర్‌కు రిపోర్టు పంపించారు. దానితోబాటు 25వ తేదీన ప్రెస్ రిలీజ్ కూడా చేశారు. ఆరోజు సాయంత్రమే ప్రెస్ రిలీజ్ కూడా చదివి వినిపించాను. The District Educational Officer received a photo copy of the General Science Paper-1 through WhatsApp from mobile number-9885646986 which belongs to Sakshi TV reporter by name Amar. By that time i.e., 10.25a.m., the District Educational Officer, SPSR Nellore District was visiting Z.P High school, Vavilla. Therefore, immediately the matter was already brought to the notice of the Commissioner of School Education A.P, Amaravathi, Director, Examinations, Government of A.P Hyderabad and as well as to the District Collector over phone. When the Photo copy images of the General Science Paper-1 (English medium) were observed closely, it was noticed that signature likely to be in name and style of T.Lava was there on the edges of the image and some names of the students were also found which were on the attendance sheet. పేరు చూసిన తరవాత, విద్యార్థుల

పేర్లు కూడా చూసిన తరవాత జిల్లా విద్యాశాఖాధికారి వెంటనే యాక్షన్ తీసుకున్నారు. అవి నారాయణ స్కూలా, ఏ స్కూలా అని వారు పంపలేదు. జగన్మోహన్‌రెడ్డిగారి స్కూలు అని గానీ, ఫలానా వారి స్కూలు అని చెప్పలేదు. ఆ సమాచారం ప్రభుత్వం ఇచ్చింది. మా అధికారులే చేశారని నేను గర్వంగా చెబుతున్నాను. నారాయణ సంస్థలు కావచ్చు, శ్రీచైతన్య సంస్థలు కావచ్చు, జగన్మోహన్‌రెడ్డి సంస్థలు కావచ్చు. ఎవరి స్కూలు అయినా సరే, వారు ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే వారిని తప్పకుండా శిక్షిస్తాం. Then the names of the invigilators were verified with office records as a result of which it was presumed that one invigilator by name Smt. Lavanya is discharging her duties as an invigilator at Narayana High School, Dhanalaxmi Puram, Nellore. By coming to a primary level conclusion, the flying squad members, Nageshwara Rao, Assistant Director and P. Chenchureddy, Head Master are instructed to visit Narayana High School, Dhanalaxmi Puram, Nellore and ascertain whether the following students are appearing for the examination in the centre on 25th March, 2017. They are Anudeepika, Aravind, Sreedhar, Kamaleshkumar, Harika, Ramya. Accordingly the flying squad members visited the said examination centre and submitted a Report to the reference second cited in which they have confirmed that the above students are appearing for examination on 25th March, 2017 in room No.7 from the said examination centre, i.e. Narayana High School, Dhanalaxmi Puram, Nellore. Subsequently, the State level observer also visited the centre on 25th March, 2017 and obtained statements in writing from the Chief Superintendent, departmental officer and the invigilator of the examination centre. It was noticed that the invigilators who are all dealing with the subject, General Science were also relieved from the examination duty. All the invigilators stated that the examination in the said centre are being conducted on smooth lines. Meanwhile, the District Educational Officer immediately returned from Z.P High School, Vavilla and met the District Collector who was in the office of the District Educational officer and discussed about the issue of obtaining permission from the District Collector. I went to Narayana School, Dhanalaxmi Puram, Nellore. In the examination centre, totally 429 number of students are allotted to write the examination and the following staff are drafted in connection with the conduct of SSC Public Examination, March 2017 at Narayana High School, Dhanalaxmi Puram, Nellore to discharge duties of the post mentioned against their names. ఇందులో మీరు చూస్తే చెన్నపల్లిపాలెం జిల్లాపరిషత్ హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులును సూపరింటెండెంట్‌గా నియమించారు. గుడ్డ కాల్చి మొఖాన వేసి పారిపోవడం కాదని ముందుగా వారందరూ అర్థం చేసుకోవాలి. వారు కూడా సబ్జెక్టును అర్థం చేసుకొని మాట్లాడితే ప్రజలలో గుర్తింపు వస్తుంది తప్ప, మమ్మల్ని నిందించాలని వారి ఇష్టప్రకారం మాట్లాడడం కరెక్ట్ కాదు. ఈ రిపోర్టును ప్రభుత్వాధికారులే ఇచ్చారు. కానీ ప్రభుత్వాధికారులు చర్యలు తీసుకున్న రిపోర్టును తీసుకొచ్చి చర్యలు తీసుకోలేదని చెప్పడానికి వారు ప్రయత్నం చేస్తున్నారు. అది వారికి బాగా అలవాటైంది. అందుకే వాస్తవాలు చెబుతున్నాను, ప్రజలు కూడా వాస్తవాలు తెలుసుకోవాల్సిన అవసరముంది. శ్రీ కె. శ్రీనివాసులు, హెడ్‌మాస్టర్, జిల్లాపరిషత్ హైస్కూలు ్ఫ్ సూపరింటెండెంట్‌గా ఉన్నారు. శ్రీమతి శబిషా తాజ్, ఎస్ఏసిఎస్, జిహెచ్ఎస్, కొవ్వూరు కూడా డిపార్ట్‌మెంటల్ ఆఫీసరే. చంద్రశేఖర్, మోహనరావు, ప్రసాద్, రామకృష్ణారావు, చెంచయ్య, లావణ్య, పవన్, శ్రీనివాసులు, కిరణ్మయి, కృష్ణసుధ, చంద్రశేఖర్, మహేశ్, వర్మ. ఈ 13 మంది ఇన్విజిలేటర్లుగా ఉన్నారు. వీరంతా నారాయణ స్కూల్‌కు చెందినవారు కాదు. వారందరూ కూడా వివిధ పాఠశాలలనుంచి వచ్చిన ప్రభుత్వ ఉపాధ్యాయులే అన్న విషయం ఈ పెద్దమనుషులు గుర్తుపెట్టుకోవాలి. ఈ రాష్ట్రంలో వార్షిక పరీక్షలలో జంబ్లింగ్ విధానాన్ని మా ప్రభుత్వమే ప్రవేశపెట్టింది. అపుడు నాపై చాలామంది వత్తిడి తీసుకొచ్చారు. అపుడు విద్యాశాఖమంత్రిగారిని మనం చేయాలనుకున్న విధానం కరెక్టేనా అని నేను అడిగాను. మంత్రిగారు కరెక్టే అని చెప్పారు. అందుకని ఆ తరవాత పరీక్షలలో జంబ్లింగ్ విధానానికి శ్రీకారం చుట్టాం. ఒక

పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అదే పాఠశాలలో పరీక్షలు రాయడానికి వీలులేదు. జంబ్లింగ్ విధానంలో ఒక పాఠశాల విద్యార్థులు ఇతర పాఠశాలల్లో, అదే విధంగా మరో పాఠశాల విద్యార్థులు ఇతర పాఠశాలలో పరీక్షలు రాస్తారు. అదే విధంగా ఇన్విజిలేటర్లు కూడా ఒక పాఠశాలకు చెందినవారు వివిధ పాఠశాలలకు వెళతారు. నారాయణ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు కూడా ఇతర పాఠశాలలకు ఇన్విజిలేటర్లుగా వెళతారు. ప్రభుత్వ పాఠశాలలో తగినంత మంది ఉపాధ్యాయులు లేరు కాబట్టి ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు కూడా వివిధ పాఠశాలలో ఇన్విజిలేటర్లుగా వెళతారు. The District Educational Officer, Nellore enquired with the Chief Superintendent Departmental Officer and more particularly Mahesh who is discharging duties as invigilator in room no.7 on 25th March, 2017. ఆ విధంగా ఇన్విజిలేటర్‌గా విధులు నిర్వహిస్తున్న మహేశ్‌ను జిల్లా విద్యాశాఖాధికారి మొదటనే అడిగారు. ఎన్ని గంటలకు పేపర్ ఇచ్చారని అడిగితే నేను ఉ.9.20 గంటలకు ఇచ్చానని, అపుడు వాటర్ బాయ్‌గా ఉన్న ప్రవీణ్ అనే అతను ఫోటో తీసి వాట్సప్‌లో పంపిస్తున్నట్లు చూసి అడుగగా, అతను వెంటనే అక్కడనుంచి వెళ్లిపోయాడని ముందుగా చెప్పారు. ఆ తరవాత నీవు ఎపుడు రిపోర్టు చేశావని గుచ్చి గుచ్చి ప్రశ్నించగా ముందు మాత్రం పంపించానని, రెండోసారి గట్టిగా అడిగితే ఇంతకు మునుపే పంపించానని కన్‌ఫర్మ్ చేశాడు. ఆ విషయం కూడా వారు పంపించిన రిపోర్టులో చాలా స్పష్టంగా ఉంది. అదే విధంగా ఇవన్నీ జరిగిన తరవాత మరోపక్క చూస్తే in accordance with the instructions issued by the District Collector and in view of the material available, the concerned invigilator, Mahesh, Language Pandit, Z.P.High School, Eduru, who is an invigilator in Room No.7 అతన్ని వెంటనే సర్వీసు నుంచి టెర్మినేట్ చేసి అక్కడి నుంచి మార్చేశారు.

**1.40 pm**

అదే మాదిరిగా, ఎవరైతే నారాయణ హైస్కూలులో మొత్తం డ్యూటీలో ఉన్నారో వాళ్లందర్నీ reshuffle చేశారు. ఫోన్ల గురించి వీళ్లు అడుగుతున్నారు. The mobile phone which belongs to Mahesh Invigilator and Praveen Water Boy, who were also seized under proper certification. సర్టిఫికేషన్ తీసుకుని అవి కూడా సీజ్ చేశారు. సాక్షి నెంబరే కాదు, మహేష్ నెంబరు చూస్తే మీరిచ్చిన కాగితంలోని రిపోర్టులో ఉంది. మహేష్ నెంబరు 9985673545, కావాలంటే సిమ్ నెంబరు కూడా ఉంది. రానుకోండి. సిమ్ నెం.89914903040988 9686H/2. రెండోది కూడా సోనీ ఎక్స్‌పీరియా మోడల్ 02105. ఆ వాటర్ బాయ్ ప్రవీణ్ నెం. 9700605760. సిమ్ నెంబరు చెబుతాను కావాలంటే రానుకోండి. సిమ్ నెం.89918540700006384549 and another sim No.H2WO 1311 operating with Samsung Model SMJ 200 G/DD.

అధ్యక్షా, నెంబర్లు దాచిపెట్టుకోవడం, లెక్కలు దాచిపెట్టుకోవడం వీళ్లకు అలవాటు. ఈ ప్రభుత్వానికి అవసరం లేదు. ఈ రిపోర్టులో నేను చాలా స్పష్టంగా చెబితే నెంబర్లు దాచిపెట్టానని అబద్ధాలు మాట్లాడి... అసత్యాలు మాట్లాడే వీళ్లు ఏం మాట్లాడుతున్నారో నాకర్థం కాలేదు. అధ్యక్షా, ఎవరైతే ఆ సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్, Departmental officer of the said examination వెంటనే అతనిని విధుల నుంచి తప్పించారు. ఇక్కడ ఉండటానికి ఆయనకు అర్హత లేదని విధుల నుంచి తప్పించారు, మహేష్‌ను కూడా తప్పించారు.

(ఈ సందర్భంలో మంత్రులను తప్పించాలి అని ప్రతిపక్ష సభ్యుల వైపు నుంచి అన్నారు)

అధ్యక్షా, ఈ రిపోర్టులన్నీ చూస్తే same day 25వ తారీఖున జరిగిన సంఘటనను పేపరులో అదేరోజు సాయంత్రం రిలీజ్ చేశారు. ఎవ్వరైనా దాపరికం చేస్తే ఇవన్నీ రావు. On the same day Press Conference పెట్టి చెప్పింది one incident of paper appeared through Whatsapp scrolled in T.V. Channels and so on అని. దీనిపైన యాక్షన్ ఏమి తీసుకున్నారంటే 7 మందిని రిలీవ్ చేశాం, ఒకర్ని సస్పెండ్ చేశామని చాలా స్పష్టంగా ఆరోజు రిపోర్టు వచ్చింది. ఇది మాల్ ప్రాక్టీసా, లేదా ఒకసారి చూస్తే ఇక్కడ రెండు డెఫినిషన్స్ ఉన్నాయి. ఒకటి unfair means, రెండవది paper leak. పేపరు లీక్ అన్నప్పుడు no person who is entrusted with any work pertaining to a public examination shall except where he is permitted by a virtue of his duties so to do directly or indirectly, divulge or cause to be divulged or make known to any other person any information or part thereof which has come to his knowledge by virtue of being so entrusted to him. ఇది లీకేజీ. Unfair means in relation to a exam appearing in a public examination means the unauthorised help from any person in any manner or from any material return, recorded, printed or reproduced in any form what so ever or the unauthorised use of any telephonic, wireless, electronic or any instrument or gadget in any manner this is the definition అధ్యక్షా. It is unfair a means.... వీళ్లు కావాలని unfair means ఒకసారి కాదు చాలా సంఘటనలు జరిగాయి. మా మంత్రిగారు చెప్పినప్పుడు నేను అది కూడా జరగడానికి వీల్లేదు అని చెప్పాను. కాంగ్రెస్ హయాంలో వీళ్ల తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 405 unfair means జరిగాయి. 2006 లో 254, 2007 లో 245, 2008 లో 207, 2009 లో 427, 2010 లో 518, 2011 లో 266, 2012 లో 193, 2013 లో 123, 2014 లో 194, 2015 లో 183, 2016 లో 74, 2017 లో ఇప్పటి వరకూ 41 భవిష్యత్తులో zero error ఉండాలని నా అభిమతమని మీకు తెలియచేస్తున్నాను.

(అధికార పక్ష సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ బల్లలు చరిచారు)

(1996 లో మూడు పేపర్లు లీక్ అయ్యాయి, 1996లో మీరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎగ్జామ్ పోస్ట్‌పోన్ చేశారు అని ప్రతిపక్ష సభ్యులు శ్రీ పి.అనిల్ కుమార్ అన్నారు)

అధ్యక్షా, పరీక్షలే కాదు, నేను ప్రతీ దాంట్లో జవాబుదారీతనం తీసుకువస్తున్నాను. అందుకే నేను చాలా సీరియస్‌గా తీసుకున్నాను. మా డిపార్ట్‌మెంటుకు వస్తూనే నేను చాలా సీరియస్‌గా తీసుకుని వెంటనే యాక్షన్ తీసుకోవాలని కూడా ఆదేశాలిచ్చాను. అధ్యక్షా, ఈ గవర్నమెంటులో ఎవరు తప్పు చేసినా, ఎక్కడ తప్పు జరిగినా దానిని ఎక్స్‌క్యూజ్ చేసే పరిస్థితి లేదు. కానీ అది నారాయణ ఇన్‌స్టిట్యూట్ కాదని నేను చెప్పానని ఈ అసత్యాలు చెప్పే పెద్ద మనిషి చెబుతాడు. నేను ఈ హౌస్‌లో చెప్పానా? నేను నారాయణ క్యాంపస్ అని చెప్పాను. వాటర్ బాయ్ నారాయణ, ఆ స్కూలులో పనిచేసే వ్యక్తి అని చెప్పాను. ఎప్పుడు ఇక్కడ నుంచి సాక్షికి పోయిందో అది కూడా చెప్పాను. మీ సాక్షికి వచ్చింది కదా? నువ్వు విజిల్ బ్లోయర్ అన్నట్లుగా మాట్లాడావు కదా? (ప్రతిపక్ష నాయకుడుని ఉద్దేశించి) ఆ విజిల్ బ్లోయర్‌కు చెప్పు, ఏమేమి జరిగిందో, ఎవరెవరి దగ్గరకి వచ్చిందో సమాచారమివ్వమనండి. ఇప్పుడే అందర్నీ అరెస్టు చేసి మీ ముందు పెడతానని మీకు తెలియచేస్తున్నాను. విజిల్ బ్లోయరా, స్టింగ్ ఆపరేటరా అది కూడా తేలాలి. విజిల్ బ్లోయర్ అయితే నేను ఒకటే అడుగుతున్నాను.

అధ్యక్షా, విజిల్ బ్లోయర్ యొక్క బాధ్యత ఏమిటి? 10.25 నిమిషాలకి మా డి.ఇ.ఒ.కు వాట్సప్‌లో మెసేజ్ ఇచ్చారు. డి.ఇ.ఒ. సిస్టమ్ మొత్తాన్ని అలర్ట్ చేశారు. మా స్కూల్ ఎడ్యుకేషన్‌కి సమాచారం పంపించారు. కలెక్టర్‌కి మెసేజ్ ఇచ్చాడు. స్టేట్ అబ్‌జర్వర్‌కి పంపించాడు. ఆయనే వెళ్లాడు. అక్కడ ఉండే ఆఫీసర్లందర్నీ మార్చాడు. Re-shuffle చేశాడు. అక్కడ ఉండే వాటర్ బాయ్‌ని కూడా ఎస్పీకి అప్పజెప్పాడు. మహేష్‌కోసం పోలీసులు ఇన్వెస్టిగేషన్ చేసినప్పుడు ఆ మనిషి దొరకకపోతే ఇన్వెస్టిగేషన్‌లో ఉన్నారు. మీ విలేఖరిని మా ఎస్పీ పిలిపించి అడిగితే నేను మీడియా పర్సన్‌ని, నన్నే harass చేస్తారా, నేను ఇవ్వనని తప్పుడు సమాచారం చెప్పి తప్పించుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు.

(షేమ్, షేమ్ అని అధికార పక్ష సభ్యులు అన్నారు)

ఇప్పుడు మీమీద అనుమానం ఎక్కువ అవుతోంది. మీరు నిజంగానే వాస్తవంగా వచ్చి ఉంటే మీకు ఫోన్ నెంబరు కూడా ఇచ్చి నాకు ఫలానా దగ్గరి నుంచి ఫోన్ వచ్చింది. ఆ ఫోన్ నుంచి మీరు వెరిఫై చేయమని వాస్తవాలు మా దృష్టికి తీసుకు వస్తే వాళ్లను కూడా పట్టుకోవడానికి అవకాశం ఉంటుంది. నా అనుమానం ఇంకా బలపడుతోంది. మీరే కుట్ర పన్ని స్టింగ్ ఆపరేషన్లు చేసి ఈ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయాలనే ఆలోచన కూడా ఉందేమో ఆ కోణంలో కూడా ఎంక్వైరీ చేయాల్సిన అవసరం ఉందేమో అది కూడా చేయిస్తాను.

("కట్టప్ప" సార్ అని సభ్యులు శ్రీ పి.అనిల్ కుమార్ అన్నారు)

నీకోసం కాదు ఎంక్వైరీ (ప్రతిపక్ష నాయకుడినుద్దేశించి), ప్రజల కోసం ఎంక్వైరీ చేయిస్తాను. నేను చండశాసనుడిగా ఉంటాను తప్ప ఎవరైనా సరే తప్పు చేస్తే ఉపేక్షించను.

**1.50 pm**

మీరు మాట్లాడుతున్నారు, ఎంక్వైరీలు చేసుకొని తప్పుడు లెక్కలు చూపించి జైలుకు పోయిన వ్యక్తులు మమ్మల్ని గురించి మాట్లాడతారా?

(ఈ దశలో అధికార పక్ష సభ్యులు 'షేమ్..' అన్నారు)

సమస్యను సమస్యగా చూద్దాం. సమస్యను సమస్యగా కాకుండా బురదజల్లాలనుకుంటే మాత్రం ఆ బురద మీమీదనే పడుతుంది. పూర్తిగా బురదలో కూరుకుపోయిన మీరు, వేరే వాళ్లపైన బురదజల్లడానికి మీకు అధికారం ఎక్కడుంది? నేను బాధతో, ఆవేదనతో అడుగుతున్నాను. విజయమాల్యాకి నేను సమాధానం చెబుతానా? సహారా అధినేతకు నేను సమాధానం చెబుతానా? రామలింగరాజుకు నేను సమాధానం చెబుతానా? హర్షద్‌మెహతాకు నేను సమాధానం చెబుతానా? వాళ్లు ఆర్థిక నేరస్తులు. ఈ జగన్మోహన్‌రెడ్డి కూడా ఆ కోవకు చెందిన వ్యక్తి తప్ప మరొకటి కాదు. డెమోక్రసిలో నీవు ప్రతిపక్ష నాయకుడవు కాబట్టి నేను సమాధానం చెప్పాల్సి వస్తోంది. అదే ప్రతిపక్ష నాయకుడివి కాకపోతే ఈ పోలీసుల దృష్టిలో ఉగ్రవాదివి, ఆర్థిక నేరస్తుడవు తప్ప ఇంకొకటి కాదనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. ఇష్టప్రకారం మాట్లాడటం కాదు. ఏదో ఒక ఇరవై మంది మెంబర్లు ఉన్నారని ఇష్టప్రకారం విమర్శలు చేయడం కాదు.

ఈ విషయంలో నేను చాలా స్పష్టంగా చెబుతున్నాను. ఎవరు తప్పు చేసినా ఒక ముఖ్యమంత్రిగా థరోగా ఎంక్వైరీ చేపించి, అదే స్టింగ్ అపరేషన్ అయితే నీ పేపర్ మీద కూడా యాక్షన్ తీసుకుంటాను. అదేమాదిరిగా ఇది నారాయణ స్కూల్లోగానీ వాళ్లు చేసుంటే వాళ్ల పైన కూడా యాక్షన్ తీసుకుంటాను. ఇంకో ప్రక్క నారాయణ మేనేజ్‌మెంటు ఇన్వాల్వ్ అయి ఉంటే వాళ్ల పైన కూడా యాక్షన్ తీసుకుంటాను తప్ప ఎవ్వరినీ ఒదిలిపెట్టనని మరొక్కసారి హామీనిస్తున్నాను.

ఎందుకంటే, బాధ, ఆవేదన. నీతినిజాయితీగా ఉన్నాం కాబట్టి ప్రతి ఒక్క ఆరోపణను సీరియస్‌గా తీసుకుంటాం, మీరు బురదలో ఉన్నారు కాబట్టి బురద వేయడంలో మీరు ఆలోచిస్తారు తప్ప మరొకటి కాదు. అందుకని ఈరోజు జరిగిన సంఘటనను చూసిన తర్వాత నేను చెప్పాను. **Unfair means** ఇది. ప్రతి సంవత్సరం పెద్దయెత్తున **unfair means** జరుగుతున్నాయి. మీ తండ్రి సిఎంగా ఉన్నప్పుడు, కాంగ్రెస్ ముఖ్యమంత్రులు సిఎంలుగా ఉన్నప్పుడు పెద్దయెత్తున జరిగాయి. ఒకప్పుడు యాజ్ ఏ ముఖ్యమంత్రిగా 1998లో స్టూడెంట్ జంబ్లింగ్ విధానాన్ని నేనే తీసుకొచ్చాను. ఈ సంవత్సరం ఇన్విజిలేటర్ జంబ్లింగ్ విధానాన్ని కూడా నేనే తీసుకొచ్చాను. ఆరోజు స్టూడెంట్ జంబ్లింగ్ విధానాన్ని తీసుకొచ్చాను. ఈసారి మళ్లీ ఇన్విజిలేటర్ జంబ్లింగ్ విధానాన్ని తీసుకొచ్చానంటే ఒక పద్ధతి ప్రకారం పరీక్షలు జరగాలని తీసుకొచ్చాము.

మీరు ఇంకొకటి కూడా అన్నారు, ఆ సమాచారం కూడా మావాళ్లు ఇచ్చారు. ఆ సమాచారాన్ని చూస్తే, నాకొచ్చిన సమాచారం ప్రకారం మొన్న మడకశిరలో ఇదే మాదిరిగా ఒక ఇష్యూ జరిగితే వెంటనే వాళ్ల పైన యాక్షన్ తీసుకున్నాం. అక్కడ కూడా ఒదిలిపెట్టలేదు.

(ఈ దశలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు 'అక్కడ కూడా నారాయణ.. నారాయణే' అన్నారు)

మీకు ఎవడు కనబడినా జగన్మోహన్‌రెడ్డే కనిపిస్తుంటాడయ్యా. ఆర్థిక నేరస్తుడు కాబట్టి మీ నేరస్తుడ్ని దృష్టిలో పెట్టుకొని అందరూ నేరస్తులుగానే మీ కళ్లకు కనిపిస్తారు, నేను కాదనలేదు. నారాయణ కావచ్చు, చైతన్య కావచ్చు మరొక గ్రూపు కావాచ్చు, ఏ వ్యక్తి అయినా, ఈ ప్రభుత్వానికి అందరూ సమానం తప్ప, ఎవరికీ తక్కువ ఎక్కువ లేదు, ఎవరు తప్పు చేసినా యాక్షన్ తీసుకుంటాం.

In a similar incident 17.03.2017 a Government High School, Madakasira, Ananthapur a photo copy of the question paper was taken from outside the window and by an outsider. After the student passed the question paper to him, the incident took place at around 10.45 a.m and 75 minutes after the commencement of the examination, departmental action was taken against the invigilator, who was suspended and a criminal case has also been filed against three persons and were arrested in the case and the said students have been debarred. ఇవన్నీ చేశాం, ఇవేమి మీకు కనబడవు. అనవసరంగా బురద వేయడం మానేయండి. మీ దగ్గర సాక్ష్యాలుంటే అవి కూడా ఇవ్వండి. మీ పేపర్ రిపోర్టరు, అమర్ అనే వ్యక్తి ఎవరు? ఆయన ఫోన్‌లో ఉంది. ఆ ఫోన్‌ని కూడా మా పోలీసులకు

ఇవ్వండి. అది కూడా వెరిఫై చేస్తాం. ట్రేస్ చేస్తాం. పత్రికల పేరుతో తప్పుడు పనులు చేయడానికి ప్రాధాన్యతనివ్వొద్దండీ. మీరు నిజంగానే whistle blower అయితే, ఆ మనిషిని రమ్మనండి. నేను రాచమర్యాదలతో గౌరవిస్తా.. మొత్తం ఇన్ఫర్మేషన్ ఇవ్వండి. ఎంక్వైరీ చేస్తాం. దోషులు ఎవ్వరైనా సరే శిక్షించే బాధ్యతను నేను తీసుకుంటాను. సహకరించే బాధ్యతను మీరు తీసుకోవాల్సిందిగా మరొక్కసారి కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(ఈ దశలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వారి స్థానాల్లో నిలబడి గౌరవ ప్రతిపక్ష నాయకుడికి మాట్లాడేందుకు అనుమతి ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరసాగారు)

**మిస్టర్ స్పీకర్ :** ఎస్.. విష్ణుకుమార్ రాజు గారూ..

**శ్రీ పి.విష్ణుకుమార్‌రాజు :** అధ్యక్షా..

**శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి :** (మైక్ లేకుండా) ఆయన నోరు తెరిస్తే అబద్ధాలు చెబుతాడు, మాకు మీరు అవకాశం ఇవ్వరు, ఎట్లా అధ్యక్షా ఇది?

**శ్రీ పి.విష్ణుకుమార్‌రాజు:** మీరిద్దరూ మాట్లాడుకుంటే మధ్యలో మేమెందుకండీ? జగన్మోహన్‌రెడ్డి గారు మీరు దయచేసి కూర్చోండి నేను మాట్లాడతా, నేను మాట్లాడిన తర్వాత మళ్లా మీరు మాట్లాడండి. అధ్యక్షా, జగన్మోహన్‌రెడ్డి గారిని సహకరించాల్సిందిగా కోరుతున్నాను.

(ఈ దశలో గౌరవ ప్రతిపక్ష నాయకుడితోబాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వారి స్థానాల్లో ఆశీనులయ్యారు)

ఈ ఇష్యూలో బేసిక్ ఫండమెంటల్ రీజన్, అసలు ఈ గొడవ ఎందుకు వచ్చింది అనే దాని గురించి మనం మాట్లాడాల్సిన అవసరం ఉంది.

(అంతరాయం)

గౌరవ ముఖ్యమంత్రి గారు అలాగే జగన్మోహన్‌రెడ్డి గారు కూడా దయచేసి వినాలి. యాక్చువల్‌గా ప్రాబ్లం ఏమంటే, టార్గెట్ గంటా.. రీజన్ ఏమంటే ఎప్పుడో ఒకప్పుడు ఇది జరుగుతుందని నాకు ముందే తెలుసు. గంటా శ్రీనివాసరావుగారు కడప జిల్లాకు ఇన్‌ఛార్జ్ మంత్రిగా ఉన్నారు. నేను ఇదివరకు కూడా చెప్పాను. మంత్రిగారూ కడప ఎందుకండి బాబు ఏ విజయనగరమో తీసుకోక అని అంటే, గంటాగారు ఏమన్నారంటే కడప అయితే నాకేంటి అన్నారు. కావాలంటే వారిని అడగండి, నేను ముందే చెప్పాను. ఇవాళ వాళ్లు ఏమిటో చూపించారు. చిన్న ఇష్యూని కూడా పెద్దగా చేసేసి ఆఖరికి గంటాగారు నారాయణ గారి వియ్యంకుడు అని, వియ్యంకుడైతే తప్పేంటి అధ్యక్షా? దీంట్లో ఏమైనా తప్పుందా? ఏదో పెద్ద నేరం జరిగిపోయినట్లు, ఏదో ఉధృతమైన హుదూద్ సైక్లోన్ వచ్చినట్లు, అయినా ప్రభుత్వమేమీ పట్టించుకోనట్లు, ధారాళంగా ఆ న్యూస్ పేపర్‌కి ఆన్సర్ పేపర్లన్నీ వచ్చేసినట్లు ఏమిటిది? నేను కూడా మెట్రిక్యులేషన్ చదివాను.

(అంతరాయం)

దయచేసి రన్నింగ్ కామెంట్రీస్‌ని ఆపండి. 1976లో నేను కూడా మెట్రిక్యులేషన్ చదివాను నాకు కూడా తెలుసు. మెట్రిక్యులేషన్‌తో చదువు ఆపలేదు తర్వాత ఇంటర్మీడియట్ కూడా చదివాను. మెట్రిక్యులేషన్‌లో సమైక్య రాష్ట్రంలో నాకు 34వ ర్యాంకు వచ్చింది.

(అంతరాయం)

చెబుతాను, మీ గురించి, మీ నాయకుడి గురించి చెప్పమనండి. ఇక్కడ భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ గురించి చెబుతున్నాను. మీ నాయకుడి గురించి మీరు చెప్పండి. మీ నాయకుడు ఏమి చదివారో చెప్పండి. మీ నాయకుడికి జీన్స్‌లో, ఈ పేపర్ విషయంలో గానీ, ఎడ్యుకేషన్ పరంగా గానీ, మాట్లాడటానికి ఏ విధమైన సబ్జెక్ట్ ఉందో చెప్పండి చూద్దాం. మీరేమి చదివారో చెప్పండి నేనేమి చదివానో చెబుతాను.

**2.00 p.m.,**

అధ్యక్షా, కంబైన్డ్ రాష్ట్రంలో నేను 34th ర్యాంక్‌ను matriculation లో సాధించాను. తరువాత నేను ఆంధ్ర యూనివర్శిటీలో ఇంజనీరింగ్ విద్యను 1982వ సంవత్సరంలో పూర్తి చేశాను. 1982 ending లో ఇంజనీరింగ్ విద్యను కంప్లీట్ చేశాను. అది కాకుండా, అసలు చిన్న విషయాన్ని తీసుకుని ఐదు నిమిషాల ముందు పేపర్లల్లో ఎవరో మొత్తం మీద 2,900 పరీక్షా కేంద్రాల్లో 15 వేల మంది ఇన్విజిలేటర్లు వంటి ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నప్పుడు ఎవరైనా పొరపాటు చేస్తే, ఒక పొరపాటు జరిగింది. ఐదు నిమిషాల ముందు విధుల్లో ఉన్న వాటర్ బాయ్ గానీ, లేకపోతే వారి సహకారం తీసుకుని ఒక ఇన్విజిలేటర్ గానీ తన మొబైల్ లోని వాట్సప్ ద్వారా ఒక ఫొటో తీసి పంపించడం జరిగింది. ఆ విషయాన్ని అందరం కూడా చెప్పడం జరిగింది. అంటే, మనం 15 మందిని ఎట్లా కాపాలా కాస్తాం? పొరపాటు జరిగింది. కానీ, పొరపాటు జరిగినప్పటికి కూడా ఇది సబ్జెక్ట్ క్వశ్చన్ పేపర్. This is not an objective paper. Objective అంటే బిట్ పేపర్. ఏ విధంగానైతే బిట్ పేపర్‌లో రకరకాల క్వశ్చన్స్ క్రింద ఎ) బి) సి) డి) లో రకరకాల సమాధానాలు ఉంటాయో ఆ విధమైన బిట్ పేపర్. అదేమి కాదు. This is a subjective paper. In a subjective paper, we have to write the entire answer for a particular Question. ఒక క్వశ్చన్‌కు ఒక పూర్తి పేరాగ్రాఫ్, రెండు, మూడు పేరాగ్రాఫ్‌లు చదివితేనే గానీ అది అవదు. అటువంటిది, ఇదేదో కొంపలు మునిగిపోయినట్టుగా చెబుతున్నారు. దానితో పాటు ప్రస్తుతం జంబ్లింగ్ సిస్టమ్ ద్వారా పరీక్ష నిర్వహణ జరుగుతోంది. జంబ్లింగ్ విధానంలో ఏ స్టూడెంట్ ఎక్కడ కూర్చొని పరీక్ష వ్రాస్తాడో, ఏ స్టూడెంట్‌కు ఏ క్వశ్చన్ పేపర్ వస్తుందో కూడా తెలియనటువంటి పరిస్థితి ఉంటుంది. అటువంటిది, పరీక్ష మొదలయ్యే ఐదు నిమిషాల ముందు ఒక తప్పు జరిగింది. కానీ, తప్పు జరిగిన తరువాత ఏదైతే whistle blower అని వీళ్లు అంటున్నారో, ఆ whistle blower ఏమి చేయాలి? ఇంత బ్రహ్మాండమైన అవకాశాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు ఇచ్చారు. మీ whistle blower ను తీసుకురమ్మనండి. Whistle blower లేకపోతే string operator? రెండూ తీసుకురమ్మనారు కదా! రెండు కలుస్తాయి.

రెండింటినీ వీళ్లు తీసుకురావాలి కదా! అదే కాకుండా, తప్పు జరిగిన తక్షణమే డిపార్ట్‌మెంట్ అధికారులు స్పందించి చర్యలు చేపట్టారు. We have to appreciate them. Whatever the best possible action they have to take, they have taken. అందులో తప్పేమి ఉంది? What is wrong in this? దీనికి ఎప్పుడో గతంలో చిన్నప్పుడు ఎవరో మంత్రివర్యులు రిజైన్ చేశారు కాబట్టి ఇప్పుడు గంటా శ్రీనివాసరావు గారిని కూడా రిజైన్ చేయమనండి అని అంటున్నారు. కానీ, అందుకు కారణమేమిటంటే, కడపలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోయారు కాబట్టి, గంటాగారు దగ్గరుండి తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించారు. ఇప్పుడైనా ఆయన అర్థం చేసుకోవాలి. కడప జిల్లాకు గంటాగారు ఇంచార్జ్ మంత్రి గారు. నేను కూడా వారితో చెప్పాను. కడప కాకుండా ఇంకో జిల్లాకు ఇంచార్జ్ మంత్రిగా ఉండొచ్చు కదా అని చెప్పాను. కడప జిల్లాకు ఇంచార్జ్ మంత్రిగా వెళ్లడమనేది డేంజర్ అని నేను వారితో చెప్పాను. అప్పటికి కూడా వినకుండా కడప జిల్లాకు ఇంచార్జ్ మంత్రిగా వెళ్లారు. ఇట్లాగే ఉంటుంది. ఏమీ ఉండదు. కానీ, ఏదైనా ఉంటే కచ్చితంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేయవచ్చు.

అధ్యక్షా, నేను మొన్న ల్యాండ్స్ గురించి డిమాండ్ చేశాను. కానీ, ముఖ్యమంత్రి గారు అందుకు హామీ ఇచ్చారు. అట్లాగే, జరిగిన తప్పిదానికి సత్వరమే ప్రభుత్వం తరఫున already they have taken action. దీని గురించి మనకున్న రెండు రోజుల సభా కార్యక్రమాన్ని ఆపేసి, ఏదో పెద్ద చేసేసినట్టు ప్రయత్నించడం ఏమిటి? This is definitely not appropriate and the Government have already taken action. ప్రభుత్వానికి ఒక మచ్చ తెచ్చే ప్రయత్నాన్ని ప్రతిపక్షపార్టీ చేస్తోంది తప్ప మరొకటి కాదు. కానీ, ఇందులో ఎవరూ ఏమి కంగారుపడనవసరం లేదు. దీనిలో పదవ తరగతి విద్యార్థులకు ఏ విధమైన అన్యాయం జరగలేదు. ఏదో లక్షల మంది విద్యార్థులకు అన్యాయం జరిగిపోయినట్టుగా ప్రతిపక్ష సభ్యులు చెబుతున్నారు. కానీ, ఏమి అన్యాయం స్టూడెంట్స్‌కు జరిగింది? లక్షల మంది విద్యార్థులకు ఎక్కడ అన్యాయం జరిగింది? క్వశ్చన్ పేపర్ ఏదో బయటకు వెళ్లిపోయింది, ఆన్సర్ షీట్లన్నీ జంబ్లింగ్ విధానంలో ఎవరు, ఏ స్టూడెంట్ ఎక్కడ ఉన్నాడో తెలుసుకుని ఆ ఆన్సర్ షీట్లను వాళ్లకు ఇచ్చినట్టుగా ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతున్నారు. కానీ, నారాయణగారు ఏమి తప్పు చేశారు? వారి బిల్డింగ్‌లో ఏదో తేడా జరిగింది. దాన్ని ఎవరో వాటర్ బాయ్ చేశాడు. కానీ, జరిగిన తప్పిదానికి నారాయణగారికి ఏమి సంబంధం? ఇది చాలా దారుణం. గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక మాట చెప్పారు. ఎంక్వైరీ చేసిన తరువాత ఎవరైనా తప్పు చేస్తే వారిని శిక్షించడం జరుగుతుందని చెప్పారు. అయినప్పటికి కూడా ప్రతిపక్షపార్టీ సభ్యులు ఈ విధమైన యాక్షన్స్ చేయడం సబబు కాదు. Definitely, We don't appreciate it గౌరవ ప్రతిపక్షనేత ఇంకోసారి ఆలోచించుకుని ఇంకొక పాయింట్ మీద మీరు చేయాలి తప్ప ఇట్లా చేయడం కరెక్టు కాదు.

(ఆ సమయంలో ప్రతిపక్షపార్టీ సభ్యులు శ్రీ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మైక్ లేకుండా మాట్లాడుతూ " సార్, రాజు గారికి మంత్రి పదవి ఇస్తారేమోనని" మాట్లాడుతున్నారు)

**శ్రీ పి. విష్ణుకుమార్ రాజు (మైక్ లేకుండా):** మంత్రి పదవి ఇచ్చినా నాకు అవసరం లేదు.

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి :** అధ్యక్షా, చంద్రబాబునాయుడుగారు చెప్పిన అంశాల్లో నేను సూటిగా వారిని అడుగుతున్నాను. చంద్రబాబునాయుడుగారు కొత్తగా ఇప్పుడే ఏదో జంబ్లింగ్ పద్ధతిని పెట్టినట్టుగా, ఇప్పుడే ఏదో తెచ్చినట్టుగా చెబుతున్నాడు.

అధ్యక్షా, 1978 వ సంవత్సరంలోనే గవర్నమెంట్ టౌన్ మోడల్ హైస్కూల్, కర్నూలు నందు పదవ తరగతి పరీక్షలు జంబ్లింగ్ పద్ధతిలో వేరే స్కూల్‌లోకి వెళ్లి మా సభ్యుడు ఆదిమూలపు సురేష్ గారు వ్రాశాడు.

" సురేష్, ఒకసారి నిలబడు. లేచి అందరికి కనబడు ఒకసారి".

(ఆ సమయంలో ప్రతిపక్షపార్టీ సభ్యుడు శ్రీ ఆదిమూలపు సురేష్ తన స్థానంలో నిల్చొని అభివాదం చేశాడు)

(ఆ సందర్భంలో ప్రతిపక్షపార్టీ సభ్యులు " షేమ్, షేమ్" అంటూ మాట్లాడసాగారు)

జంబ్లింగ్ పద్ధతిలో పదవ తరగతి పరీక్షలను ఆనాడు మా సురేష్ వ్రాశాడు సార్. ఏదో ఒక పదాన్ని కొత్తగా వచ్చినట్టుగా, కొత్తగా రుచిగా ఉందని ఆ పదాన్ని తెరమీదకు తెచ్చి ఏదేదో మాట్లాడుతుంటారు. వినే వాళ్లుంటే చెవుల్లో ఏమైనా పెడతారు.

రెండవది, సాక్షి విలేఖరి whistle blower ...........

**శ్రీ పి.నారాయణ:** అధ్యక్షా ...........

**మిస్టర్ స్పీకర్:** ఒక నిమిషం జగన్మోహన్ రెడ్డి గారు ...... Yes, Minister garu.

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల):** అధ్యక్షా ............ ఏమిటి సార్. ......

**మిస్టర్ స్పీకర్:** మీ అలిగేషన్స్ వీళ్ల మీదనే కదా! మాట్లాడనీయండి. Yes, Minister garu........

**శ్రీ పి.నారాయణ:** అధ్యక్షా, జంబ్లింగ్ సిస్టాన్ని ఈ ప్రభుత్వం తీసుకువచ్చింది. బహుశా సురేష్ గారు వేరే సెంటర్‌లో ఆనాడు పదవ తరగతి పరీక్ష వ్రాశారంటే, వారు చదివిన సెంటర్‌లో ఎగ్జామ్ సెంటర్‌ను క్యాన్సిల్ చేసి ఉంటారు. అందువల్ల వేరే సెంటర్‌లో పరీక్ష వ్రాసి ఉంటారు.

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల):** అధ్యక్షా, రెండవది వీళ్లు చెబుతున్న కదిరిలో హిందీ పేపర్ లీక్ అయ్యింది. నారాయణ స్టాఫ్, స్లిప్పులు అందజేస్తూ దొరికపోయారు. ఈ ఘటనకు సంబంధించి వీడియోలు కూడా దొరికాయి. కదిరిలో హిందీ పేపర్ లీకై నారాయణ స్టాఫ్ స్లిప్పులు అందిస్తూ దొరికిపోయిన వీడియో క్లిప్పింగులు కూడా దొరికాయి. తెలుసుకోండి సార్, తెలియకపోతే తెలుసుకోండి.

అధ్యక్షా, ఇప్పుడు కూడా గవర్నమెంట్ యాక్షన్ తీసుకున్నదని వీళ్లేదైతే చెబుతున్నారో, అది సాక్షి విలేఖరి మంచి మనస్సుతో ఒక good citizen గా whistle blower అయ్యాడు కాబట్టి జరిగింది. పోనీ, నేను ఇంకొక విషయం చెబుతాను.

అధ్యక్ష, ఎఫ్.ఐ.ఆర్. ఎప్పుడు ఫైల్ చేశారు? March, 25th న ఇన్సిడెంట్ జరిగితే March, 28th నాటి వరకు ఎఫ్. ఐ.ఆర్. ఫైల్ చేయలేదు. ఎఫ్.ఐ.ఆర్. నంబర్ 101/2017, తేది: 28.03.2017 at Nellore Rural Police Station.

(ఆ సమయంలో ప్రతిపక్ష నేత తన చేతిలో ఉన్న కాగితాన్ని సభా స్థానం వైపుకు చూపించారు)

కావాలంటే చూసుకోండి సార్. ఎఫ్.ఐ.ఆర్.ను ఎప్పుడు ఫైల్ చేసింది, డేట్‌తో సహా, కేసు డీటైల్స్‌తో సహా చెబుతున్నాను. మీరు ఎఫ్.ఐ.ఆర్. ఫైల్ చేసింది 28వ తారీఖున. ఇన్సిడెంట్ జరిగింది మార్చి 25వ తారీఖున. కానీ, F.I.R. file అయి, నంబర్ 101/2017, Dated: 28.03.2017 at Nellore Rural Police Station లో అయింది. పూర్తి డీటైల్స్ తెలుసుకోండి.

**మిస్టర్ స్పీకర్:** మినిస్టర్ గారు............

**శ్రీ గంటా శ్రీనివాసరావు (భీమిలి):** అధ్యక్షా, జగన్మోహన్ రెడ్డి గారికి ఎఫ్.ఐ.ఆర్.లు తదితర వాటి మీద బాగా అనుభవం ఉంది. 25th Marchన ఇన్సిడెంట్ జరిగింది. March 26th న డి.ఇ.ఓ. గారు కంప్లైంట్ ఇచ్చారు. March 27th న రిసీవ్ చేసుకున్నారు. మనం కంప్లైంట్ ఇచ్చిన వెంటనే ఎఫ్.ఐ.ఆర్. అనేది వ్రాయరు. వెరిఫికేషన్ చేసుకున్న తరువాత ఎఫ్.ఐ.ఆర్. వ్రాయడానికి కొంచెం టైమ్ పడుతుంది. 25వ తారీఖున ఇన్సిడెంట్ జరిగింది. 26th న కంప్లైంట్ ఇచ్చారు. Complaint received on 27th March,2017.

(ఆ సందర్భంలో గౌరవ మంత్రివర్యులు తన వద్ద నున్న ఎఫ్.ఐ.ఆర్. కాపి ని సభా స్థానం వైపు చూపించారు)

ఇది ఎఫ్.ఐ.ఆర్. కాపి, చూడండి.

**మిస్టర్ స్పీకర్:** Yes, జగన్మోహన్ రెడ్డి గారు.

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి:** అధ్యక్షా, ఇంకొకటి. సభలో నిన్న మీరంతా ఉన్నారు. మీరంతట మీరే, మేం అడ్జార్న్‌మెంట్ మోషన్ ఇచ్చి, రూల్ 344 క్రింద నోటీస్ ఇచ్చిన తరువాత మీరు మరియు శ్రీ యనమల రామకృష్ణుడుగారు ఇరువురు కలిసి ఇవాళ స్టేట్‌మెంట్‌ను మేం ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వం. మీరు ఎంత పోరాటం చేసినా మేం మీకు ఇవ్వం. 30వ తారీఖున ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంట్ ఇస్తారని categorical గా మీరు చెప్పారు. మీరు చెప్పిన దాన్ని మేం ఒప్పుకోకుండా, మీరు చెప్పిన దాని మీద మేం ఇదే వెల్‌లోకి ఇక్కడకు వచ్చి ఈ అంశం ఆరున్నర లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన అంశం, కాబట్టి సభలో డిస్కషన్ జరగాలని చెప్పి గట్టిగా వత్తిడి తీసుకువచ్చాం. వత్తిడి తీసుకువచ్చినప్పటికీ కూడా మీరు పలకలేదు. సభ రెండుసార్లు అడ్జార్న్ అయింది. అయినప్పటికి కూడా మీరు పలకలేదు. పలకపోగా .........

మిస్టర్ స్పీకర్: జగన్మోహన్ రెడ్డి గారు.......

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి:** (మైక్ కట్ అయింది): అధ్యక్షా, మైక్ కట్ చేయొద్దు.

**మిస్టర్ స్పీకర్:** జగన్మోహన్ రెడ్డి గారు, please, wait a minute.

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి:** (మైక్ కట్ అయింది): అధ్యక్షా............

**మిస్టర్ స్పీకర్:** జగన్మోహన్‌రెడ్డి గారూ please listen to me. Because, మీరు స్పీకర్ మీద ఆరోపణలు చేస్తున్నారు కాబట్టి............

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి:** (మైక్ కట్ అయింది): అధ్యక్షా............

**MR. SPEAKER:** No, No... Please listen I say. మీ ఆరోపణ ఎవరి మీద? స్పీకర్ మీద చేస్తున్నారు. I have to clarify it.

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి:** (మైక్ కట్ అయింది): అధ్యక్షా............

**మిస్టర్ స్పీకర్:** మీరు స్పీకర్ మీద ఆరోపణ చేస్తున్నారు కాబట్టి క్లారిఫై చేయాలి. మీరు ఈ సమస్య మీద ఏ రూపంలో వచ్చారు? అడ్జర్న్‌మెంట్ మోషన్ రూపంలో వచ్చారు. వాయిదా తీర్మానం రూపంలో వచ్చారు. నేను అన్నాను. రోజు వారి మొత్తం బిజినెస్ అంతా కూడా క్వశ్చన్ అవర్‌తో హౌస్ స్టార్ట్ అవుతుంది not with the Adjournment Motion అనేది మన స్టాండ్, మనం బి.ఏ.సి.లో తీసుకున్న నిర్ణయం అది.

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి:** (మైకు లేకుండా) రూల్ 344 క్రింద కూడా నోటీస్ ఇచ్చాం సార్.

**మిస్టర్ స్పీకర్:** నేను ఏమని అంటానంటే, మనం బి.ఏ.సి.లో తీసుకున్న నిర్ణయం ప్రకారం మీరిచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను disallow చేస్తున్నాం, తరువాత రూపంలో వస్తుందంటే, March, 30th మాట్లాడదామని చెప్పారు. ఆ సమయంలో మీరు సభలో కూర్చోవాలి కదా! మీరు కూర్చోకుండా వెళ్లిపోయారు. వెళ్లిపోయిన తరువాత అడ్జర్న్‌మెంట్ మోషన్ మీద ఏదైనా మాట్లాడాలన్నా, లేకపోతే ఏదేని సమస్య మీద వాళ్లిచ్చిన టైమ్‌కు మాట్లాడాలన్నా తప్పనిసరిగా గవర్నమెంట్‌కు ఇన్ఫర్మేషన్ కావాలి. ఎందుకంటే, half handed గా మాట్లాడటం వాళ్లకు తెలియదు కదా! Directly involve కారు.

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి:** అధ్యక్షా........

**MR. SPEAKER:** Please listen. మీరు వెళ్లిపోయారు. సాయంకాలం సమాచారం వస్తుంది, నేను చెబుతానని ముఖ్యమంత్రిగారు అన్నారు. నేను చెప్పమని చెప్పాను. That's my job. ప్రభుత్వం ఏదైనా సమాచారం చెప్పడానికి ముందుకు వచ్చినప్పుడు ఇవ్వాలి. అలాగే, ఇవాళ మీరు ఎట్లా వచ్చారు? అట్లాగే మళ్లీ మీరు అడ్జర్న్‌మెంట్

రూపంలో వచ్చారు. అడ్జార్న్‌మెంట్ రూపంలో వచ్చినప్పుడు ఆనవాయితీగా ఏమి జరుగుతుందో అదే నేను చేయాలి. మేం కొత్తగా ప్రామాణికాన్ని నెలకొల్పలేం. అట్లాగే మినిస్టర్ గారు వచ్చిన తరువాత చెబుతామని అన్నారు. చెప్పారు. మీరు దానిపైన మాట్లాడండి? Instead of alleging the Chair, please come with the subject, O.K.

Yes, Jaganmohan Reddy garu..........

**2.10 pm**

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి:** అధ్యక్షా వాయిదా తీర్మానమే కాదు, రూల్ నం.344 కూడా ఇచ్చాం. 344 కూడా అదే రోజు ఎవిడెన్స్ ఇచ్చినప్పటికీ కూడా ఈ సభలో మీరు కాటగారికల్‌గా చెప్పేదేమిటంటే 30వ తారీఖున సీ.ఎం గారు స్టేట్‌మెంట్ ఇస్తారు అన్నారు.

**మిస్టర్ స్పీకర్ :** ఇవాళ మీరు మాట్లాడండి.

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి :** మీరు, యనమల రామకృష్ణుడుగారు ఇద్దరూ అన్న ఆ మాట, మీరన్న ఆ మాటకు మేము ఒప్పుకోకుండా వెల్‌లోకి వచ్చి మేము పూర్తిగా నిరసన తెలిపే కార్యక్రమాలు చేస్తుంటే మీరు మమ్మల్ని పట్టించుకోకుండా బిల్స్ ప్రవేశపెట్టారు.

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

(ప్రతిపక్ష సభ్యులు తమతమ స్థానాల నుండి లేచారు. అంతరాయం )

**MR.SPEAKER:** Instead of alleging the Chair, please come to the subject. Please do not dictate the House. The House runs according to the Rules and Conventions. Please be seated. Yes, Minister for Legislative Affairs.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకులు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి తమ స్థానంలో కూర్చొని (మైకు లేకుండా) మోసాలు, అబద్ధాలు.. మనుష్యులుగా ఎలా పుట్టారో నాకు అర్థం కావడం లేదు అన్నారు.)

**శ్రీ యనమల రామకృష్ణుడు:** అధ్యక్షా. మెన్న జరిగిన విషయాన్ని తమరు కూడా క్లారిఫై చేశారు. ప్రతిపక్ష నాయకులు దాన్ని అనవసరంగా twist చేయడం wrong గా interpret చేయడం మంచిది కాదు. ఎస్.. 30వ తారీఖున స్టేట్‌మెంట్ ఇస్తామన్నాం.

వాయిదా తీర్మానంపై పట్టుబట్టారు, వాయిదా తీర్మానం disallow చేశారు. Disallow చేసిన తరువాత చర్చించేందుకు ఎక్కడా రూల్స్ ఒప్పుకోవు. 30వ తారీఖున మేము స్టేట్‌మెంట్ ఇస్తామన్నాం కరెక్టే. ఇస్తామంటే

మీరు 344 నోటీసు ఇస్తారు. 344 అలౌ చేయాలా లేదా అనేది స్పీకర్ గారి ఇష్టం. అలౌ చేసిన తరువాత గవర్న మెంట్‌ను సమాధానం కోరుతూ రావాలి, సమయం పడుతుంది. దానికి స్టిక్ ఆన్ కాలేదు, మేము చెప్పిన విధానా నికి స్టిక్ ఆన్ కాలేదు. Constitutional obligations ఉంటాయి, అప్రాప్రియేషన్ బిల్ పాస్ కావాలి అందుకు సహ కరించండి అని అడిగాము, దానికి కూడా సహకరించలేదు. నేను మాట్లాడటం మొదలు పెట్టిన తరువాత కొంత సేపు కూర్చున్నారు. శ్రద్ధగా వింటున్నారు బుద్ధిమంతులు అనుకున్నాం. ఈలోపు ముఖ్యమంత్రిగారు వచ్చారు. ముఖ్య మంత్రిగారు ఏమి చెబుతారో అని సభలో ఉండి వినాలి. కానీ ముఖ్యమంత్రి గారు ఇలా రాగానే వారు అలా పలాయనం అయ్యారు. ఇటు ముఖ్యమంత్రిగారు రాగానే వారు అటు వెళ్లారు. వాళ్ల భయం ఏమిటంటే ఈ ఇష్యూలో substantial గా ఏమీ లేదు. ఒకవేళ ముఖ్యమంత్రిగారు కనుక చెబితే మనం దానికి substantial గా సమాధానం చెప్పలేమనే భయంతో మీరు పారి పోయారు. పారిపోయిన తరువాత... ముఖ్యమంత్రి గారు చెప్పారు, ప్రెస్‌కు వెళ్లింది. ఈరోజున చర్చకు వచ్చింది.

మీరు ఒక్క క్వశ్చన్ కూడా సరైన క్వశ్చన్ అడగటం లేదు. మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు క్లారిఫై చేశారు. మీరేమీ సరైన ప్రశ్నలు అడుగకుండా ఏదో దానిచుట్టూ, దీనిచుట్టూ పేపర్ ఇస్తే, మీ పేపర్‌లో మీరే వేయించుకో వడం, అదే మళ్లా ఇక్కడకు రావడం, ఇది కరెక్ట్ కాదు, మీరు కరెక్ట్‌గా అడగండి. అధ్యక్షా ఇప్పుడు సమయం సా.గం.2.13ని.మి.లు అయింది. మన బిజినెస్ రూల్స్ ప్రకారం గం.2.00లకు వాయిదా వేయాలి. అంటే వీరు ఏవిధమైన సపోర్ట్ లేకుండా, డాక్యుమెంట్ సపోర్టు లేకుండా... ఏం డాక్యుమెంట్స్ ఉంటాయి అధ్యక్షా.. మేము ఏదైతే ఎంక్వయిరీ చేశామో.. ఏ డాక్యుమెంట్స్ ప్రభుత్వంలో ఉన్నాయో అదే తీసుకొని చెప్పారు. ముఖ్యమంత్రి గారు మొన్న ఏదైతే చెప్పారో అదే డాక్యుమెంట్స్ తీసి చదువుతున్నారు. ఏదైతే డీఈఓ, డైరెక్టర్ గారు ఇచ్చారో అదే తీసుకొని చదు వుతున్నారు. వీరు కొత్తది ఏమి చదువుతున్నారు? అందుచేత దీని లింకు కూడా తెలియాలనే ఉద్దేశంతో ముఖ్య మంత్రిగారు కూడా విచారణ చేస్తామన్నారు. వాటర్ బాయ్‌కు, సాక్షి విలేఖరుకు లింక్ ఏమిటి ? సాక్షి విలేఖరుకే ఎందుకు వెళ్లింది. మిగతా వాళ్లకు ఎందుకు వెళ్లలేదు అనేదానిమీద జరుగుతుంది. మీదగ్గర ఏవైతే ఆధారాలున్నా యో టెలిఫోన్ నంబర్స్‌తో సహా మీరు ఇవ్వండి సాక్షి రిపోర్టరు ఎవరూ? సాక్షి రిపోర్టరు వెనుకాల ఎవరు ఉన్నారు? వాటర్ బాయ్‌కు, సాక్షి రిపోర్టరుకు ఉన్న సంబంధం ఏమిటి? వీటన్నింటిపై విచారణ చేయవలసిన అవసరం ఉందని ప్రభుత్వం చాలా స్పష్టంగా చెబుతుంది. అందుకు మీరు సమాధానం చెప్పాలి, మీరు ప్రశ్నలు అడిగేది బదులు మిమ్మల్ని తిరిగి ప్రభుత్వం ప్రశ్నలు అడుగుతుంటే మీరు సమాధానం చెప్పలేకపోతే ఎవరు failure అధ్యక్షా... ప్రతి పక్షం failure.

**MR.SPEAKER:** Time and again, you are alleging the Chair which is not fair. నేనేమి చెప్పానంటే వారు 30వ తేది స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు. అందుకు సంతృప్తి చెంది కూర్చున్నట్లైతే ఈరోజు చర్చించుకో వచ్చు. లేదా ముఖ్యమంత్రి గారు ఆరోజు మాట్లాడారు. మాట్లాడిన తరువాత మరోసారి చర్చకు చేపట్టాల్సిన

అవసరం లేదు. But in view of the importance of the issue, మళ్లా ఇప్పుడే మాట్లాడదాం అంటే అందరం ఉన్నప్పుడే మాట్లాడదాం అని చర్చకు మళ్లా తీసుకోవడం జరిగింది. Why don't you utilize it? You have started alleging the Chair.

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిః** అధ్యక్షా.. ఆరోజు జరిగిన వాస్తవాలు మాత్రమే.. మమ్మలను పట్టించుకో కుండా మీరు బిల్లులు యాధావిధిగా కొనసాగించుకుంటూ పోతుంటే నిరసన తెలుపుతూ బాయ్‌కట్ చేశాం.

**MR.SPEAKER:** Yes, that has been answered.

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిః** నిరసన తెలుపుతూ బాయ్‌కట్ చేస్తే.. మీరేమంటారు అధ్యక్షా గవర్నరు గారి దగ్గరకు వెళ్లేందుకు ఫ్లైట్ టైం అయిపోతుందని పోయారు అని అంటారు. నాకు ఆశ్చర్యకరమైన విషయం ఏమి టంటే.. నేను గవర్నరు గారి దగ్గరకు వెళ్లే సరికి ముఖ్యమంత్రి గారు అక్కడకు వెళ్లి ఉన్నారు. నాకన్నా ముందే ఆయన అక్కడ ఉన్నారు. ఆహా.. ఆయన అయితే మంచివారు, వేరేవాళ్లు అయితే చెడ్డోళ్లు. ఏం స్కెచ్‌లు అధ్యక్షా నిజంగా..

**శ్రీ యనమల రామకృష్ణుడు ః** అధ్యక్షా ప్రతిపక్ష నాయకులు మాట్లాడే ఒకదానికి ఒకదానికి లింక్ లేదు. చాలా incoherence ఉంది. ఆయన ఎంత సత్యదూరమైన మాటలు మాట్లాడుతున్నారంటే, మొన్న ముఖ్యమంత్రి గారు సభలోకి రాగానే ఇక్కడ నేను అప్రాప్రియేషన్ బిల్ మీద మాట్లాడుతున్నాను. వారి సభ్యులంతా పోడియం ముందు నినాదాలు చేస్తున్నారు. వాళ్లకు కూడా చెప్పకుండా వెనుకనుంచి అలా పారిపోయారు. నిరసన తెలియ పరిచాను అంటున్నారు, ఎక్కడ ఏ మైక్‌లో నిరసన తెలిపారో మీరు రికార్డులు తీయండి అధ్యక్షా ... నిరసన తెలిపితే రికార్డులో ఉంటుంది తీపించండి. ఆయన అక్కడ నుంచి అటుపోతుంటే ... కొంతమంది సభ్యులకు అర్ధం కాలేదు. నేను గమనించాను. కొంతమంది సభ్యులకు అర్ధం కాక ఇక్కడ నుండి అక్కడకు పారిపోవాల్సి వచ్చింది. నిరసన చెప్పకుండా నిరసన చెప్పాను అనే రీతిలో చెబుతున్నారు అంటే ముందుగా బిజినెస్ రూల్స్‌ను కూడా తెలుసుకోవ ల్సిన అవసరం ఉంది.

(ఈ దశలో శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి తమ స్థానంలో కూర్చోని మాట్లాడుతూ, వాస్తవాలు మాట్లాడతాం అంటే మైకు ఇవ్వరు అధ్యక్షా అని అన్నారు. )

**మిస్టర్ స్పీకర్ః** లీడర్ ఆఫ్ ది హౌస్...

**శ్రీ నారా చంద్రబాబు నాయుడుః** జగన్మోహన్ రెడ్డి గారి పైన ఒక అనుమానం ఉంది అధ్యక్షా. పాపం గవర్నరుగారి దగ్గరకు నేను ముందు వెళ్లానని, నాకంటే ముందు వెళదామని పారిపోయినట్లున్నావు. సభలో ముఖ్య

మైన సమస్యపై చర్చ జరుగుతుంది, గవర్నరుగారు అందరినీ పిలిచారు, మిమ్మల్నీ పిలిచారు, లెజిస్లేటివ్ కౌన్సిల్ ఛైర్మన్‌గారినీ పిలిచారు. ఆర్థిక శాఖామంత్రిగారిని కూడా పిలిచారు, ప్రతిపక్షనాయకులను కూడా పిలిచారు. కౌన్సిల్ ఛైర్మన్ గారు అయితే నా దగ్గరకు వచ్చి, సార్, గవర్నరుగారు పిలిచారు ఇక్కడ ముఖ్యమైన బిల్ ఉంది, ఫైనాన్స్ మిని ష్టర్ గారు మళ్లా కౌన్సిల్‌లో ఆ బిల్ పెడతారు గవర్నరుగారు నన్ను పిలిచారు. గవర్నరుగారు ఫోన్ చేసి మీరు ఏం చేస్తారో నాకు తెలియదు, మీరు రావాలి అని చెప్పారు, నన్ను ఏం చెయ్యమంటారు అని అడిగితే, మీరు ఆలోచించండి, మీది అయిపోతే రండి, కావాలంటే నాతో రండి లేకపోతే మీరు తరువాత ఫోన్ చేసి చెప్పండి, నేను కూడా చెబుతాను అన్నాను.

పాపం ప్రతిపక్ష నాయకులు ఆయన ఏం చేశారూ.. ఫ్లైట్ వెళ్లిపోతుంది కాబట్టి నాకన్నా ముందు గవర్నరుగారి దగ్గరకు పోవాలి. అంటే అవగాహనా రాహిత్యం ఎంతుందో... ఆయన బాధ ఇప్పుడు కూడా బయట పడింది. నాకంటే ముందు నువ్వు ఎట్లా పోయావు.. నాకంటే ముందు నువ్వు అక్కడున్నావు.. ఇదెక్కడి.. అవగాహన అంటే... రాజకీయాల్లో బొత్తిగా అవగాహన లేదు, ఏమి మాట్లాడుతున్నారో తెలియదు. ఎప్పుడైనా ఈ సభలో... చిత్త శుద్ధి ఉంటే, మీలో సిన్సియారిటీ ఉంటే స్పీకర్‌గారి దగ్గరకు వచ్చి ఈరోజు ఈ విషయం ఉంది, గవర్నరుగారు పిలి చారు, మిమ్మల్ని కూడా పిలిచి ఉంటారు, సాయంత్రం ఈ సమయంకు ముగించుకుందాం, అందరం కలసి వెళదాం అని మీకు చెప్పి ఉంటే సిన్సియారిటీ ఉన్నట్లు అధ్యక్షా. ఫైనాన్స్ మినిస్టర్ గారు చెప్పినట్లు అందరూ పోడియం దగ్గర ఉన్నారు ఆయన లేచి వెళ్లిపోతున్నారు. వీళ్లకు ఏం చేయాలో అర్థం కాకుండా, నేరుగా వీళ్లంతా వెనుకనే వెళ్లిపోయే పరిస్థితికి వచ్చారు. నేను ఎయిర్‌పోర్ట్‌కు వెళితే నాకు డౌట్ వచ్చింది, జగన్మోహన్‌రెడ్డిగారు ఏమన్నా ఫ్లైట్‌లో వెళ్లారా అని అడిగాను. వెళ్లిపోయారని అప్పుడే కన్‌ఫాం చేశారు. మావాళ్లు ఇక్కడ ఫ్లైట్‌కు వెళ్లిపోయారు, వెళ్లిపోయారు అని అంటే నేను అన్నానూ, కాదేమో, ఎందుకు ఊరికే పాపం అపవాదు వేస్తారు అన్నాను.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకులు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు తమ స్థానంలో కూర్చొని (మైక్ లేకుండా ) ఏం మాట్లాడుతున్నారూ... అన్నీ అబద్దాలు అన్నారు. )

కానీ మావాళ్లు చెప్పిందే నిజం అయింది. అందరికంటే ముందు ఫ్లైట్ ఎక్కి హైదరాబాద్‌కు వెళ్లిపోయారు.

**2.20 PM.**

మావాళ్లు చెప్పిందే నిజమైంది. అందరికంటే ముందు ఫ్లైటు ఎక్కి హైదరాబాదుకు వెళ్లిపోయాడు. (సభలో నవ్వులు) ఇప్పుడు మళ్లీ బయటపడుతున్నాడు. నేను గవర్నర్‌గారి దగ్గరకి ముందే పోయాను. ఇక్కడ హౌస్ అయిన తర్వాత, ఫైనాన్స్ మినిష్టరుగారు బిల్లును introduce చేసిన తర్వాత, రిప్లై చెప్పిన తర్వాత నేను ఇక్కడినుంచి హైదరాబాదు

వెళ్లాను. నేను ముందే వెళ్లాను. దానికి కూడా ప్రతిపక్ష నాయకుడు బాధ పడుతున్నాడు. నేనే ముందు పోవాలని అనుకున్నాను, మీరెట్లా వచ్చారు, దానికి కూడా బాధపడితే ఏం చెప్పాలి అధ్యక్షా. ఎంత immaturity. ఇంకో మాట అన్నారు. Frustration గాని, immaturity గాని. వాళ్ల నాయకుడు సురేష్ అని ఒకర్ని లేపాడు. సురేష్ నువ్వు ఎప్పుడైనా జంబ్లింగ్‌లో చదువుకున్నావా అని అడిగాడు. What is jumbling? తెలుసా మీకు? జంబ్లింగ్ అంటే స్టడీ చేశారా? జంబ్లింగ్ ఎప్పుడు వచ్చిందో తెలుసా మీకు? ఒకప్పుడు సెంటర్లు మార్చాము. అయితే ఇంకో మాట అన్నాడు. నాకు చాలా సంతోషం. (ప్రతిపక్ష నాయకుడునుద్దేశించి) ఈయనెప్పుడూ పరీక్షలు రాసినట్టు లేదు. జగన్మోహన్‌రెడ్డి ఎప్పుడూ పరీక్షలు రాసినట్టు లేడు. (ఈ సందర్భంలో అధికార పార్టీ సభ్యులు షేమ్ షేమ్ అని అన్నారు) అందుకే సురేష్ చెప్తే ఒప్పుకున్నాడు. అంటే ఈయన ఎప్పుడూ పరీక్షలు రాయలేదు కాబట్టి, సురేష్ పరీక్షలు రాశాడని ఒప్పుకొనే పరిస్థితికి వచ్చాడు ఈ ప్రతిపక్ష నాయకుడు. ఇప్పటికి కూడా చెప్పడు. పాపం మా విష్ణుకుమార్ రాజు ఎక్కడ చదువుకున్నారనేది, 33 ర్యాంకు వచ్చిందని, ఏ స్కూలో చెప్పగలుగుతారు. జగన్మోహన్‌రెడ్డి గారు మాత్రం ఏ స్కూలో చెప్పడు, ఏ కాలేజో చెప్పడు, అదే సీక్రెట్. ఎక్కడ పరీక్షలు రాశాడో చెప్పడు. నేను చిన్న కాలేజీలో. వెంకటేశ్వరా యూనివర్శిటీలో నేను M.A. Economics, M.Phil చేశాను. అధ్యక్షా, నేను చదువుకున్నప్పుడు రామకృష్ణారెడ్డి కూడా ఉన్నాడు. అదే యూనివర్సిటీలో రామచంద్రారెడ్డి కూడా ఉన్నాడు.

అధ్యక్షా, ఈయన ఏ యూనివర్సిటీలో చదువుకున్నాడో తెలియదు గాని, నాకు ఇంగ్లీషు రాదు అధ్యక్షా, ఈరోజు గుర్తు పెట్టుకోవలసింది, జంబ్లింగ్ అనేది, 1998లో ఫస్ట్ టైం జంబ్లింగ్ విధానాన్ని ఈ ప్రభుత్వం తీసుకొచ్చింది. (ఈ సందర్భంలో అధికార పార్టీ సభ్యులు టేబుల్స్‌ను చరిచారు) అంటే ఒక స్కూల్లో ఉండే పిల్లల్ని నాలుగైదు సెంటర్లకు కంప్యూటర్ సాయంతో జంబ్లింగ్ ఇస్తాం. ఏ స్కూల్‌కి ఎవర్ని ఇవ్వాల్నో అందులో కూడా చెప్పకుండా స్టూడెంట్స్‌ని బట్టి ఎన్ని స్కూల్స్‌కు ఇవ్వాల్నో ఆవిధంగా జంబ్లింగ్ ఇస్తాం. అదీ, ఫస్ట్ టైం ఈ ప్రభుత్వంలో నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కంబైండ్ ఆంధ్రప్రదేశ్‌లో 1998 లో పెట్టాము. ఆ తర్వాత ఈ సంవత్సరం ఇన్విజిలేటర్స్‌కు కూడా జంబ్లింగ్ పెట్టాం. స్టూడెంట్స్‌కు, పరీక్షల్లో సెంటర్ రాయడానికి జంబ్లింగ్ పెట్టాం, అవి కూడా ఆయనకు తెలిసేట్టు లేవు. జంబ్లింగ్ అనేది ఆరోజు చేశాం. ఈ సంవత్సరం ప్రాక్టికల్స్‌కు కూడా జంబ్లింగ్ పెట్టాం. ఇలాంటివన్నీ చేసిన తర్వాత, ఈరోజు నేను చాలా స్పష్టంగా చెప్పి చూశాను. పరీక్షలు అంటే విలువ తెలియని వ్యక్తి జగన్మోహన్‌రెడ్డిగారు. పరీక్షలను ఏవిధంగా క్వాలిఫై చేయాలీ, unfair means ఏంటి, లేకపోతే లీకేజీ ఏంటి తెలియని వ్యక్తి. దానికొక చట్టం ఉంది, చట్టాన్ని చదువుకుంటే.. కాపీ పంపిస్తాను. ఆయనకు తెలియకపోతే వాళ్ల లాయర్లు చాలామంది ఉన్నారు. ఒక లాయర్‌ని పెట్టుకొని చదివించుకోవచ్చు. చట్టాన్ని చదువుకుంటే చాలా క్లారిటీ వస్తుంది.

తెలంగాణలో 11 జిల్లాల్లో ఈరకమైన unfair means లో కొన్ని జరిగాయి. 11 జిల్లాల్లో జరిగితే, ఆ రాష్ట్రంలో ఉండే 11 మంది కూడా అపోజిషన్ పార్టీకి చెందినవారే. అసెంబ్లీలో చర్చకు వస్తే, ఒకటే మాట అడిగారు. పిల్లలకు అనుమానం రాకూడదు, వాళ్లకు లేనిపోని ఇబ్బందులు పెట్టకూడదు, పిల్లల భవిష్యత్ కోసం ఎక్కడన్నా ఒక

చిన్న మాల్‌ప్రాక్టీస్ జరిగితే దానిని లేనిపోని ఇష్యూ చేసి, దెబ్బ తీసే పరిస్థితి రాకూడదు, మీరు individual కేసుల పైన యాక్షన్ తీసుకోండి గానీ దీనిపైన అనవసరంగా పేపర్లు క్యాన్సిల్ చేయాలనో, పరీక్షలు రద్దు చేయాలనో, ఇటువంటివి చేయొద్దని చాలా స్పష్టంగా చెప్పారు. నేను అడుగుతున్నాను. 2005వ సంవత్సరంలో వీళ్ల తండ్రి.. 405 మాల్‌ప్రాక్టీసులు జరిగితే ఆరోజూ నారాయణ ఉంది, ఆరోజూ చైతన్య ఉంది, ఆరోజూ అన్ని ఏజెన్సీలు ఉన్నాయి. అదే నారాయణని మీరు కూడా అడిగారు. మీ పులివెందులలో కూడా సెంటర్ పెట్టమని మీరే అడుక్కున్నారు. బెదిరించి మరీ పెట్టించుకున్నారు. That is a different issue. నేను దానిగురించి పోవడం లేదు.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ బెదిరిస్తే పెట్టేస్తారా సర్ అని అన్నారు.)

అదేమారుగా, ఈరోజు నేను అడిగింది, తెలంగాణాలో 11 జిల్లాల్లో ఇది జరిగితే వాళ్లు అక్కడ చాలా స్పష్టంగా డిస్కస్ చేసుకొని విద్యార్థుల ఇంట్రస్ట్ కోసం, వాళ్ల యొక్క ప్రయోజనాల కోసం మనం రాజకీయం చేయడం తగదు అని చెప్పి, ఏదైనా కేసులు వస్తే ఫర్మ్‌గా యాక్షన్ తీసుకోండి, భవిష్యత్‌లో చేయకుండా, ఇలాంటివి జరగకుండా చూసుకోమని అక్కడ చెప్పారు. ఇక్కడేం దురదృష్టమో నాకైతే అర్థం కాదు, పరీక్షలు క్యాన్సిల్ చేయండీ, నారాయణ స్కూల్స్ అన్నీ రద్దు చేసేయండి, అదేమారుగా ఈరోజు నారాయణ స్కూల్స్ ఇక్కడా ఉన్నాయి, తెలంగాణాలో ఉన్నాయి, కర్ణాటకలో ఉన్నాయి, ఇంకా కొన్ని రాష్ట్రాల్లో కూడా పెట్టుకునే పరిస్థితికి వచ్చారు. రాజకీయాలు చేయడం మంచిది కాదు.

ఇంకో మాట చూస్తే ‘హిందూ’ లో తేదీ:30.03.2017 వాళ్లు ఇచ్చింది ‘when the officials asked about the sender of the paper leak message, the media person was stated to have said that it came from an unknown and untraceable number’ హిందూ పేపర్, నెల్లూరు నుంచి రాశారు. అంటే మీరు whistle blower అన్నారు. Whistle blower అన్నప్పుడు మీరు definiteగా whistle blower గా ఉండాలి. నాకు నంబరు తెలియదు, అన్‌ట్రేసిబుల్ నంబరు వచ్చిందీ, మాకు తెలియకుండా వచ్చిందీ, కల వచ్చిందీ, కలలను మేం పంపించాం, మీరు పంపించింది ఏవిధంగా పంపించినా, అధ్యక్షా ఇక్కడ రెండు అనుమానాలున్నాయి. ఒకటి Whistle blower? Whistle blower అయితే ముందుకు రమ్మనండి, లాజికల్‌గా తీసుకెళ్దాం. Investigationకు సహకరించమనండి. సమాచారం ఇమ్మనండి. పెద్ద information ఉంటే నాకేం బాధ లేదు. నారాయణగారిది తప్పుంటే ఆయన పైన యాక్షన్ తీసుకుంటాను. నారాయణ ఇనిస్టిట్యూషన్స్ తప్పుంటే వాళ్లపైన యాక్షన్ తీసుకుంటాను. లేకపోతే అక్కడుండే వాటర్ బాయ్‌ది తప్పు అయితే వాటర్ బాయ్ పైన యాక్షన్ తీసుకుంటాను. ఇంకొక పక్కన sting operation చేసుంటే, చాలా దుర్మార్గం. అందరూ కూడా గుర్తు పెట్టుకోవాలి. తప్పుడు పనులు చేసి, బురద జల్లాలనే ప్రయత్నం చేసే అవకాశం ఉంటే దానిపైన కూడా యాక్షన్ తీసుకోవాలి. ఈ రెండూ కూడా తేలాలి as to whether it is a sting operation or Whistleblower.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు శ్రీ చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ, ఓటుకు కోట్లు సర్ అని అన్నారు.)

Whistle blower అయితే బేషరుతుగా ముందుకు రండి. సహకరించండి. మీ ఫోన్ ఇవ్వండి, ఈ ఫోన్ నుంచి మాకు వచ్చిందని చెప్పండి. లింక్ ఎస్టాబ్లిష్ చేస్తాం. ఎంక్వయిరీకి సహకరించండి. పూర్తిగా ప్రక్షాళన చేస్తాం. ఒకవేళ sting operation అయితే, మీ సాక్షి పేపర్ అయితే కూడా, మీడియా అయినా కూడా వదిలిపెట్టం. అతనిపైనా కూడా యాక్షన్ తీసుకుంటాం. ఈ రెండింటికీ సిద్ధంగా ఉండండి. (ఈ సందర్భంలో అధికార పార్టీ సభ్యులు టేబుల్స్‌ను చరిచారు) I will be very happy for that. ఇప్పుడు ఈ రెండింటిపైనా చెప్పమనండి. కడవన్నీ అవసరం లేదు. ఎవరైనా సరే ముందు దోషులు తెలియాలి, వాస్తవాలు బయటి ప్రపంచానికి తెలియాలి. ఇది మాల్‌ప్రాక్టీస్ మాత్రం. Unfair means మాత్రం. Unfair means అయిన తర్వాత దీంట్లో డీటెయిల్డ్‌గా ముందుకు పోవాలి. లీకేజీ కాదు, కాదు, కాదు. గుర్తు పెట్టుకోండి. మీకు జంబ్లింగ్‌కు, పరీక్ష సెంటర్ మార్చడానికి తేడా తెలియదు. మీ ప్రతిపక్షనాయకుడైతే అసలు పరీక్షలే రాయలేదు. ఆయనకు అవకాశమే రాలేదు. పరీక్ష అంటే ఆయనకు తెలియదు. ఎందుకంటే పరీక్షరాసేవాడికి ఆ టెన్షన్ ఉంటుంది. పరీక్షలే రాయనివాడికి టెన్షన్ ఏం ఉంటుంది, ఏ టెన్షనూ ఉండదు. జీవితంలో మేమందరం కూడా 10వ తరగతో, ఇంటర్మీడియట్టో, బి.ఎ.నో, ఎం.ఎ.నో పరీక్షలు రాశాము. లాస్ట్ పరీక్ష మీరు ఎక్కడ రాశారో నాకు తెలియదు. అది మీరు చెప్పాలి. మీ నాయకుడు ఎక్కడ పరీక్ష రాశాడో పోని మీరు చెప్పండయ్యా. (ఈ సందర్భంలో అధికార పార్టీ సభ్యులు జైల్లో పరీక్ష రాశాడని అన్నారు.) నాకు ఇంగ్లీషు రాదయ్యా. ఆయన బ్రహ్మాండంగా ఇంగ్లీషు మాట్లాడతాడు. ఎక్కడ చదువుకున్నాడో చెప్పమనండి. ఇవన్నీ వదిలిపెట్టండి. ఇప్పుడు తేలాల్సింది, జగన్మోహన్‌రెడ్డిగారు స్పష్టంగా మా సాక్షి రిపోర్టరు మీకు సహకరిస్తాడు, further investigation చేయమని బేషరుతుగా ముందుకు రావాలి. చట్టానికి abide కావాలి. అదే సమయంలో, కాదూ, స్టింగ్ ఆపరేషన్ అయితే మాత్రం మళ్లీ పారిపోండి. చెప్పేశారు, మాకేం సంబంధం లేదు, కాబట్టి మీరు CBI వేయండీ అని పారిపోతామంటే మాత్రం కుదరదు. ఈ రెండింటిలో ఏదో చెప్పండి. 5 కోట్ల జనాలకు అర్థం కావాలి. ఏదైతే ఒక ఆరోపణ వచ్చినప్పుడు నిగ్గు తేల్చడానికి నేను సిద్ధంగా ఉన్నాను. All Members ను అడుగుతున్నాను. వైఎస్సార్ కాంగ్రెస్‌లో ఉండే ప్రతీ ఒక్క మెంబర్‌నీ అడుగుతున్నాను. రెండే ఆప్షన్స్. "సమయం కూడా లేదు మిత్రమా పంచభక్ష్య పరమాన్నములు" మీరు గుర్తు పెట్టుకోవాలి. (సభలో అధికార పక్ష సభ్యులు నవ్వులు మరియు టేబుల్స్‌ను చరిచారు.) సమయం లేదు, అనుమనాలొద్దు, పరీక్షలు క్యాన్సిల్ చెయ్యను. తప్పు చేసిన వాడిని తాట వలుస్తా, తాట తీస్తా.

**2.30PM**

వదిలిపెట్టే సమస్యే లేదు. ఛండశాసనుడిగా ఉంటా. ప్రతిపక్షమా, సమయం లేదు, రా ముందుకి. స్టింగ్ ఆపరేషన్‌లా? లేకపోతే వాస్తవం జరిగిందా? మీ విలేఖరి role ఏమిటి? Whistle Blower or Sting operator ? రెండూ తేలడానికి ఏ ఎంక్వైరీకైనా సిద్ధంగా ఉన్నా. అందులో దోషులు కూడా బయటకు వస్తారు. వాళ్ళపైన కూడా యాక్షన్ తీసుకుంటానని మరొక్కసారి తెలియజేసుకుంటూ, ఇప్పుడు ball is in his court. Let him explain. నాకింక కథలన్నీ అవసరంలా.. నా దగ్గరుండే సమాచారం నాకే చెప్పక్కర్లేదు. పరీక్షలు రాయని వాళ్ళు నాకొచ్చి.., jumbling

గురించి, ఎవరు పెట్టారు? దీని గురించి debate కూడా అవసరంలేదు. పిల్లలకి ఎవ్వరికీ కూడా tension అవసరం లేదు. ఎవ్వరు తప్పు చేసినా కూడా వదిలిపెట్టదు ఈ ప్రభుత్వం. అదే సమయంలో ఇష్టప్రకారం బురదజల్లే కార్యక్రమం చేస్తే, వాళ్ళపైన కూడా కఠినంగా ఉంటాను.

ఒక బాధ్యత కలిగిన ముఖ్యమంత్రిగా ఎవ్వరు తప్పుచేసినా యాక్షన్ తీసుకుంటాను. ఎవ్వరైనా కావాలనిచెప్పి బురదజల్లే కార్యక్రమం చేసినా, వాళ్ళపైన కూడా చాలా కఠినంగా ఉంటా. నేను మొన్నే ఒక మాట చెప్పా. ఇదే హౌస్‌లో చెప్పాను. ఒక బాధ్యత కలిగిన నాయకుడిని నేను. ఒక తండ్రి బాధ్యతగా ఉంటే, పిల్లలు తప్పు చేస్తే, వాళ్ళని గట్టిగా దండించి, వాళ్ళకి గట్టిగా చెప్పి తప్పు అని ఒప్పించే పరిస్థితికి తీసుకువస్తాడు. ఒక బాధ్యత లేని వ్యక్తి, విచ్చలవిడితనం అరాచకాలు సృష్టిస్తారు. ఆ కోవకు చెందిన వ్యక్తులు మీరు. అందుకే, నేను మళ్ళీ అడిగాను. ఈ రెండు విషయాలు మీరు చెప్పండి. ఈ రెండు విషయాలని ఎంక్వైరీ చేయడానికి, judicial enquiry వేయమన్నా, నేను సిద్ధంగా ఉన్నానని మరొక్కసారి నేను మీకు తెలియజేసుకుంటూ, ముందు ఇది తేలాలి. ముందు ఈ సమాచారం తేలితే, then further గా ముందుకుపోవాలి.

MR.SPEAKER : Yes.

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిః** అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి మాటలు వింటే, 9 గంటల 30 నిమిషాలకి exam అయితే, దానికన్నా 5 నిమిషాల ముందే, 9 గంటల 25 నిమిషాలకే, exam జరక్కమునుపే, Watsapp ద్వారా, Narayana staff కు సంబంధించిన వాళ్ళందరికీ, రాష్ట్ర వ్యాప్తంగా message పోయి, వాళ్ళక్కడ దానికి ఆన్సర్లు ప్రిపేర్ చేసి, వాళ్ళ పిల్లలకి దాని ఆన్సర్‌లు ఫీడ్ చేస్తూ ఉన్న పరిస్థితులు..

(సభానాయకుడు తమకు స్పందించేందుకు మైకివ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరారు)

కొన్ని కదిరి లాంటి సెంటర్లలో వీడియో టేపులతో సహా దొరికిపోయిన పరిస్థితిలు... (మైకు నిలుపుదల చేయబడింది)

(మాట్లాడుతుండగా మైకు కట్ చేయడంపై ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, వారి సభ్యులు నిరసన వ్యక్తం చేశారు)

**MR.SPEAKER :** Yes.

**శ్రీ నారా చంద్రబాబునాయుడు ః** అధ్యక్షా, రాష్ట్రంలో అనుమానాలను కల్పించడం కూడా correct కాదు. ఏ student ఎక్కడున్నాడో, jumbling లో వచ్చింది. ఏ invigilator ఎక్కడున్నాడో, jumbling లో వచ్చింది. ఒకవేళ ఎవరైనా..., తొమ్మిది ఇరవై ఐదుకు, తొమ్మిది ముప్పై... అనంటే అందరూ కూడా పరీక్షా కేంద్రాల్లో ఉంటారు. పరీక్షా కేంద్రాల్లో ఉంటే ఎవ్వరి దగ్గరా cell phones ఉండవు. ఈ cell phone ఎలా వచ్చిందనే question ఉంది. దాన్ని కూడా ఎంక్వైరీ చేయిస్తున్నా. ఎందుకంటే, పరీక్షలు రాసే ఏ సెంటరులో కూడా cell phone ఉండడానికి వీల్లేదు. అదికూడా enquiry చేయిస్తాం. కావాలని, అనుమానం సృష్టించడానికి "రాష్ట్రం మొత్తం నారాయణ

ఎడ్యుకేషన్ ఉంది, అందరికీ ఫోన్లు వెళ్ళిపోయినాయి, Watsapp లు వెళ్ళిపోయినాయి, వాళ్ళు పరీక్షల్ని manipulate చేశార'ని తప్పుడు సమాచారమివ్వడం, మంచిది కాదు. అలాంటి సంకేతాలివ్వడానికి అవకాశం లేదు. అందుకనే పకడ్బందీగ్గా ఝుఝుఝుజాజ్షీజపెట్టాం. పరీక్షలే కాకుండా, స్టూడెంట్సే కాకుండా, ఇన్విజిలేటర్స్‌ని కూడా jumbling లో పెట్టాం. అవన్నీ వదిలి పెట్టండి. ఎంక్వైరీలో తేలుతాయి. నేను ఒక్కటే అడుగుతున్నాను, మీరు ఒప్పుకుంటారా? మీ విలేఖరి whistle blower OR sting operator? ఈ రెంటికి ఒప్పుకోండి, దాన్నిబట్టి, ఎంక్వైరీ వేస్తాను. Otherwise అధ్యక్షా, ప్రతిపక్ష నాయకుడికి అడగడానికి అర్హత కూడా లేదు. నేను సూటిగా మీ మొహంలో చూసి అడుగుతున్నా..., మీ కళ్ళల్లోకి చూసి అడుగుతున్నా... (అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు) మీ కళ్ళల్లోకి చూసి అడుగుతున్నా... మీ మనసులో గుచ్చి, గుచ్చి అడుగుతున్నా... వాస్తవం చెప్పమని డిమాండ్ చేస్తున్నా.

నేరం చేయడం ఎంత తప్పో, నేరాన్ని తెలిసి కూడా దాచిపెట్టడం అంతే తప్పవుతుంది. మీరు నేరాన్ని దాచిపెట్టారు. దాచిపెడుతున్నారు. అంటే, దోషుల్తో మీరు collude అయ్యారు. మీరు కూడా దోషే అన్న విషయం గుర్తుపెట్టుకొని మీరు సమాధానం చెప్పవలసిన అవసరముంది. మీ సాక్షి పేపర్‌ని మీరు షీల్డ్ చేస్తున్నారు. నారాయణ మంత్రి ఐనా నేను ఆయన్ను షీల్డ్ చేయను. ఆ విషయం గుర్తుపెట్టుకోవాలి. అంటే, మీదే లాలూచీ ఉంది. మీరే లాలూ। పడి, మీ సాక్షి పేపరుకి చెప్పి sting operation చేసి, నా మీద బురద జల్లాలనుకుంటున్నారా? జాగ్రత్తగా ఉండండి. ఇది సాధ్యం కాదు. అందుకనే అధ్యక్షా, నేను చాలా స్పష్టంగా ఉన్నాను. రెండూ చెప్పినాక ముందుకెళ్ళమనండి. వాళ్ళు చేసింది స్టింగ్ ఆపరేషనా? విజిల్ బ్లోయరా? ముందు అది తేలాలి. అది తేలిన తరువాతనే, ముందుకు పోతాం.

**MR.SPEAKER :** Yes. Please

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి :** అధ్యక్షా, ఒక టాపిక్‌లో ఏకంగా 9 గంటల 30 నిమిషాలకు పేపర్ అయితే, 9 గంటల 25 నిమిషాలకే ఆ పేపరు లీక్ చేసిన పరిస్థితి కనిపిస్తూ ఉంటే, లీకు జరిగినది ఒక చిన్నగా, మాల్‌ప్రాక్టీసుగా మొట్టమొదటగా దాన్ని డైవర్ట్ చేస్తూ ఉన్నారు. రెండవది అధ్యక్షా, 10 గంటల 35 నిమిషాలకి..., చంద్రబాబునాయుడుగారు చెప్పినట్లుగా, ఇది జరుగుతూ వుందని డీఈఓకు ఒక విలేఖరి message పంపిస్తే, దాన్ని whistle blower గా దానికి అభినందించాల్సింది పోయి, విజిల్ బ్లోయరా? లేక తాను స్టింగ్ ఆపరేషన్ చేశాడా? అని చెప్పి మొత్తం కేసునే.., మొత్తం కేసునే డైవర్ట్ చేసి నారాయణని కాపాడాలని ప్రయత్నం చేయడం ఇంకా దారుణం. ఒక్కటే అడుగుతున్నాను. ఇదే ముఖ్యమంత్రి గారికి చిత్తశుద్ధి ఏమాత్రమున్నా కూడా నేను ఒక్కటే అడుగుతూ ఉన్నాను. సీబీఐ ఎంక్వైరీ వేయండి. నారాయణ గారిని కూడా scopeలోకి తీసుకొని రండి. సాక్షికి సంబంధించిన co-operation CBIకి పూర్తిగా ఇస్తామని చెప్తూ ఉన్నాం. (ప్రతిపక్ష సభ్యులు బల్లలు చరిచారు). ఛాలెంజ్ చేస్తున్నాం. తీసుకొని రండి. (ప్రతిపక్షసభ్యులు బల్లలు చరిచారు) సీబీఐకి ఎంక్వైరీ వేయండి. తెలుస్తుంది. ఊరికే మాట్లాడతారు.

ఒకవైపున చంద్రబాబునాయుడు గారి character గురించి ఒకటి చెప్పాలి. If you cannot convince the people, confuse them అన్న చంద్రబాబునాయుడు గారి characterలో భాగంగా ఇవన్నీ జరుగుతూ ఉన్నాయి. అధ్యక్షా, చంద్రబాబునాయుడు గారు ఇంకోటి అడిగారు. అధ్యక్షా, నేను ఏ స్కూలు నుండి వచ్చాను అని చంద్రబాబునాయుడు గారు నన్ను ప్రశ్నిస్తూ అడిగారు. నేను చెప్తూ ఉన్నాను. ఆయన మాదిరి వ్చ, రానీ ఇంగ్లీషు నేర్పే స్కూలు నుంచి కాదు నేను వచ్చింది. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, బేగంపేట్. తెలుసుకోండి. ఇంకోటి కూడా తెలుసుకోండి. నేను Tenth Class లో first class student. Intermediate లో first class student. Degree లో first class student. తెలుసుకోండయ్యా పోయి. ఊరికే, మీ మాదిరిగా పి.హెచ్.డి. discontinue కాదు నేను. (ప్రతిపక్ష సభ్యుల నవ్వులు వినిపించాయి) మీ మాదిరిగా M.Phil. చదవకపోయినా కూడా, M.Phil. చదివానని చెప్పే గుణం నాకు లేదు.

(షేమ్, షేమ్ –ప్రతిపక్షసభ్యులు)

మీ మాదిరిగా, ఎక్కడైనా నువ్వు పోయి మాట్లాడావు అనంటే, వ్చ రాని ఇంగ్లీషు... నువ్వు, మాటలు చూస్తే, అసలు నీలాంటోడు ఇంగ్లీష్ మాట్లాడితే.., పక్కన కెటిఆర్ గారు అన్నారు. ఇంత దారుణమైన ఇంగ్లీషు మాట్లాడగలిగిన వ్యక్తి ఒక్క చంద్రబాబునాయుడుగారు మాత్రమే ఉంటారు అని చెప్పి పక్కన కెటిఆర్ గారు అన్నారు.

(ప్రతిపక్షసభ్యులు బల్లలు చరిచారు)

తెలుసుకోవయ్యా నీ ఇంగ్లీష్ గురించి, బయట ప్రపంచం ఎట్లా ఉందో, ఊరికే మాట్లాడమంటే మాట్లాడతారు. ఒకటే... (మైకు కట్ చేయబడింది)

(అధికార, ప్రతిపక్షసభ్యులచే సభకు అంతరాయం కలుగసాగింది)

**మిస్టర్ స్పీకర్:** కూర్చోండి దయచేసి.

**శ్రీ గంటా శ్రీనివాసరావు:** అధ్యక్షా, సోషల్ మీడియాలో ఒక సమాచారం వచ్చింది. అది మీరు అనుమతిస్తే, మీకు చూపిద్దామని ఆలోచిస్తున్నాను.

**MR. SPEAKER :** If it is relevant and if it is useful to the state and the people.....

**SRI GANTA SRINIVASA RAO:** Yes, definitely.

**MR. SPEAKER :** Yes.

**శ్రీ గంటా శ్రీనివాసరావు :** ఇప్పుడే జగన్మోహన్‌రెడ్డిగారు చెప్పారు. ఆయన 10th class, intermediate, degree ఎక్కడెక్కడా... అవన్నీ. దాంట్లో ఇప్పుడే ఒక చిన్న 'Jagan in 10th class paper

leak', ఎక్కడైతే ఆయన 1987లో 10th class examination paper leak లో involve అయి ఉన్నారని ఇప్పుడే మెసేజ్ వచ్చింది. (అధికారపక్షసభ్యులు షేమ్, షేమ్ అని అన్నారు). దాని మీద కూడా explanation ఇస్తే బాగుంటుంది. ఇది 2008. 2008లో ముఖ్యమంత్రిగా ఎవరున్నారో అందరికీ తెలుసు. ఆరోజు ఇంగ్లీషు పేపర్ లీక్ అని వస్తే, ఆరోజు ఏమన్నా సి.బి.ఐ. ఎంక్వైరీ డిమాండ్ చేస్తే వేశారా? సి.బి.ఐ. ఎంక్వైరీ ఎక్కడైనా అయ్యిందా? ఇంతవరకూ ఎప్పుడైనా ఈ malpractice కి కానీ ఇటువంటి చిన్న ఇన్సిడెంట్‌లకి సి.బి.ఐ ఎంక్వైరీని వేశారా? ఇప్పుడు.., విద్యార్థుల మనోభావాలతో ఆడుకుంటున్నాడు. ఎందుకంటే ఇన్ని లక్షలమంది పిల్లలు ఎగ్జామినేషన్ రాసి, results కోసం వెయిట్ చేసే టైమ్‌లో ఎగ్జామ్స్ రద్దు చెయ్యమంటాడు. సి.బి.ఐ.ఎంక్వైరీ అంటారు. అంటే సి.బి.ఐ అంటే ఏమిటి? ఆయనకి సి.బి.ఐ అంటే పూర్తిగా అనుభవం వచ్చింది కదా, బాగా. సి.బి.ఐ. దేనికి వేస్తారు? దీంట్లో సి.బి.ఐ. వెయ్యాల్సినటువంటి అవసరం ఏమి ఉంది?

**శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి:** అధ్యక్షా, ఇంకొక ఇంపార్టెంట్ ఇన్ఫర్మేషన్ కూడా. వీళ్లు, ఈ ప్రవీణ్ అనే వ్యక్తిని ఏదైతే వాటర్‌బాయ్ కింద వీళ్లు project చేస్తున్నారో, ఆయన నారాయణ స్కూల్లో పరీక్ష పేపర్లో ఏదైతే ఫొటో తీసిన ఈ ప్రవీణ్ అనే వ్యక్తి నారాయణ స్కూల్లో వార్డెన్ అండ్ స్టోర్స్ ఇంఛార్జ్.

**2.40 pm**

ఇతన్ని పరీక్షా కేంద్రంలోకి పంపడానికి Water Boy గా పంపారు.

(షేం... షేం... అని అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు అన్నారు)

నిజంగా ఈ స్కాం బయటికి రావాలి. ఒక టాపిక్‌లో పూర్తిగా పట్టుబడిన తరవాత, ఆ టాపిక్‌ను ఎలా డైవర్ట్ చేయాలనే ఆరాటం కనిపిస్తుంది తప్ప, ఇటువంటి తప్పిదాలు ఎక్కడా జరగకుండా కట్టడి చేయాలనే తపనా, తాపత్రయం ముఖ్యమంత్రి గారికి ఎక్కడా కూడా కన్పించడం లేదు.

(ఈ సందర్భంలో అధికార, విపక్షాల నడుమ వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి)

సీబిఐ ఎంక్వైరీ వేయమని నేను అడుగుతున్నాను. నారాయణ చేసిన పాత్ర బయటకు వస్తుంది. ఆ పాత్ర బయటికి రావాలంటే పూర్తిగా సీబిఐతో ఎంక్వైరీ చేయిస్తేనే జరుగుతుందని క్లియర్ కట్‌గా అర్థం అవుతోంది. (మైక్ కట్ చేయబడింది)

**మిస్టర్ స్పీకర్ :** శ్రీనివాసులు గారూ.

('సమయం లేదు మిత్రమా... శరణమా... రణమా...' 'సవాల్‌కు రెడీనా... కాదా...', 'సవాల్‌ను స్వీకరించండి', 'సీబీఐ ఎంక్వైరీకి సిద్ధమా..' అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వారి వారి సీట్లో నుంచే గట్టిగా అన్నారు)

**శ్రీ కాలవ శ్రీనివాసులు :** పదవ తరగతిలో ఎక్కడో...(కొన్ని క్షణాలు మైక్ కట్ చేయబడింది) జగన్మోహన్‌రెడ్డి ఏ దర్యాప్తు కోరితే ఆ దర్యాప్తు.. Judicial Enquiry కి ముఖ్యమంత్రి గారు సిద్ధమన్నారు. జగన్మోహన్‌రెడ్డి గారు ముఖ్యమంత్రి గారి గురించి సభలో అవాక్కులు, చవాక్కులు చెప్పారు. నేను ఒకటే అడుగుతున్నాను.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

మీరు ఇదే Election Affidavit లో జగన్మోహన్‌రెడ్డి గారు బీకాం చదివారని రాశారు. కంపెనీ నుంచి జీతం తీసుకొనేటప్పుడు Management Graduate అని రాసుకున్నారు. ఏది కరెక్టో జగన్మోహన్ రెడ్డి గారిని చెప్పమనండి.

('ఏ కాలేజీలో చదివారో చెప్పమనండి' అని అధికారపక్ష సభ్యులు అన్నారు)

ఆయన (ప్రతిపక్షనాయకుడిని ఉద్దేశించి) అనేక అవాస్తవాలతో, అసత్యాలతో ఒక మీడియాను రన్ చేస్తూ అందులో ఏదో రాయించుకొని ప్రభుత్వంపై బురద జల్లుతూ ఇక్కడికి వచ్చి అవే అసత్యాలను తిరిగి తిరిగి చెప్పడం కరెక్ట్ కాదు. దయచేసి, మీరు ఎంక్వైరీకి సిద్ధమా, కాదా, ఎంక్వైరీకి సిద్ధమైతే ఓకే, ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఎంక్వైరీకి సిద్ధమా, కాదా చెప్పమనండి సార్. నిజంగా విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటే మిమ్ములను (ప్రతిపక్షంను ఉద్దేశించి) ప్రజలు క్షమించరు. దయచేసి మీరు ఈ విచారణకు సిద్ధంకండి. మీ దగ్గర ఏమేమి ఆధారాలు ఉన్నాయో ఇవ్వండి. ఇస్తే వాటన్నింటిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇప్పటికే తీసుకొంటోంది. ఇదేం మీరిచ్చింది కాదు. విచారణకు ప్రభుత్వం సిద్ధమైనపుడు, మీరు సిద్ధమో కాదో ఒకసారి చెప్పమని మీ ద్వారా నేను విజ్ఞప్తి చేస్తున్నాను అధ్యక్షా.

(ఈ సందర్భంలో అధికార, విపక్షాల నడుమ వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి)

**మిస్టర్ స్పీకర్ :** అనితా..

**శ్రీమతి వంగలపూడి అనిత :** అధ్యక్షా, ధన్యవాదాలు అధ్యక్షా. ఈ సందర్భంలో నేను చెప్పే సందర్భం కాకపోయినప్పటికీ నేను ఒక విషయం చెబుదామనుకున్నాను. ప్రతిపక్షనాయకులు ఇంగ్లీష్ గురించి మాట్లాడుతున్నారు గానీ ముందు ప్రతిపక్షనాయకుల్ని 'శాసనసభ' అని కరెక్ట్‌గా పలకమని నేర్చుకోమనండి. తెలుగే సరిగా మాట్లాడడానికి రాని వ్యక్తి ఇంగ్లీష్ గురించి మాట్లాడడం ఈరోజు హాస్యాస్పదంగా ఉంది. ఎందుకంటే ఆయనకు సాధారణంగా తెలుగే సరిగా మాట్లాడడం రాదు. అలాంటిది గవర్నమెంట్ స్కూళ్లో చదువుకునే వాళ్లందరూ ఇంగ్లీష్ కూడా.. ఒక రకంగా చెప్పాలంటే జనాలందరి దగ్గర ఇంగ్లీష్ మీడియంలో చదవటానికి వీళ్ల మాదిరి కోట్లు కోట్లు లేవు అధ్యక్షా.

ముఖ్యంగా నేను తీసుకోబోయే టాపిక్ మొన్న మా డిమాండ్ ప్రకారం National Women's Parliament కు సంబంధించి మేమందరం కూడా మీకు డిమాండ్ చేస్తున్నాం అధ్యక్షా. ఏదైతే సాక్షి పేపర్ దుష్ప్రచారం చేసిందో ఆ ఇష్యూ గురించి మేము ఆరోజు మీకు చెప్పాం అధ్యక్షా. National Women's Parliament కు

సంబంధించి మీపై సాక్షి పేపర్ దుమారం రేపింది, దుష్ప్రచారం చేసింది. దానికి సంబంధించి మీకందరికీ కూడా డిమాండ్ చేస్తున్నాం, జనాలందరికి కూడా తెలియాలి. ప్రజలందరికీ కూడా ఆరోజు ఏమి జరిగిందో తెలియాలనే ఉద్దేశంతో ఇక్కడ క్లిప్పింగ్ వేయమని చెప్పాం అధ్యక్షా.

('సంబంధం లేకుండా మాట్లాడుతున్నారు, దానికీ, దీనికీ సంబంధం లేదు' అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు అన్నారు)

ఆరోజు మీరు దానికి అంగీకరించి ఆ press meet video ను display చేయడానికి కూడా మీరు అనుమతించారు, దాని ప్రకారం డిస్ప్లే జరిగింది అధ్యక్షా. ఇన్ని అవాక్కులు చేస్తున్నారు, ఏది పడితే అది పేపర్‌లో రాస్తున్నారు.

('సమయం లేదు మిత్రమా... శరణమా... రణమా...' 'సవాల్‌కు రెడీనా... కాదా...', 'సవాల్‌ను స్వీకరించండి', 'సీబీఐ ఎంక్వైరీకి సిద్ధమా..' 'సంబంధం లేని విషయాలు మాట్లాడుతున్నారు' 'రిలవెన్స్ లేకుండా మాట్లాడుతున్నారు' అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వారి వారి సీట్లో నుంచే గట్టిగా అన్నారు)

ఆరోజు వాళ్లు (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) సభలో ఉండి అప్పుడు ఏమి జరిగిందో చూడడానికి దమ్మేందుకు లేదో ఈరోజు అడుగుతున్నాను అధ్యక్షా. ఆరోజు వీడియోను చూపిస్తారని సభలో సభ్యులను ఉంచడం మానేసి ఆయన (ప్రతిపక్ష నాయకుడిని ఉద్దేశించి) కూడా పలాయనం చిత్తగించిన పరిస్థితిని ఆరోజు మనం చూశాం అధ్యక్షా. ఈరోజు సాక్షి పేపర్‌లో... National Women's Parliament కు సంబంధించి సుమారు 22,000 మంది ప్రతినిధులు, 54 రౌండ్ టేబుల్ సమావేశాలు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు సుమారుగా 350 మంది పాల్గొన్నారు.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

దానికి సంబంధించి Lok Sabha Speaker Sumitra Mahajan, Bangladesh Parliament Speaker Shirin Sharmin Chaudhury, బౌద్ధ గురువు Dalai Lama గారు చాలమంది అతి పెద్దవాళ్లు వచ్చారు. ఇందులో మనం చెప్పకోవాల్సింది ఏమంటే దానికి సంబంధించి మీరు 120 రోజుల నుంచి ఎంతో శ్రమించి దానిని చేశారు అధ్యక్షా. ఆరోజు Privileges Committee కు నోట్ ఇవ్వమని చెప్పి మీకు ఇచ్చాం. Privileges Committee కు ఏదైతే మేము నోట్ ఇచ్చామో దానిపై అతి తొందరగా చర్యలు తీసుకోండి అధ్యక్షా.

(అంతరాయం కొనసాగింపు)

ఎందుకంటే 'సాక్షి' చేస్తున్న దుష్ప్రచారం వల్ల ప్రజలు అనవసరంగా అపోహలకు గురవుతున్నారు. దీనిని సీరియస్‌గా తీసుకోవాలి. ఎందుకంటే మాపై చాలా చాలా అవాక్కులు, దుష్ప్రచారాలు చేశారు. కానీ సభాపతి గారైన మీపై కూడా.. సభపై, స్పీకర్‌పై ఎటువంటి గౌరవం లేకుండా మీపై చేసిన ఆరోపణలు, అవి అసత్యపు ఆరోపణలని

మాకందరికీ తెలిసినవే, ఎందుకంటే మేమంతా చూశాం. వాళ్లు చూడలేదు అధ్యక్షా. ఈ విషయంలో మాత్రం 'సాక్షి' కి సంబంధించి పబ్లిషర్‌ను గానీ, ఎడిటర్‌ను గానీ compulsory గా ఇక్కడికి పిలిపించి Privileges Committee ద్వారా విచారణ చేసి తప్పొప్పులు ఏవైతే ఉన్నాయో వాటిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. దీనిపై అతి తొందరగా చర్యలు తీసుకొంటే 'సాక్షి' పేపర్ తాలూక దుష్ప్రచారాలు ఆగుతాయని మా ఉద్దేశం.

**మిస్టర్ స్పీకర్ :** ఓకే, మీరు ఇచ్చిన Privilege Notice అందింది. We will refer it to the Privileges Committee.

(Interruptions continued)

You have demanded for Judiciary or CBI, the Government has agreed for Judiciary.

(At that juncture, YSRCP Members raised 'CBI..CBI..)

All the Members are informed that as a customary practice, Complementary coupons will be distributed from my Office.

The House stands adjourned to meet tomorrow at 9.00 a.m.

**(The House then adjourned at 2.46 p.m. to meet again at 9.00 a.m. on Friday, the 31st March, 2017).**

* * *

**“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati.”**